నవతెలంగాణ

1 హన్మకొండ, వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

బుధవారం 30 మార్చి 2023

మినరల్ వాటర్ ఇవ్వాలని రాస్తారోకో

నవతెలంగాణ-గోవిందరావుపేట

రెండు రూపాయలకే క్యాను మినరల్ వాటర్ ఇవ్వాలని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం పస్రా గ్రామస్తులు 153వ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బి సంజీవ మాట్లాడుతూ గ్రామ ప్రజలు కలుషిత నీరు తాగడం వల్ల దగ్గు జలుబు గొంతు నొప్పి లాంటి సమస్యలకు గురవుతున్నారని అన్నారు. అధిక ధరలు పెట్టి ప్రవేట్ షాప్ ల వద్ద తాగునీరు కొనేస్థితిలో లేరని అన్నారు. గ్రామపంచాయతీ అధికారులు కనీస అవసరమైన తాగునీరు అందించలేకపోతున్నప్పటికీ ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డుకు ఎలా సెలెక్ట్ చేస్తారని ఆయన విమర్శించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి పంచాయతీ ఆఫీస్ వద్ద వినతిపత్రం అందజేశారు. కాగా సంబంధిత పాలకులు సానుకూలంగా స్పందించి వారం రోజులలో ఐదు రూపాయలకు వాటర్ అందిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గొంది రాజేష్, ఐద్వా జిల్లా కో కన్వీనర్ మంచాల కవిత, పాయం శారద, పద్మ, స్రవంతి, డివైఎఫ్ఐ మండల నాయకులు సిరిపల్లి జీవన్, పిట్టల అరుణ్,



శ్రావణ్, జిట్టబోయిన గణేష్, సీతారామరాజు పాల్గొన్నారు.

అర్హులందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

అర్హులందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని జీకే తండా మడిపల్లి గ్రామాలలో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతోపాటు సీపీఐకి చెందిన రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యుడు విశ్వేశ్వర్‌రావు ఆత్మీయ మద్దతుదారుగా పాల్గొన్నారు. సీఎం కేసీఆర్ సందేశాన్ని జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ ద్వారా ముందుగా చదివి వినిపించారు. అనంతరం ప్రభుత్వం, పార్టీ పరంగా జరుగుతున్న అభివృద్ధికి సంబంధించిన వివరాలు ముఖ్య నాయకులు కార్యకర్తలు ద్వారా మాట్లాడించారు. ఆయా గ్రామాల వారీగా ఇంకా మిగిలి ఉన్న సమస్యలు, చేయాల్సిన పనులు, జరగాల్సిన అభివృద్ధిపై కార్యకర్తలతో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు. ఆయా గ్రామాల ప్రజలు కార్యకర్తలు తన దృష్టికి తెచ్చిన సమస్యలను అక్కడికక్కడే మంత్రి పరిష్కరించారు. ఇండ్లు, పెన్షన్లు, దళిత బంధు, కమ్యూనిటీ హాళ్ల వంటివి చర్చించారు. కొన్ని సామాజిక కులాలకు కమిటీ హాళ్లు, గుడులను అక్కడికక్కడే మంత్రి మంజూరు చేశారు. మూడు దఫాలుగా రాష్ట్రంలోని దళిత కుటుంబాలన్నింటికీ దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని, ఇప్పటికే పాలకుర్తి నియోజకవర్గం లో మొదటి విడత పూర్తి చేసామని అన్నారు. రెండో విడత ఎంపిక పూర్తి కావస్తుందని మంత్రి ఎర్రబెల్లి హామీ ఇచ్చారు. ఇప్పటికే పాలకుర్తి నియోజకవర్గం లో అన్ని గ్రామాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం దాదాపు పూర్తి చేశామని తెలిపారు. ఇండ్ల నిర్మాణంలో పాలకుర్తి నియోజకవర్గం ముందున్నదని వివరించారు. ఇంకా అర్హులైన వారు మిగిలి ఉంటే వాళ్లందరికీ గృహలక్ష్మి కింద సొంత జాగాలో ఇండ్లు



కట్టుకునే విధంగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి ట్రస్ట్ చైర్పర్సన్ ఉష దయాకర్ రావు, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ రామ సహాయం, కిషోర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు కడెం యాకయ్య, ఎంపీటీసీ డోనుక ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 'ధరణి' రద్దు

ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-మంగపేట

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతుల పాలిట శాపంగా మారిన 'ధరణి' పోర్టల్ ను రద్దు చేస్తామని ములుగు ఎమ్మెల్యే ధనసరి సీతక్క అన్నారు. మంగళవారం మండలంలో పర్యటించిన సీతక్క మండల ప్రజలు రెవెన్యూ అధికారులతో పాటు ఓ పత్రికా విలేకరి వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులపై మండిపడ్డారు. మండలంలో రెవెన్యూ అధికారులు పత్రిక విలేకరితో చేతులు కలిపి అక్రమ వసూళ్లతో పాటు మండల ప్రజలను, రైతుల ఉసురు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని వెంటనే జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నతాధికారులకు సెల్ ఫోనులో వివరించారు. మండలంలో రెవెన్యూ అధికారులు ఒక పత్రిక విలేకరితో పాటు మరో ఇద్దరు బ్లాక్ మెయిలర్లతో కమ్మక్కై, అభివృద్ధి పనులకు అడ్డుకుంటూ పనులు జరగకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలు చాలా రోజులుగా వీరిపై ఆరోపనలను తన దృష్టికి తీసుకురావడం జరుగుతుందని ప్రజలు, రైతులు, ఇండ్ల నిర్మాణం కోసం మట్టి తెచ్చుకున్నా ఇసుక తెచ్చుకున్నా విలేకరి సహాయంతో వారి ట్రాక్టర్లు, బండ్లు సిజ్ చేసి ఫైన్లు వేస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూ అధికారులు ఓ విలేకరితో కలిసి ప్రజలను ఇబ్బంది పెడుతూ డబ్బులు దండుకోవడం దారుణమని వీరిపై జిల్లా కలెక్టర్ కు ఫోన్లో పిర్యాదు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. స్పందించిన కలెక్టర్ విచారణ చేపట్టి మండల ప్రజలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లు సీతక్క తెలిపారు. జిల్లాలోని కొన్ని మండలాల్లో సైతం రెవెన్యూ అధికారులు, ఐటిడిఏ అధికారులు ఏజెంట్లను పెట్టుకొని రైతులను, ప్రజలను వేధిస్తున్నారని డబ్బులు ఇవ్వకపోతే నోటీసులు జారీ చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. ఇలాంటి అధికారులను విలేకర్లను, దళారులను వదిలి పెట్టే ప్రసక్తేలేదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

మైల జయరామ్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు కొమురం దనలక్ష్మి, కోడెం బాలకష్ణ, కొంకతి సాంబశివరావు, అయ్యోరి యాణయ్య, తూడి భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, బండ జగన్మోహన్ రెడ్డి, చాద మల్లయ్య, చౌలం వెంకటేశ్వర్లు , తుమ్మల ముఖర్జీ, పోడెం నగేష్, ఎంపల్లి సమ్మయ్య, హిదాయతుల్లా, నర్రా కిషోర్, కారుపోతుల నర్సయ్య గౌడ్, చౌలం వెంకటెశ్వర్లు, పెద్ది నర్సింహారావు, తదితరులు పాల్గొన్నారు.

కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏమైంది ?

జనగామకు పారిశ్రామిక కారిడార్ ఉత్తమాటే..

దొంగ మాటలు చెప్పి పబ్బం కడుపుకుంటున్న బీజేపీ

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య

నవతెలంగాణ-జనగామ

బీజేపీ ప్రజా, కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన సీపీఐ(ఎం) జన చైతన్య రథయాత్రలో భాగంగా మంగళవారం జనగామ పట్టణంలోని వైష్ణవి ఫంక్షన్ హాల్లో పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్ వీరయ్య పాల్గొని మాట్లాడారు. జనగామకు పారిశ్రామిక కారిడార్ ఇస్తామని నమ్మించి మోసం చేశారని విమర్శించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా మణిహారమైన టెక్స్‌టైల్ పార్క్ మూసి, ఎంతోమంది కార్మికుల పొట్టకొట్టి వారి కుటుంబాలను రోడ్డుపాలు చేసిన ఘనత మోడీకి దక్కుతుందన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ గురించి కూడా ఈరోజు నరేంద్ర మోడీ మాట్లాడే పరిస్థితిలో లేడన్నారు. పేదలకు ఇండ్లు ఇవ్వలేని మోడీ, సన్యాసిని అని చెప్పుకొని ప్రజల సొమ్ము ఖర్చుపెట్టి 467 కోట్లతో పెద్ద భవనం కట్టుకోవడం ఎందుకని ప్రశ్నించారు. బీజేపీ గురించి ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఏ బీజేపీ నాయకుడు కూడా సమాధానం ఇచ్చేటటువంటి పరిస్థితి లేదన్నారు. మోసపూరిత వాగ్దానాలకు పెట్టింది పేరు బీజేపీ అని విమర్శించారు. అందుకే ఈ జన చైతన్య రథయాత్ర ద్వారా ప్రజలందరి దృష్టికి వాస్తవాలను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. జనగామ జిల్లాలో జనగామ ప్రజానీకానికి కూడా వాస్తవాలు చెప్పే ప్రయత్నం చేశామని, జనగామ జిల్లా ప్రజానీకం మా యాత్రకు సాదరంగా స్వాగతం పలికారని వారందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈరోజు జన చైతన్య రథయాత్ర జనగామ నుంచి ప్రారంభమై ఆలేరు మీదుగా భువనగిరి బయలుదేరుతుందని అన్నారు. ఈ సందర్భంగా జనగామ ప్రజలందరికీ, పార్టీ కార్యకర్తలకు, నాయకులందరికీ కూడా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. రేపు (మార్చి 29న) హైదరాబాద్లో భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేఖంగా జరిగే బహిరంగ సభలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు, టి. స్కైలాబ్ బాబు, పి ఆశయ్య, ఎం. ఆడవయ్య జయలక్ష్మ, జగదీశ్, పార్టీ జనగామ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇర్రి అహల్య, రాపర్తి రాజు, బొట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, మండల కార్యదర్శులు జి. మహేందర్, పార్టీ ఆఫీస్ ఇంచార్జి బిట్ల గణేష్, బి వెంకటమల్లయ్య, దడిగె సందీప్, దూసరి నాగరాజు, టి దేవదానం, కళ్యాణం లింగం, బాలు, బ్లెస్సింగ్టన్, ఎం. బీరయ్య, మీట్యా నాయక్, పల్లెర్ల శంకర్, ఎ. సురేష్, టి. గణేష్. కె. కళ్యాణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.





రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఐటీడీఏ పీవో అంకిత్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

సామాజిక ఆస్పత్రికి వస్తున్న గర్భిణులు, ఇతర రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సామాజిక ఆస్పత్రిని ఆయన జిల్లా వైద్యాధికారి అప్పయ్యతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏటూరునాగారం సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరొం కొత్తగా నిర్మించిన మాతా, శిశు ఆరోగ్య భవనంలో డయాలసిస్ సెంటర్‌ను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. మిషనరీలు, మెడిసిన్, ఇతర పరికరాలు, సర్జికల్స్ నిల్వ చేసుకోవాలన్నారు. భవనంలో కావాల్సిన పరికరాలు లేవని, వాటి విషయాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ సురేష్‌కుమార్ పీఓకు వివరించారు. ములుగు వెలుగు యాప్‌లో వైద్యులు, సిబ్బంది హాజరు వేయాలని, వేయకపోతే చర్యలుంటాయన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో పనిచేస్తున్న వైద్యులతో పీఓ సమావేశమై స్పెషలిస్ట్ వైద్యుల సందర్శన సమయం, క్రమం తప్పకుండా విధులకు హాజరు కావడం, ప్రతి వైద్యుడి పనితీరు, సరిపడా పరికరాలు అందుబాటులో ఉండటం, రాత్రిపూట డ్యూటీ డాక్టర్ల వివరాలు, అంబులెన్స్‌ల సర్వీసులు, కేసులను ఉన్నత సౌకర్యాలు రిఫర్ చేయడం, బ్లడ్ బ్యాంక్ పనితీరు స్పెషలిస్ట్ డాక్టర్లచే సాధారణ కాన్పులు అయ్యే విధంగా చూడాలన్నారు. రాత్రి పూట కూడా సర్వీసులు ఇచ్చేవిదంగా ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని గిరిజన బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. వార్డెన్లు రాత్రి వేళలో పర్యవేక్షణ చేయాలన్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో క్రీడాల పోటీలు ఉన్నాయని, వేసవిలో బ్రిడ్జ్ కోర్సు క్యాంపులను ప్లాన్ చేస్తున్నామని పీఓ వెల్లడించారు. పోటీ పరీక్షలకు విద్యార్థులు సిద్ధం అయ్యే విధంగా అవగాహన కల్పించాలన్నారు. మొదటి సంవత్సరం పరీక్షలు రాసిన విద్యార్థులు వేసవిలో ఇంటి వద్ద రెండో సంవత్సరం **ఐటీడీఏ ద్వారా ప్రత్యేక న్యూట్రిషన్**పుస్తకాలను చదవాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు ప్రవీణ్‌చందర్, దిలీప్, పృధ్విరాజ్, అనిల్ పాల్గొన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో రక్తహీనత నిర్మూలన కోసమే ఐటీడీఏ ద్వారా ప్రత్యేక న్యూట్రేషన్‌ను అందిస్తున్నట్లు ఐటీడీఏ పీఓ అంకిత్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని నేతాజీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షంలో భాగంగా న్యూట్రేషన్ కిట్లను బాలింతలకు అందజేశారు. ఈ ఏడాది మిల్లట్స్ సంవత్సరంగా ప్రకటించడం జరిగిందన్నారు. చిరుదాన్యాలలో కాల్షియం, ఇనుము, మెగ్నిషియం, భాస్వరం అనేక ఖనిజాలుంటాయన్నారు. ఐటీడీఏ ద్వారా బాలింతలకు ఇప్పపువ్వు లడ్డు, పల్లి, నువ్వులపట్టి, జోహర్ స్వీట్ మిల్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీడీపీఓ హేమలత, పీహెచ్ఓ రమణ, సూపర్‌వైజర్ మనోరమ, వసంత, అంగన్‌వాడీ టీచర్లు లలిత, కష్ణకుమారి, రజిని, సరోజ, వసంత, భవాని, తరంగిణి, లలితకుమారి, పోషణ్ అభియాన్ సిబ్బంది ఇమ్మాన్యుయేల్, హెల్పర్లు, బాలింతలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మృతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



స్నేహితులతో సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు విద్యార్థులు మతి చెందిన సంఘటన మండలంలోని కొరికిషాల వాగులో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం కొరికిషాల మోడల్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న రంగాపురం గ్రామానికి చెందిన ఉర్సుల హర్షవర్ధన్(14), మండలకేంద్రానికి చెందిన బండారి అఖిల్(14) ఈ నెల 27(సోమవారం) న పాఠశాలకు వెళ్లకుండా తన తోటి ఐదుగురు స్నేహితులతో కలిసి కొరికిషాల గ్రామ శివారులోని వాగులో సరదాగా ఈత కోసం దిగగా బండారి అఖిల్, ఉర్సుల హర్షవర్ధన్ నీట మునిగి పోయారు. నీట మునిగిన విషయాన్ని తోటి విద్యార్థులు గమనించి భయాందోళనకు గురై విషయాన్ని గోప్యంగా ఉంచారు. సాయంత్రం వరకు పిల్లలు ఇంటికి రాకపోవడంతో తోటి స్నేహితులలో ఒకరిని విచారించగా వాగులోకి ఈతకు వెళ్లినట్లు తెలుపగా సంఘటన స్థలానికి చేరుకుని గాలింపు చేపట్టగా సోమవారం అర్ధరాత్రి ఒక విద్యార్థి మృత దేహం, మంగళవారం ఉదయం మరొక విద్యార్థి మృత దేహం లభ్యమయ్యాయి. ఉర్సుల కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.

పాడి పరిశ్రమలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా ఆదనపు డాక్టర్ వైవి గణేష్

నవతెలంగాణ- ములుగు

జిల్లాలో పాడి పరిశ్రమలను రైతులు శాస్త్రవేత్తల సూచన మేరకు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్ తెలిపారు. పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పరిధి మామునూరు కషి విజ్ఞాన కేంద్రం, జాతీయ మాంసాభివద్ధి సంస్థ(హైదరాబాద్), పశుసంవర్ధక శాఖ(ములుగు జిల్లా) సహకారంతో కెవికె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న అధ్యక్షతన మంగళవారం మల్లంపల్లిలో కిసాన్ మేళా నిర్వహించారు. జిల్లా అదనపు జిల్లా కలెక్టర్ వైవి గణేష్, డాక్టర్ షేక్ మీరా, హైదరాబాద్ పదో జోన్ సంచాలకులు అటారి హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం చూడి పశువుల పోషణలో మెలకువలు , స్వచ్ఛమైన పాల ఉత్పత్తికి తీసుకోవలసిన జాగ్రత్తలు అనే కరదీపికను ఆవిష్కరించారు. కిసాన్ మేలకు ముందుగా జాకారం గ్రామంలో పశువైద్య శిబిరాన్ని కెవికె ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న ప్రారంభించారు. సుమారు 51 పశువులకు గర్భకోశ వ్యాధులకు శిక్ష నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో పాడి పరిశ్రమకు చాలా అవకాశాలు ఉన్నాయని రైతులు,శాస్త్రవేత్తలు సూచించిన ఆధునిక యాజమాన్య పద్ధతులు పాటించాలని అన్నారు. మహిళా రైతులు ఈ పెరటి కోళ్లలో అనువైన రాజశ్రీ కోళ్ల పెంపకం పై శ్రద్ధ చూపాలని అన్నారు. అటా హైదరాబాద్ సంచాలకులు డాక్టర్ షేక్‌మీరా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రకతి, సేంద్రియ వ్యవసాయం పట్ల రైతులు శ్రద్ధ చూపాలని తెలిపారు. కెవికే శాస్త్రవేత్తలు ములుగు జిల్లాల్లో 4500 రాజశ్రీ కోళ్లను పంపిణీ చేశారు. ఇవి దేశవాళీ కోళ్ల కన్నా అదనంగా గుడ్లను ఇస్తాయని తెలిపారు. జిల్లాలో చేపల పెంపకానికి చాలా అవకాశాలు ఉన్నాయని చేపల పెంపకం వైపు రైతుల్ని మళ్ళించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం సుమారు 120 నూతన కెవికెలను ఏర్పాటు చేయబోతుందని, ఇందులో పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలానికి రెండు నుంచి మూడు



కెవికేలు రావడానికి ఆస్కారం ఉందని తెలిపారు. ములుగు జిల్లాలో రాబోయే రోజుల్లో గిరిజన ఉపప్రణాలకి కింద గుర్తించి నిధులు మంజూరు చేయడానికి సుముఖత వ్యక్తం చేశారు. విస్తరణ సంచాలకులు డాక్టర్ మల్లం మహేందర్ మాట్లాడుతూ రైతులు కెవికె సేవల వినియోగించుకోవాలని ఉమ్మడి జిల్లాలో శాస్త్రవేత్తలు చేస్తున్నటువంటి సేవలు స్లాగనీయమని కొనియాడారు. పశు సంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ కేవీకే ద్వారా జగ్గన్నపేట, పులిగుండం, పోట్లాపూర్, చిట్యాల మరియు బండారుపల్లిలో పెరటి కోళ్లు పెరటిలో పెంచుకునే కోళ్లను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. కిసాన్ మేళలో ప్రదర్శనకు పెట్టిన నెల్లూరు గొర్రె పొట్టేలు, రాజశ్రీ కోళు , కెవికే వారు పెట్టిన వివిధ రకాలైన పశుగ్రాసాలు రైతులను ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో జాతీయ మాంసాభివద్ధి సంచాలకులు డాక్టర్ బార్ బుద్దే, డాక్టర్ బసవ రెడ్డి, స్థానిక సర్పంచ్ చందా కుమారస్వామి, శాస్త్రవేత్తలు అరుణ జ్యోతి, సౌమ్య, హనుమంతరావు, సంవర్ధక సహాయ సంచాలకులు కరుణాకర్, రవీందర్, వెంకటేష్, స్థానిక పశువైద్యాధికారి శ్రీధర్ రెడ్డి డాక్టర్ నరసింహ, డాక్టర్ నవత ములుగు జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు.



విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలి

కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా

నవతెలంగాణ-జనగామ

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో పేపర్ లీకేజీ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని, భాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా లిఅధ్యక్ష కార్యదర్శులు సందీప్ ధర్మభిక్షం లు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఎర్పడిన నుండి నియామకాలు లేక ఏన్నో యేండ్లుగా ఉద్యోగాల కోసం ఏదురుచూపులు చూస్తున్న నిరుద్యోగులు పేపర్ లీకేజీలు పరీక్ష రద్దులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. బోర్డులో ఇంత జరుగుతున్నా కనీసం పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించిన బోర్డు చైర్మన్ బి.జనార్దన్ రెడ్డి, బోర్డు కార్యదర్శి పాత్రపైనా ,సభ్యుల పాత్రపైనా విచారణ జరిపించి తక్షణమే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. తక్షణమే చర్యలు తీసుకోకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థులు రంజిత్, మహేష్, పాండు, అనిత, పల్లవి తదితరులుపాల్గొన్నారు.

జిల్లాలో 246 మంది అనుమానిత కుష్టువ్యాధిగ్రస్తుల గుర్తింపు

నవతెలంగాణ - ములుగు



ములుగు జిల్లాలోని పలు పీహెచ్‌సీలను శాంపిల్ సర్వే కమ్ అసెస్మెంట్ యూనిట్ కుష్టు వ్యాధి బృందం (హైదరాబాద్) డీపీఎంఒ వెంకటేశ్వరచారి, ఏపీఎంఒలు సురేందర్, శ్రీనివాసరెడ్డి, జోసెఫ్ సందర్శించారు. ఈనెల 27 నుండి 31 వరకు జిల్లాలో బృందం పర్యటించనుంది. అనుమానిత కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తిస్తున్నారు. డీఎంహెచ్ఓ అప్పయ్య అనుమతితో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ సూచనలతో మంగళవారం రొయ్యూరు, తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఈ పరిధిలోని అనుమానిత కుష్టు వ్యాధిగ్రస్తులను ఇప్పటివరకు జిల్లాలో 246 మంది అనుమానితులను గుర్తించారు. ఎన్ఎల్ఇపి రికార్డ్స్ వెరిఫికేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ కె రణధీర్, డిపిఎమ్ఓ సాంబయ్య, సంజీవరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బాలల హక్కుల రక్షణకు వీసీపీసీలు కృషి చేయాలి

ఇన్‌చార్జి డీసీపీఓ వెంకటస్వామి

నవతెలంగాణ-మల్హర్‌రావు



బాలల హక్కుల రక్షణకు గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ (వీసీపీసీ)లు కృషి చేయాలని ఇంచార్జి డీసీపీఓ వెంకటస్వామి అన్నారు. మంగళవారం మల్లారం గ్రామంలో సర్పంచ్ గోనె పద్మా శ్రీనివాస రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమీటీ సమావేశానికి డీసీపీఓ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో బాలల సమస్యలను గుర్తించి, పరిష్కరించడానికి సర్పంచ్ అధ్యక్షతన ప్రతి నెల గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు, బాలలపై లైంగిక వేధింపులు, మత్తు పదార్థాల వినియోగం, అక్రమ దత్తతలు వంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలు జరగకుండా ప్రజలకు, పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. వీసీపీసీలు సమర్థవంతంగా పని చేసినప్పుడే బాలల సమస్యలు పరిష్కరించబడుతాయని డీసీపీఓ అన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కులకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి, బాలల పరిరక్షణ కమిటీల పని తీరును తెలియజేసే పుస్తకాలను సర్పంచ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి, సోషల్ వర్కర్ లింగారావు, వైల్డ్ లైఫ్ సభ్యులు సుధీర్, అంగన్వాడీ టీచర్లు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలు త్యాగాలకు సిద్ధం కావాలి

పార్లమెంటులో రాహుల్ గాంధీ ప్రశ్నలకు జవాబు చెప్పలేకే మోదీ కుట్ర

దేశంలో, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్షలో గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ కోసం కాంగ్రెస్ కార్యకర్తలు త్యాగాలకు సిద్ధం కావాలని టిపిసిసి సభ్యులుకాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దును నిరసిస్తూ మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్ లో ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్ష ను ఏర్పాటు చేశారు. ఈ దీక్షను ఉద్దేశించి గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. ప్రధాని మోదీ రాహుల్ గాంధీని నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేకే కుట్రపన్ని ఈ రకంగా వేటు వేశారని విమర్శించారు. దేశ ప్రజల పక్షాన నిలబడి ప్రజాస్వామ్యాన్ని కాపాడిన గొప్ప చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, అలాంటిది హడావుడిగా రాహుల్‌గాంధీని అనర్హుడుగా ప్రకటించిందన్నారు. గత నెల 7న మోదీ సర్కార్ ను ప్రభుత్వాన్ని నిండు సభలో ఆదానీ కుంభకోణంపై రాహుల్ ఘాటుగా ప్రశ్నించడంతో మోదీ ఉక్కిరిబిక్కిరైన సమాధానం చెప్పలేని పరిస్థితి కనిపించిందని అన్నారు. దేశ ఐక్యత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ భారత్ జోడో యాత్ర చేపట్టడం, అదానీ - మోడీ చీకటి స్నేహంపై నిలదీయడం, అదానీ కంపెనీల వ్యవహారాలపై జేపీసీ వేయాలని పార్లమెంట్ వేదికగా పోరాటం చేయడం ప్రధాని మోడీకి కంటి మీద కునుకులేకుండా చేస్తున్నాయన్నారు. దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని వ్యాఖ్యానించారు. చరిత్రలో ఏ నియంత శాశ్వతంగా అధికారంలో ఉండలేదన్నారు. ప్రధాని మోదీ, అదానీపై చర్చ జరగకుండా బీజేపీ అన్ని రకాలుగా ప్రయత్నిస్తోందన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రాబోయే రోజుల్లో అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో అధికారం చేపట్టేది కాంగ్రెస్ పార్టీ ఏందని గండ్ర సత్యనారాయణ రావు ధీమా వ్యక్తం చేశారు. ఈ దీక్షలో టిపిసిసి సభ్యులు చల్లూరి మధు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్ లతో పాటు , పలు మండలాల అధ్యక్షులు, జడ్పీటిసి సభ్యులు, ఎంపీపీ లు, వైస్ ఎంపీపీలు, పలు గ్రామాల తాజా, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా కమిటీల నాయకురాళ్లు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.



రైస్ మిల్లు మురుగు నీటిలో పంటల నష్టం ?

చర్యలు తీసుకోవాలని డీపీఓకు ఫిర్యాదు

తనిఖీలు చేపట్టిన డీపీఓ ఆశాలత

నవతెలంగాణ -మల్హర్‌రావు

మండలంలోని కొండంపేట గ్రామపరిదిలోని శాలపల్లిలో నిర్వహిస్తున్న బాయిల్డ్ రైస్ మిల్లు నుంచి వస్తున్న పొల్యూషన్ (మురుగు నీరు) బొమ్మారపు చెరువులోకి, పంటపొలాల్లో వెళ్లడం ద్వారా పంటలు దెబ్బతినడమే కాక చెరువుల్లోని నీటికి త్రాగి చేపలు, పశులు చనిపోతున్నాయని ఇటీవల భూపాలపల్లి జిల్లా డిపిఓ ఆశాలతకు వల్లేంకుంట ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీనారాయణ, ప్రజా సంఘాల నాయకుడు అక్కల బాపు యాదవ్‌తోపాటు పలువురు రైతులు ఫిర్యాదు చేశారు. స్పందించిన డిపిఓ మంగళవారం రైస్ మిల్లు నుంచి వస్తున్న మురుగు నీటిని పరిశీలించారు. చెరువులోకి వెళుతున్న మురుగు నీటిని, కబ్జాకు గురైన చెరువును పరిశీలించారు. మిల్లుకు ఉన్న పొల్యూషన్ అనుమతులు చూపాలని మిల్లు నిర్వాహకులపై మండిపడ్డారు. కబ్జాకు గురైన చెరువును సర్వే చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. పొల్యూషన్ నీటికి సంబంధించి శాంపిల్ సేకరించి టెస్ట్ అనంతరం రైస్ మిల్లుపై చర్యలు తీసుకుంటామని డీపీఓ తెలిపారు.

కొండంపేట జీపీ రికార్డులు తనిఖీ

మండలంలోని కొండంపేట గ్రామపంచాయితి రికార్డులను డీపీఓ ఆశాలత ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. డిమాండ్,సాధారణ రిజిస్టర్లు, పల్లెప్రకతి వనం, పల్లెప్రగతి పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విక్రమ్‌కుమార్, కొండంపేట సర్పంచ్ అడ్డూరి కుమార స్వామి, పంచాయతీ కార్యదర్శి కుమార స్వామి, ప్రజలు పాల్గొన్నారు.



అనునిత్యం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
జయశంకర్-భూపాలపల్లి, ములుగు, జనగామ
బుధవారం 29 మార్చి 2023



ప్రజల వద్దకు ఆర్టీసీ

నవతెలంగాణ -దేవరుప్పుల

ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు విద్యార్థులకు, వికలాంగులకు అవగాహన కల్పిస్తున్నామని ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలని వరంగల్ వన్ డిపో మేనేజర్ పి శ్రీనివాసురావు అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో సర్పంచ్ ఈ రమాదేవి అధ్యక్షతన ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమం నిర్వహించారు. మెనేజర్ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. ఆర్టీసీ అనేక పథకాలు ప్రవేశ పెడుతోందని, ఇందులో వికలాంగులకు 50శాతం రాయితీ, స్కూల్ పిల్లలకు ఉచిత బస్సు పాసులు, కాలేజీ విద్యార్థులకు రాయితీతో కూడిన బస్సు పాసులు, తిరుమల దర్శనానికి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తే స్పెషల్ దర్శనం, పెళ్లిలకు శుభకార్యాలకు అడ్వాన్సు లేకుండా అద్దె బస్సులను 10శాతం రాయితీతో సమకూర్చుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీ రేణుక గ్రామ ప్రజలు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులతో ఎస్సై ముఖాముఖి

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థుల లతో ఎస్సై ఆర్ అశోక్ ముఖాముఖి నిర్వహించారు. బాల్య వివాహాల చట్టం, డయల్ 100, పోక్సో చట్టం, సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పించారు. చదువు ప్రాధాన్యత గురించి తెలిపారు. యువత గంజాయికి బానిస కాకూడదని జీవితంలో చదువుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



సీపీఆర్‌తో కాపాడవచ్చు. : వైద్యులు

నవతెలంగాణ-మంగపేట

కార్డియో పల్మనరీ రిసోసియేషన్(సీపీఆర్), ఆటోమేటెడ్ ఎక్సర్నల్ డిఫిబ్రిలేటర్(ఏఈడీ)తో గుండెపోటుకు గురైన వ్యక్తుల ప్రాణాలు కాపాడవచ్చని బ్రాహ్మణపల్లి వైద్యుడు కారం నిఖిల్ కుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతువేదిక భవనంలో వైద్య సిబ్బంది, ఆశలతో సీపీఆర్, ఏఈడీలపై ఒక రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యుడు నిఖిల్ కుమార్ మాట్లాడుతూ గుండెపోటు వచ్చిన వారిని అంబులెన్స్ వచ్చేంతవరకు చేయాల్సిన ముఖ్యమైన ప్రాణ రక్షిత క్రియపై అవగాహన కల్పించేందుకే ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నరేష్, తహసీల్దార్ వై. శ్రీనివాసులు, వైద్యుడు నరేష్, ఎంపీడీఓ కర్నాటి శ్రీధర్, చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని యమున, మంగపేట, చుంచుపల్లి బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని పలు గిరిజన గ్రామాల్లో వనవాసికళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో ఉచితవైద్యశిబిరాలు ఏర్పాటు చేసినట్లు వైద్యుడు మువ్వ కష్టారావు తెలిపారు. ఈ సందర్భంగా 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మల్లేష్, మండల నాయకుడు చౌలం సాయిబాబు, రత్నకుమారి, జిల్లా బాధ్యులు నూనె రాజు, ఆచార్యులు పాల్గొన్నారు



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ - కాటారం

మండలానికి చెందిన లబ్దిదారులకు ఎంపీపీ పంతకాని సమ్మయ్య మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎంఆర్ఎఫ్ నుంచి విలాసాగర్ గ్రామానికి చెందిన పప్పుల బాలరాజుకు రూ.15500, ప్రతాపగిరి గ్రామానికి చెందిన జక్కుల పోసక్క రూ.42000, గంగారం గ్రామానికి చెందిన రవితేజకు రూ.35500, దామెర కుంట గ్రామానికి చెందిన అనపర్తి రామయ్యకు రూ.15000 విలువైన చెక్కులను అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిర్ల తిరుపతి రెడ్డి, ఎంపిటిసి రవీందర్ రావు, కొమరయ్య సారయ్య తదితరులు ఉన్నారు.



విద్యార్థులకు వ్యాచరచన పోటీలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

పోషణ పక్వాడ, పోషకాహార వారోత్సవాల్లో భాగంగా మహాదేవపూర్ ప్రాజెక్టు పరిధిలోని మండలంలోని మల్లారం గ్రామంలో ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో యుక్త బాలికలకు పిటి టీచర్ తో అంగన్ వాడి సూపర్ వైజర్ సరస్వతి ఆధ్వర్యంలో యోగ క్లాసులు నిర్వహించారు. విద్యార్థులకు పోషకాహారం, పరిశుభ్రతపై వ్యాచరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తతీయ బహుమతులు అందజేశారు.చిరుదాన్యాలపై స్టాల్ ఏర్పాటు చేసి అధిక పోషకాలు కలిగిన ఆకు కూరలు, కూరగాయలు, పండ్లు,మొలకెత్తిన ధాన్యాలు ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొనె పద్మ శ్రీనివాసరావు, అంగన్ టీచర్లు పాల్గొన్నారు.

నూతన వైద్య కళాశాల పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రతి జిల్లాలో వైద్య కళాశాల ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రస్తుత సంవత్సరంలో చేపట్టిన 9 నూతన వైద్య కళాశాల పనుల పై జిల్లా కలెక్టర్లు ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించి సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. సంబంధిత పనుల పురోగతి పై ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సంబంధించిన ఇంజినీరింగ్ ఏజెన్సీలో ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులతో టిఎస్ఎంఐడిసి డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి మంగళవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గత సంవత్సరం ఒకే సమయంలో రికార్డు స్థాయిలో 8 నూతన వైద్య కళాశాలలో రాష్ట్రంలో ప్రారంభించుకున్నామన్నారు. ప్రస్తుత సంవత్సరం 9 వైద్య కళాశాల ప్రారంభించే లక్ష్యంతో వేగంగా పనులు సాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుత సంవత్సరంలో ప్రారంభించే 9 నూతన వైద్య కళాశాల సీట్లు కలిపితే రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 3600 చేరుకుంటుందని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం కరీంనగర్, కామారెడ్డి, జనగామ, వికారాబాద్ ,ఖమ్మం ,జయశంకర్ భూపాలపల్లి, రాజన్న సిరిసిల్ల, కొమురం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాలో నూతన వైద్య కళాశాల



పనుల జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే 6 వైద్య కళాశాల పనులను క్షేత్రస్థా యిలో ఎన్ఎంసి పరిశీలించిందని అన్నారు. పెండింగ్ ఉన్న చోట ఎన్ఎంసి తనిఖీలకు సిద్ధంగా ఉండాలన్నారు. వైద్య కళాశాలలో అవసరమైన సామాగ్రి , టీచింగ్ స్టాఫ్ అసోసియేట్ ప్రొఫెసర్ల , మిగిలిన స్టాఫ్ నియామక ప్రక్రియ నెలన్నంలో పూర్తి చేస్తామన్నారు. జూలై నుంచి మొదటి విడత అడ్మిషన్స్ ప్రారం భం అయ్యే నేపథ్యంలో, వైద్య కళాశాలలను సన్నద్ధం చేసి ఎన్ఎంసి నుంచి అనుమతి సాధించాలని పేర్కొన్నారు. వైద్య కళాశాలలో ప్రత్యేకంగా హాస్టల్ ఏర్పాటు చేయాలని, జిల్లాలలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ ప్రైవేట్ భవనాలను పరిశీలించి అక్కడ అవసరమైన మరమ్మత్తులు చేయాలన్నారు. హహిళల కోసం ప్రారంభించిన ఆరోగ్య మహిళా కేంద్రాలను మరింత విస్తృతంగా వినియోగించాలని అన్నారు. ఆకస్మిక గుండె పోటు నివారణకు చేపట్టిన సిపిఆర్ శిక్షణ వివిద వర్గాల ప్రజలకు పకడ్బందీగా అందించాలని అన్నారు. దేశంలోనే అవయవ దానంలో తెలంగాణ ప్రథమంగా నిలిచిందని, అవయవదానం పట్ల ప్రజలలో అవగాహన కార్యక్రమాలు కొనసాగించాలన్నారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రిలో ప్రస్తుతం 180 పడకలు అందుబాటులో ఉన్నాయని, 150 అదనపు పడకల ఏర్పాటు కోసం 13 కోట్లతో భవన నిర్మాణ పనులు చేపట్టి 60శాతం పూర్తి చేశామన్నారు. మే నెలాఖరుకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. జిల్లా ఆసుపత్రికి సమీపంలో సింగరేణి ఆసుపత్రిలో 150 పడకలు ఉన్నాయని, ఆ సదుపాయాలను సైతం వినియో గించుకుంటామని, 60మంది మహిళలకు, 40 మంది పురుషుల కోసం వేర్వేరుగా ప్రభుత్వ భవనాలు అందు బాటులో ఉన్నాయన్నారు. వాటిని హాస్టల్‌గా వినియో గించుకుంటామని తెలిపారు. వైద్య కళాశాలలో ల్యాబ్ లు, తరగతి గదుల నిర్మాణానికి సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయని, త్వరగా పూర్తి చేస్తామని అన్నారు.ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన భూపాల్‌పల్లిలో వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నందుకు సీఎం కేసీఆర్‌కు కతజ్ఞతలు తెలిపారు. వైద్య కళాశాల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. రెండు నెలల్లో పనులు పూర్తి చేస్తామన్నారు. డీఎంహెచ్ఓ శ్రీరామ్, డీఈ, టీఎస్ఎంఐడీసీ నాగిరెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులలో వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వచ్చే విద్యా సంవత్సరం నుంచి మెడికల్ కళాశా లలో తరగతులు ప్రారంభించే నేపథ్యంలో నిర్మా ణ పనులలో వేగం పెంచి మెడికల్ మొదటి సంవత్సర విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణ పనులు వీలైనంత త్వరగా నాణ్యత అంశంలో రాజీ లేకుండా నిర్దిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశిచారు. అనంతరం ఆసుపత్రి నిర్మాణ ప్లాన్ వివరాలు, లేబర్, నిర్మాణ మెటీరియల్ వంటి పలు వివరాలు అడిగి తెలుకుని పనులను పరిశీలించారు. ఆయన వెంట డీఎంహెచ్ఓ డా శ్రీరామ్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ తిరుపతి, డీఈ, టిఎస్ఎంఎస్ఐడిసి నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





భారీ వర్షానికి కూలిన ఇల్లు

- టీవీ, ఫర్నిచర్ ధ్వంసం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన నిరుపేద అయిన కుంట మల్ల స్వరూప. ఇల్లు భారీ వర్షానికి దాని ప్రభావం వల్ల మంగళవారం ఇల్లు పూర్తిగా కూలిపోయింది. దీంతో ఇంట్లో ఉన్న టీవీ. ఫర్నిచర్. మంచాలు. ధ్వంసం అయ్యాయి. బాధితురాలు కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. స్వరూప ఇల్లు పెంకుటిల్లు కావడంతో గత వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షానికి మట్టితో కట్టిన పెంకుటి ఇల్లు గోడలు పగిలి కూలిపోయింది. కూలిన గోడలు టీవీ, ఫర్నిచర్, మంచాల మీదపడడంతో అవి ధ్వంసమయ్యాయ. నిరుపేద అయిన స్వరూప కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

పత్తి నిల్వలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ డీఎంహెచ్ఓ క్రాంతికుమార్

నవతెలంగాణ- ములుగు

వెంకటాపూర్ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల్లోని ప్రజలు పత్తి నిల్వలపై అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్ఎ డాక్టర్ క్రాంతికుమార్ సూచించారు. మంగళవారం వెంకటాపూర్ మండలకేంద్రంలో ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయగా ఆయన హాజరై ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులతోపాటు వివిధ రకాల అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తికి సరైన మద్దతు ధర రాకపోవడంతో తమతమ ఇళ్లలోనే పత్తిని నిల్వ చేయడం వల్ల పురుగులు పత్తిలో ఉంటాయని, వాటి వల్ల మనుషులకు దద్దుర్లు, గోకుడు వంటి చర్మ సమస్యలు వస్తాయని, వాటికి ప్రజలు దూరంగా ఉండాలని సూచిం చారు. శిబిరంలో వైద్యులు చీర్ల శ్రీకాంత్, లోకప్రియ, పీహెచ్ఎన్ శోభ, ఏఎన్ఎంలు స్వప్న, కనకలక్ష్మి, ఆశాలు సరోజన, మాదవి, సౌజన్య, కవిత, సంపూర్ణ, శోభ, ఇందిర, తదితరులు పాల్గొన్నారు.





పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ తనిఖీ

నవతెలంగాణ-వాజేడ

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల్లో భాగంగా మంగళవారం కెమిస్ట్రీ కామర్స్ పేపర్ వన్ పరీక్షలు జరిగాయి. పరీక్ష కేంద్రాన్ని వాజేడు మండల తహసీల్దార్ గూడూరి లక్ష్మణ్, ఇంటర్ మీడియట్ పరీక్ష బోర్డు నుండి ఫ్లైంగ్ స్కాడ్ తనిఖీ చేశారు.

కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

- మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు

నవతెలంగాణ-భూపాలపల్లి

మున్సిపల్ కార్మికుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ ఎస్ వెంకటరాణి సిద్దు అన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని పాత నగర పంచాయతీ ఆవరణంలో భూపాలపల్లి మున్సిపాలిటీలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు నిత్యవసర సరుకులు అప్రాన్స్ యూనిఫాం, కొబ్బరి నూనె, సబ్బులు, బెల్లం, టవాళ్లు, చీరలు చేతి గ్లౌజులు, చెప్పులు పంపిణీ చేశారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి ఆయా కాలనీలను నిత్యం శుభ్రపరుస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉండేందుకు పాటుపడుతున్న కార్మికుల సేవలు అభినందనీయమని కొనియాడారు. కరోనా కష్టకాలంలో



కార్మికుల సేవలు మరువలేనివని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి అవినాష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, కౌన్సిలర్లు పిల్లల మర్రి శారద నారాయణ, ముంజాల రవీందర్‌గౌడ్, జక్కం రవికుమార్, నూనె రాజు, ముంజంపల్లి మురళీధర్, మేకల రజిత మల్లేష్, చల్లా రేణుక, వర్క్ ఇన్స్పెక్టర్లు ప్రశాంతి కుమారి, నవీన్, జవాన్లు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులుగా చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు, నర్రా కిషోర్

నవతెలంగాణ-మంగపేట


కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులుగా మండలంలోని చెరుపల్లికి చెందిన చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, నర్సాపురం బోరుకు చెందిన నర్రా కిషోర్ లను నియమించినట్లు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క తెలిపారు. మంగళవారం మండల కేంద్రములో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మండలంలో గడప గడపకు తీసుకెళ్లి వచ్చే సాదారణ ఎన్నికల్లో పార్టీ విజయానికి కషి చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ తోనే అభివద్ధి సాధ్యమని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండకట్టాలన్నారు. సమావేశంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవాలాల్ ఆలయ నిర్మాణానికి మంత్రి ఎర్రబెల్లి సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని పెద్ద తండా (కె) నిర్మిస్తున్న దేవాల్లాల్ ఆలయ నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆర్థిక సహాయాన్ని అందజేశారని కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లావుడియా దేవా నాయక్, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి లావుడియా మల్లు నాయక్ తెలిపారు. మంగళవారం కొండాపురం ఎంపీటీసీ లావుడియా లలిత దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులతోపాటు తండావాసులు కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండాపురం పెద్దతండ కే లో నిర్మిస్తున్న సేవాలాల్ ఆలయ నిర్మాణ కమిటీకి మంత్రి ఎర్రబెల్లి రూ.10 లక్షలు సహాయాన్ని అందజేస్తున్నారని తెలిపారు. మంత్రి అందించే ఆర్థిక సహాయం రెండు విడుతలుగా అందజేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్టీ సెల్ విభాగం మండల అధ్యక్షుడు ధారావత్ యాకూబ్ నాయక్, గ్రామ అధ్యక్షుడు రమేష్ నాయక్, వార్డు సభ్యులు శ్రీను నాయక్, తండ పెద్దలుగుగులోతు లచ్చిరాం నాయక్, వల్మియా, బాలు, బిచ్చ తదితరులు పాల్గొన్నారు.





చిరుధాన్యాల పోషకాలపై అవగాహన

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో ఐదు మరియు ఎనిమిది సెంటర్లోమరియు మండలంలో పెద్దంపేట గ్రామంలో మంగళవారం చిరుధాన్యాలు పోషకాలపై సూపర్వైజర్ రమాదేవి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, చిరుధాన్యాలు, పోషకాహారాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సత్యవాణి, శోభ సుజాత పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన లారీ..

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలో 163 వ జాతీయ రహదారి పై పసర పెట్రోల్ పంపు ప్రాంతంలో సోమవారం గోవిందరావుపేట నుండి బస్సుల వైపు వస్తున్న గూడపల్లి భవాని శంకర్‌కు చెందిన కారును ఎటునాగారం నుండి వరంగల్ వైపు వెళుతున్న ఇసుక లారీ ఢీకొట్టింది. ప్రాణ నష్టం జరగకపోయినప్పటికి కారు దెబ్బతింది. యజమాని శంకర్ ఫిర్యాదు మేరకు మహబూబ్‌నగర్‌కు చెందిన పాలకొండ జంగయ్యపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు పస్రా ఎస్సై కరుణాకర్ రావు తెలిపారు.

తాటి చెట్టు పైనుంచి కిందపడి

గీతా కార్మికునికి గాయాలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రానికి చెందిన పల్లె సదయ్య(55) అనే గీతా కార్మికుడు మంగళవారం రాత్రి తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. సదయ్య ఎప్పటిలాగే తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడిపోయాడు. తీవ్ర గాయాలైన సదయ్యను తోటి కార్మికులు వరంగల్‌కు తరలించారు.

చిల్పూర్ దేవస్థాన హుండీ లెక్కింపు

- 9లక్షల 88వేల ఏడు వందల67 రూపాయలు

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండలం శ్రీ బుగులు వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం హుండీ లెక్కింపు జరిగింది. హుండీ ఆదాయము మొత్తంగా 9లక్షల 88వేల ఏడు వందల67 రూపాయలు లభించింది. ఇందులో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్లగొండ జిల్లా ఇన్స్పెక్టర్ శ్రీమతి బీ. సుమతీ, కార్యనిర్వాహణాధికారి శ్రీ ఎస్. వెంకట్రావు అభివద్ధి కమిటీ చైర్మన్ శ్రీ పొట్లపల్లి శ్రీధర్ రావు, డైరెక్టర్లు, అర్చకులు రవీందర్ శర్మ, శ్రీ రంగాచార్యులు, చిల్పూర్ మండల డిప్యూటీ తహసిల్దార్ కాసిం నాయక్, చిల్పూర్ పోలీస్ సిబ్బంది, పద్మశాలి సేవాసమితి, సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థులకు ఎన్సీసి ఉపయోగపడుతుంది

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

విద్యార్థులు క్రమశిక్షణతోపాటు దేశ భక్తిని అలవర్చుకోవడానికి, దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవడానికి వారి ఉజ్వల భవిష్యత్తుకు ఎన్సిసి ఎంతగానో ఉపయోగపడుతుందని ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య,ఆర్మీ అధికారి హవల్దార్ విజయ్, ప్రధానోపాధ్యాయులు నరసింహ స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని మొట్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2023 -24 సంవత్సరానికి గాను ఆర్మీ పదవ బెటాలియన్ ఆధ్వర్యంలో సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెలక్షన్ అయినా విద్యార్థులకు రెండు సంవత్సరాలలో దేశభక్తి, జాతీయ సమైక్యత, సమాజం పట్ల సేవా భావాన్ని పెంపొందించుటతోపాటు క్రమశిక్షణ మానసిక శారీరక అభివృద్ధికి డ్రిల్, ఆయుధాల శిక్షణ,మ్యాప్ రీడింగ్ లాంటి అంశాలలో శిక్షణ ఉంటుందని వీటితోపాటు ఎన్ఐసి, ట్రెక్కింగ్, ఏటిసి, సిపిటిసి, క్యాంపులకు హాజరు కావడం వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని సూచించారు. ఈ సెలక్షన్స్ లో 10 మంది బాలికలు,33 మంది బాలురు పాల్గొనగా సామర్థ్య పరీక్షల ద్వారా 8 మంది బాలికలు,17 మంది బాలురను సెలక్షన్ చేసినట్లు తెలిపారు.



విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ

నవతెలంగాణ- ములుగు

వెంకటాపూర్ మండల ఎంఈఓ కార్యాలయంలో మంగళవారం ఏకరూప దుస్తులు ఎంపీపీ రజిత సమ్మయ్య గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని సెకండరీ పాఠశాలలో 100 శాతం పదో తరగతి ఫలితాలు రావాలని జిల్లాలోనే వెంకటాపూర్ మండలం మొదటి స్థానంలో ఉండాలని అన్నారు. ఇందుకు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ మెలుకువలు నేర్పించాలని సూచించారు. రానున్న పదవ తరగతి పరీక్షలలోఅన్నిపాఠశాలలో 10/10 జిపిఏ అధిక సంఖ్యలో విద్యార్థులు సాధించాలని అన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచాన్ని తట్టుకొని శక్తి సామర్థ్యాలను పెంపొందించుకునేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు కూరెళ్ళ రామాచారి,ఎంఈఓ సామల శ్రీనివాస్, వెంకటాపూర్ హెచ్ఎం జనగాం బాబురావు, ప్రధానోపాధ్యాయులు శ్రీరంగం, శైలందర్ ఉపాధ్యాయులు పద్మాకర్ రెడ్డి,రఘుపతిరావు, ఆపరేటర్ కరుణాకర్,పాడియా కుమార్, రామంజపూర్ వార్డ్ సభ్యులు, బామిండ్లపల్లి అనిల్, పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల్లో పోషన్ పక్వాడ్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ సిడిఎస్ ప్రాజెక్టు పరిధి మహాదేవపూర్ 5,8,పెద్దంపెట్ అంగన్వాడి కేంద్రాలలో సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో మంగళవారం పోషన్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, తల్లులకు సిరిధాన్యాలు ఉపయోగం, లభించే పోషకాల గురించి అవగాహన కల్పించారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమం చేపట్టారు. సిరి ధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఆమె అన్నారు. పూర్వికులు ఆరోగ్యంగా ఉండడానికి కారణం రాగులు, సామలు,కొర్రలు,అరిగెలు,సజ్జలు లాంటి సిరి ధాన్యాలు ఉపయోగించడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సత్యవాణి, సుజాత, సువర్ణ, ఏఎన్ఎం, ఆశతోపాటు తదితరులు పాల్గొన్నారు.



పిడుగుపాటుకు మూగ జీవాలు మృతి

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

పిడుగు పాటుకు చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామంలో గొడుగు యాదగిరికి చెందిన పాడి ఆవులు, స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో అనంతపురం శ్రావణ్ పాడి గేదె మృత్యువాతపడ్డాయి. సుమారు రూ.లక్షా 80వేల నష్టం జరిగిం దని, ప్రభుత్వం న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

కాలు జారీ తలకు బలమైన దెబ్బ తగిలి ఎంజిఎం హాస్పిటల్ చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని పెద్ద కోమటిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం పెద్ద కోమటి పల్లి గ్రామానికి చెందిన గడ్డం భూమయ్య(55) ఈ నెల26 న సాయంత్రం మూత్ర విసర్జన కోసం బయటికి వెళ్లగా సీసీ రోడ్డు పక్కన సైడ్ మోరిలో కాలు జారీ పడి తలకు బలమైన దెబ్బ తగిలింది. రక్త స్రావమై లేవలేని పరిస్థితిలో ఉండగా మృతుని కొడుకు గమనించి చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ ఈ నెల 28న మృతిచెందాడు. మృతుడి కొడుకు భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ తెలిపారు.



ఘనంగా పోచమ్మ బోనాల పండుగ

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని ఎద్దుగూడెం గ్రామంలో మహిళల ఆధ్వర్యంలో మంగళవారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. కుటుంబ సమేతంగా మహిళలు బోనాలు ఎత్తుకుని పోచమ్మ ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఆలయానికి చేరుకుని, అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. పోచమ్మ బోనాలతో ఎద్దుగూడెంలో సందడి వాతావరణం నెలకొంది. ఐదు రోజుల నుండి గ్రామంలో పోచమ్మ పండుగ యాగాలు ప్రత్యేక పూజలు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. చుట్టాలు బంధువులు తో, విద్యుత్ కాంతులతో గ్రామం కళకళలాడుతుంది.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్
బుధవారం 29 మార్చి 2023







నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో వర్క్ షాప్



నవతెలంగాణ-సంగెం

మండలంలోని రామచంద్రపురం గ్రామంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించారు. దానిలో భాగంగా శ్రమదాన్ శీవీర్ క్రింద గ్రంథాలయం ఆవరణలో మూత్రశాల, మరుగుదొడ్డిని నిర్మించారు. మంగళవారం నెహ్రూయువకేంద్ర అకౌంట్ ఆఫీసర్ బానోత్ దేవీలాల్, స్థానిక సర్పంచ్ బొంపల్లి జయశ్రీ దిలీప్‌రావు వాటిని ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్లు వెల్దండ సురేష్, గాలి బిక్షపతి, పంచాయతీ కార్యదర్శి వంశీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుపై పనుల పరిశీలన



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేస్తున్న అంబేద్కర్ విగ్రహాన్ని ఎస్సై దేవేందర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సై దేవేందర్ అంబేద్కర్ యువజన సంఘం నాయకులతో మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన ఐరన్ మెట్లు ఇతరత్రా సమస్యలను తెలుసుకొని త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని దగ్గర లోని వెల్డర్ ను పిలిచి ఈ సమస్యను తొందర పూర్తి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజనసంఘం నాయకులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీల్లో సాధారణ ప్రసవాలకు కృషి చేయాలి

ఆత్మకూర్ పీహెచ్‌సీ సందర్శనలో కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-ఆత్మకూర్

పీహెచ్‌సీ కేంద్రాల్లో సాధారణ ప్రవాసాలు జరిగేందుకు వైద్యాధికారులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమం అమలు తీరును కలెక్టర్ శిక్త పట్నాయక్ డీఎంహెచ్‌ఓ సాంబశివరావు తో కలిసి పరిశీలించారు.ప్రతీ మంగళవారం ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు మాత్రమే 8రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న ఈ అవకాశాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కంటి వెలుగు శిబిరం ఆకస్మిక తనిఖీ

మండలంలోని నీరుకుళ్ల గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.కంటి వెలుగు కేంద్రంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వైద్యాధికారి అడిగి తెలుసుకున్నారు.అధికారులు సమన్వయంతో పనిచేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. కంటివెలుగు పనితీరును అక్కడున్న ప్రజా ప్రతినిధులను,ప్రజలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో నర్సరీని పరిశీలించారు.ఎన్ని రకాల మొక్కలు పెంచుతున్నారు.. హరితహారం ప్రణాలిక ఏదీ అని కార్యదర్శి ని అడిగారు.నాటిన మొక్కలకు రోజు తప్పి రోజు నీళ్ల పోయాలని కార్యదర్శుల కు సూచించారు. సెగ్రిగేషన్ షెడ్ కు కూడావెళ్లి సేంద్రియ ఎరువు తయారీని పరిశీలించారు.

అంగన్వాడీ కార్యకర్తలు, పోషణ్‌పక్వాడ్ పేరిట చిరుధాన్యాలపై కల్పిస్తున్న అవగాహన తీరును కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట మండల్ స్పెషల్ ఆఫీసర్ రాంరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీఓ చేతన్‌రెడ్డి, పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ స్పందన,సర్పంచ్ అర్షం బలరాం, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ,ఆర్.ఐ రవీందర్,వీఆర్ఏ సత్యం, ఏఎన్‌ఎంలు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

దేశాభివృద్ధిలో మహిళల పాత్రఎంతో ప్రధానమైనదని మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోవాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు నన్నపునేని వాణి ఆధ్వర్యంలో 26వ డివిజన్ లో నిర్వహిస్తున్న మహిళా క్రీడోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయనకార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు దేశ అభివృ ద్ధికి, పునర్నిర్మాణానికి మహిళా సహకారం ఎంతో అవసరమనీ సాధికారత దేశానికి, సంస్కృతికి గర్వకారణమన్నారు. మహిళలకు ఇంటితోపాటు ఎన్నోబాధ్యతలతో సతమతమవుతుంటారని అందుకోసమే ఆహ్లాదకరంగా ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపేందుకు ఈ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నామని, మహిళలందరు స్నేహపూర్వక వాతావరణంలో క్రీడల్లో పాల్గొంటున్నందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ బాల్నే సురేష్,మాజీ కార్పొరేటర్ యెలగం సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు విజయ్,రాజేంద్ర చారి,ఎలకంటి సతీష్, రమేష్, క్రాంతి కుమార్, కుమార్, శాంతి, భాస్కర్, రాజు, ఆదినారాయణ, మహబూబ్, యాకయ్య, మెప్మా రమాదేవి, ఏఎన్‌ఎం, ఆశా, ఆర్పీ, అంగన్వాడీలు, ముఖ్య నాయకులు కార్యకర్తలు,మహిళామణులు పాల్గొన్నారు.

అంధుల పాఠశాలలో పండ్ల పంపిణీ



నవతెలంగాణ-కాశిబుగ్గ

ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యుడు కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం కొత్తవాడలోని అంధుల పాఠశాలలో పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌బి రాష్ట్రఅధ్యక్షుడు హాకీమ్ నవీద్ మాట్లాడుతూ తేజ్‌దీప్‌రెడ్డి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా విద్యార్థులను కూడగట్టి గల్లీనుంచిఢిల్లీవరకు ఉద్యమాలు చేపట్టి రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. న్యాయవాద వృత్తిలో ఉన్న తేజ్‌దీప్‌రెడ్డి పేదల తరఫున కొట్లాడుతూ కరీంనగర్ వకీల్ సాబ్ గా పేరుగాంచాడని అన్నారు. భవిష్యత్తులో ఉన్నత స్థానానికి చేరుకొని ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రోహిత్, సతీష్‌లు పాల్గొన్నారు.

కాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-సుబేదారి

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో టీజీవో అసోసియేషన్ సహకారంతో ఒమేగా బన్ను హాస్పిటల్ యాజమాన్యం ఏర్పాటు చేసిన ఉచితక్యాన్సర్ వైద్య పరీక్షల శిబిరాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి టీజీవో అసోసియేషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు అధ్యక్షత వహించగా, జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ కాన్సర్ వ్యాధిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. సాధారణంగా కాన్సర్‌వ్యాధిపై నిర్లక్ష్యం తగదని వ్యాధి నిర్ధారణ వైద్య పరీక్షలకు ఎక్కువ శాతం ప్రాముఖ్యత ఇవ్వరని ప్రాథమిక దశలో వ్యాధి నిర్ధారణ చేయగలిగితే చికిత్సతోవ్యాధి నయం చేసుకోగలమన్నారు. ముఖ్యంగా మహిళలు స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకొని క్యాన్సర్‌బారిన పడే ప్రమాదం నుండి బయటపడవచ్చని,ఉద్యోగం చేసే మహిళలు అటు ఇంటి పనులు ఇటు ఆఫీస్ పనులలో పడి తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్న ఒమేగా బన్ను హాస్పిటల్ వారిని ఇందుకు సహకరిస్తున్న టీజీవో అసోసియేషన్ వారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్ లో టీజీవోస్ ఐడిఓసి లోని ఉద్యోగులందరికీ ఉపయోగపడే విధంగా ఇతర రకాల వైద్య సేవలను అందించేందుకు శిబిరాలను ఏర్పాటు చేయాలనీ సూచించారు.

జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యా రాణి మాట్లాడుతూ వ్యాధి నిర్ధారణ పరీక్షలపై అలసత్వం తగదని పరీక్షల ద్వారా ప్రాథమికదశలో వ్యాధి నిర్ధారణ చేసుకోగలమన్నారు. అలక్ష్యం వహిస్తే ప్రాణానికే ప్రమాదం వాటిల్లుతుందన్నారు. ఒమేగా బన్ను హాస్పిటల్ సహకారంతో ఉద్యోగులకు ఉచితంగా బ్రెస్ట్, సర్వైకల్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఒమేగా బన్ను హాస్పిటల్ అంకాలోజిస్ట్ డాక్టర్ శ్రీవల్లి క్యాన్సర్ వ్యాధిపై మాట్లాడుతూ క్యాన్సర్ అనేది 4 స్టేజీలు ఉంటాయి, మొదటి దశలో 100శాతం, రెండవ దశలో 90 శాతం, మూడవదశలో 70 శాతం నయం కావడానికి అవకాశం ఉంటుంది, కానీ నాలుగవ దశలో 50 శాతం మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. కొన్ని సందర్భాలలో కేవలం వ్యాధి తీవ్రస్థాయిదాల్చకుండా, పూర్తిగా తగ్గకుండా మందుల ద్వారా లేక రేడియేషన్ ద్వారా వైద్యం అందించవలసి ఉంటుంది. కావున మొదటి దశలో నిర్ధారించవలసిందిగా తెలిపారు. దాదాపు 10 ఏళ్లతర్వాత సర్వైకల్ క్యాన్సర్ తీవ్రస్థాయి దాలుస్తుంది ఈ పదేళ్లలో దానిని గుర్తుపట్టడానికి వీలున్నా అవగాహన లేకపోవడం వల్ల నిర్ధారించ లేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి సర్వైకల్ క్యాన్సర్ నిర్ధారణ, ప్రతి 2 నుండి మూడేళ్లకు ఒకసారి బ్రెస్ట్ క్యాన్సర్‌కు నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం వల్ల క్యాన్సర్ మొదటి దశలోనే గుర్తించడానికి అవకాశం ఉంటుందన్నారు.

కాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి తగు వైద్య సలహాలను అందించారు. ఈ శిబిరం ఎంతో మందికి ఉపయోగపడే వి ధంగా తోడ్పడుతుందని అందరూ ముఖ్యంగా మహిళా ఉద్యోగస్తులు పెద్దసంఖ్యలో ఈ శిబిరానికి హాజ రుకావడం సంతోషకరమని ఈ శిబిరం నిర్వహించిన ఒమేగా బన్ను హాస్పిటల్ వారికి సహకరించిన జిల్లా కలెక్టర్,జగన్ మోహన్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ ఆకవరం శ్రీనివాస్ కుమార్, జిల్లావైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు, బన్నుఆరోగ్యదా సేవా సంస్థ డైరెక్టర్ ఈవి శ్రీనివాసరావు, టీజీవో నాయకులు మురళీధర్ రెడ్డి, హరిప్రసాద్, మేనశ్రీను, ఐఅండ్‌పిఆర్ఏడి లక్ష్మణ్, భూపాల్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, సురేష్ కుమార్, నాగనారాయణ, మాధవరెడ్డి, శేషు, రఘుపతి రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆస్నాల శ్రీనివాస్, విజయనిర్మల, మహిళా అధికారులు నీరజ, వసంత లక్ష్మి, మాధవిలత, విజయలక్ష్మి, ఇతర ఉద్యోగ సంఘ నాయకులు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ మదన్మోహన్, డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ అశోక్‌రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి : మేయర్ సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

వేసవిలో వేడి గాలులు, అగ్ని ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని గ్రేటర్ మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రధాన కార్యాలయంలో వేసవిలో వేడి గాలులు, అగ్ని ప్రమాదాలు జరగకుండా చేపట్టాల్సిన ముందస్తుచర్యలపై నీటి సరఫరా, ఇంజనీరింగ్, డి ఆర్ ఎఫ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ అధికారులతో మేయర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వేసవి కాలంలో 11 రకాల రెడ్ కేటగిరీ మెటీరియలైన స్క్రాప్ గోడౌన్స్, పయింట్స్ వార్నిష్ గోడౌన్స్, ఆయిల్ స్టోరేజెస్, ఫైర్ క్రాకర్స్, టింబర్‌డిపో, వేర్ హౌస్ గోడౌన్స్, గన్నీ బాగ్స్, రసాయనాల ఇండస్ట్రీలు, తదితర హానీ కలిగించేవి నివాస ప్రాంతాల్లో నిల్వ ఉండకుండా చూడాలన్నారు. ఆయా వాణిజ్య సంస్థలు ప్రాథమిక కనీస అగ్నిమాపక భద్రతాచర్యలు, పోర్టబుల్ ఫైర్-ఎక్స్టింగ్విషర్స్, ఇసుకతో బకెట్లు, నీటి నిల్వ సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వ్యాపార, వాణిజ్య ప్రదేశాల్లో, పత్తి పరిశ్రమల్లో, గోదాముల్లో, ఇండ్లలో అగ్ని ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉన్నదని, ప్రజలు అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలు దరిచేరవని, దీనిపై నగర ప్రజలను చైతన్య పరచాలని అన్నారు.వేసవిలో తీవ్ర వేడి గాలులు వీచి అగ్ని ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉన్నందున ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాలపై సర్వే నిర్వహించి, ప్లాస్టిక్, రసాయనాలు మొదలైన మండే వస్తువులు నిల్వ ఉండకుండా అగ్ని భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్షలో బల్దియా అదనపు కమిషనర్ రవీందర్, ఎస్ ఈ లు కృష్ణ రావు, ప్రవీణ్ చంద్ర , ఉప కమిషనర్ అనిస్ ఉర్ రషీద్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, సి హెచ్ ఓ శ్రీనివాస్ రావు, డిఎఫ్ ఓ శంకర్ లింగం, ఎంహెచ్ ఓ జ్ఞానేశ్వర్, ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక, పారిశుధ్య, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా : పెద్ది



నవతెలంగాణ-దుగ్గొండి

బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికిరెప్పలా కాపాడుకుంటానని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని గొల్లపల్లి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు సుకిన రాజేశ్వరరావు అధ్యక్షతన జరిపిన బీఆర్ఎస్ 12 గ్రామాల మొదటిదశ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. శాసనసభ్యుడిగా గెలుపొందడంలో దుగ్గొండి ప్రజలు ఇచ్చిన ఆశీర్వా దం మర్చిపోలేనిదన్నారు. మండల అభివృద్ధిలో గతంలో ఏనాయకుడు చేయనివిధంగా అత్యధిక నిధులు ఇచ్చి అభివృద్ధి చేశానన్నారు. దుగ్గొండి మండల ప్రజలు వడగండ్ల వర్షాలతో పంటలు కోల్పోయి దుఃఖంలో ఉన్నారని చెప్పిన వెంటనే ముఖ్యమంత్రి స్పందించి, రైతులను ఓదార్చి, పంటనష్టాన్ని ఎకరాకు రూ. 10 వేలు ప్రకటించి, ఆదుకున్నందుకు వారికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు మధ్య సమన్వయం లేకపోతే, కూర్చొని మాట్లాడుకోవాలన్నారు. గతానికి, ప్రస్తుతానికి అభివృద్ధిలో తేడా ఉందని, అభివృద్ధి మన లక్ష్యం అని అన్నారు. రెండు పంటలకు సరిపడా సాగునీటిని అందించి, రైతు కళ్ళల్లో ఆనందాన్ని నింపామన్నారు. అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రతిపక్షాలకు కాలం చెల్లిందని విమర్శించారు. మనందరి సమిష్టి కృషితోనే ప్రగతి సాధ్యమైందని, మరోసారి కేసీఆర్‌ని నిండు మనసుతో దీవించి, గులాబీ జెండాను ఎగరవేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, వైస్ ఎంపీపీ జైపాల్ రెడ్డి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, ఏసీఎస్ చైర్మన్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఆర్‌ఎస్ఎస్ కన్వీనర్లు, పార్టీ ముఖ్య కార్యకర్తలు, క్లస్టర్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా ఎస్సారెస్పీ కాల్వ కబ్జా..!

విడుదల చేసినా..ఆయకట్టుకు అందని సాగు నీరు..

జోరుగా నిర్మాణాలు..చోద్యంచూస్తున్న ఇంజనీరింగ్ అధికారులు







నవతెలంగాణ-నర్సంపేట

ఎస్సారెస్పీకాల్వలు ఎక్కడిక్కడా ఆక్రమణలకు గురవుతున్నాయి. పలుచోట్ల కాల్వల స్థలాలను కబ్జా చేస్తూ అక్రమనిర్మాణాలు చేసి సొంతానికి ఉపయోగించుకుంటున్నారు. కాల్వలను పరిరక్షించాల్సిన సాగునీటి పారుదలశాఖ ఇంజనీర్లు చోద్యం ప్రదర్శిస్తున్నారని విమర్శలు వెలువడుతున్నాయి. వెరసి రెండు నెలలుగా విడుదల చేసిన సాగునీరు ఆయకట్టుకు అందని పరిస్థితి దాపురించింది. మచ్చుకు నర్సంపేట మండలం లక్నెపెల్లి గ్రామశివారులో డీబీఎం 40/1 ఎల్ ఉపకాల్వపై అక్రమ కట్టడాల వల్ల చుక్కనీరు అందిన పాపానపోలేదు. నర్సంపేట-వరంగల్ రోడ్డు పక్కనే ఉన్న ఎస్సారెస్పీ పిల్ల కాల్వపై బిట్స్ విద్యా సంస్థలు అక్రమ నిర్మాణాలు చేయగా 2017లో ఇంజనీరింగ్అధికారులు కొంత మేరకు కూల్చేశారు. ఇది లా ఉంటే ఇటీవల ఇదే కాల్వను కబ్జా చేసి పూడ్చి ఓ ప్రముఖ వైద్యుడు అక్రమ నిర్మాణాలు చేశాడు. పక్కనే తన స్థలంలో ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తూ కాల్వ ఆయకట్టు రోడ్డుపై సీసీ నిర్మాణాలు చేపట్టాడు. చుట్టూరా గ్రిల్స్‌ఏర్పాటు చేసి రిస్సార్ట్‌ను మరిపించేలా నిర్మాణం చేసి కాల్వస్వరూపమే లేకుండా చేశారు. దీనికి తోడూమరొకరు ఆ పక్కనే దాబా హొటల్ (బెల్ట్ షాపు)ఏర్పాటు చేశారు. మద్యం ప్రియులకు ఆహ్లాదం పంచేలా కల్వ కట్టపై అక్రమ నిర్మాణం చేపట్టాడు. 47అడుగుల వెడల్పు ఉండాల్సిన ఈ కాల్వపై ఈ అక్రమ కట్టడాలు చేస్తున్నా ఎస్సారెస్పీ ఇంజనీరు అధికారులు పట్టించుకోకపోవడంపై చోద్యంగా మారింది. ఈ అక్రమకట్టడాల వల్ల యాసంగి పంటకు రెండు నెలలుగా విడుదల చేసిన నీరు డీబీఎం40 ప్రధాన కాల్వలకే పరిమిత మైంది. లక్నెపెల్లి, మహేశ్వరం,రామవరం రెవెన్యూ గ్రామాల పరిధిలోని ఈ కాల్వకింద 2,361 ఎకరాల ఆయకట్టును నిర్దేశించారు. అక్రమకట్టడాల వల్ల ఉపకాల్వల నుంచి పిల్ల కాల్వల ద్వారా ఆయకట్టుకు నీరందకుండా పోయిందని రైతులు వాపోతున్నారు. ఎస్సారెస్పీ, దేవాదుల భారీనీటి ప్రాజెక్టులను, పాకాల, మాధన్నపేట, రంగయ చెరువు తదితర చెరువుల నిర్వహణకై ఇంజనీరు శాఖలను ఒకే గొడుకు కింద తీసుకొచ్చారు. నర్సంపేటలో సూపరింటెండెంట్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కార్యాలయాలను ఏర్పాటు చేశారు. అయినా కాల్వలపై అక్రమ కట్టడాలను నియంత్రించడంలో దృష్టి సారించకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్మాణాలకు గ్రామ పంచాయతీ అనుమతులు ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమౌతున్నాయి. ఇప్పటికైనా ఎస్సారెస్పీ ఉన్నత ఇంజనీరు అధికారులు స్పందించి కాల్వలపై అక్రమ నిర్మాణాలను తొలగించి ఆయకట్టుకు సాగు నీరందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

కాల్వపై అక్రమ నిర్మాణాలను తొలగించే చర్యలు చేపడుతాం: కిరణ్మయి, ఏఈ ఎస్సారెస్పీ డీబీఎం 40

డీబీఎం 40 కాల్వపై అక్రమ నిర్మాణాలపై తన దృష్టికి రాలేదు, ఆయకట్టు కాల్వను ఆక్రమించడం చట్టరీత్యా నేరం. ఇప్పటి వరకు 50 రోజులకు పైగా కాల్వకు నీటి విడుదల చేశాం.పలు చోట్ల కాల్వలో మోటర్‌లు ఏర్పాటుచేసి నీటిని మళ్లించడం ద్వారా చివరి ఆయకట్టు వరకు అందడంలేదు. నియంత్రణ చర్యలుచేపట్టాం.తక్షణమేసందర్శించిచర్యలు చేపడుతాం.

మహిళా ఆరోగ్య క్లినిక్ ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-మట్టెవాడ

జిల్లా వైద్యఆరోగ్యశాఖ వరంగల్ జిల్లా కీర్తినగర్‌లోని మహిళా ఆరోగ్య క్లినిక్‌ను ,పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రానికి విచ్చేసిన ఆమెకు వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.వెంకటరమణ మహిళలకు చేస్తున్న ఆరోగ్య సేవల ను తెలియజేశారు. జిల్లాలో గుర్తింపు పొందిన ఐదు మహిళా క్లినిక్ లలో ప్రతి మంగళవారం మహిళా క్లినిక్ ద్వారా సేవలందిస్తున్నామని కలెక్టర్ దష్టికి తీసుకువెళ్లారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళ ఆరోగ్య కార్యక్రమంలో గ్రామస్థాయిలో వివిధ వ్యాధులతో బాధపడుతున్న మహిళలు వైద్య సేవలు పొంది ఆరోగ్యం కాపాడుకోవడానికి చక్కటి అవకాశం అని అన్నారు.

ఎవరికైనా మహిళ క్లినిక్‌లో లేని వైద్య సేవలకు మెరుగైన హాస్పిటల్స్ రెఫర్ చేయడం జరుగుతుందని, వరంగల్ జిల్లాలో ఎంజీఎంలో నర్సంపేటలో సిహెచ్ఎస్ ఆసుపత్రులకు పంపించి మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్య ఆరోగ్య శాఖ పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, ప్రాథమిక కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అర్చన , సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజల్లో చర్చించాలి

ఎమ్మెల్యే అరూరి రమేష్



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, పార్టీ బలోపేతంపై పర్వతగిరి మండల సమన్వయ కమిటీ తో మంగళవారం హన్మకొండ హంటర్ రోడ్డులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరిరమేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సమన్వయ కమిటీ మండలంలో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. మండల పరిధిలోని గ్రామ గ్రామానికి స్వయంగా సమన్వయ కమిటీ వెళ్లి ఆ గ్రామంలో చేపట్టిన చేపట్టాల్సిన అభివద్ధి పనులు, సంక్షేమ పథకాలు అమలుతీరు పై గ్రామ ప్రజలతో చర్చించాలని సూచించారు. ముఖ్యంగా స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మధ్య సమన్వయం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీ సీ సింగులాల్, మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు, పంతులునాయక్, సొసైటీ చైర్మన్‌లు మనోజ్‌కుమార్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్,ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వర రావు,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, రైతుబంధు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, ఏ ఎం సి డైరెక్టర్‌లు ఏకాంతం గౌడ్, రతన్‌రావు, మండల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్‌యాదవ్ గారు



నవతెలంగాణ-హన్మకొండ

కుడా ఆధ్వర్యంలో జరుగుతున్న రోడ్డు పనులను సకాలంలో పూర్తి చేయాలని, నిర్మాణంలో నాణ్యత పాటించాలని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో చేపట్టిన పనులను ఆయన సోమవారం రోజున కుడా సిబ్బందితో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గ్రేటర్ పరిధిలో 12వ డివిజన్ దేశాయిపేటలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ కావటి కవితతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా కాంట్రాక్టర్‌కు, కుడా అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఏనుమాముల పరిధిలో రెడ్డిపాలెం జంక్షన్ అభివృద్ధి పనులను సైతం పరిశీలించారు. అదేవిధంగా 2వ డివిజన్ ఆరెపల్లి రోడ్డు నుంచి రిలీఫ్ ఆస్పత్రి వరకు నిర్మించనున్న రోడ్డు పనులను పరిశీలించారు. కార్యక్రమంలో డీఈఈ రఘునందన్ రావు, ఏఈలు భరత్, జలాల్ ఉన్నారు.







మల్లిఖార్జునస్వామి హుండీ లెక్కింపు

నవతెలంగాణ-ఐనవోలు



శ్రీ మల్లికార్జున స్వామి వారి హుండీ ఆదాయం 2023 ఫిబ్రవరి 3 నుండి మార్చి28 వరకు రూ.29,72,202లు వివిధటికెట్స్ ద్వారా ఆదాయం రూ.91,10,124లురాగా మొత్తం రూ.1,20,82, 326లు మిశ్రమ వెండి, బంగారం తిరిగిహుండీలో వేయనైనది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాది .కారి అద్దంకి నాగేశ్వర్‌రావు, పరిశీలకులు జి.సంజీవరెడ్డి, ఐనవోలు ఎస్ఐ వెంకన్న, కానిస్టేబుల్ యం. రాజు,హెూం గార్డ్ శ్రీనివాస్ రెడ్డి, శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక, ప్రగతి సింగారం, వసంతపూర్, కొప్పుల, రాజుపల్లి, కాట్రపల్లి, నూర్జహాన్ పల్లి, అప్పయ్యపల్లి, నేరేడుపల్లి గ్రామాలకు లబ్దిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను బుధవారం వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి పంపిణీ చేస్తారని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 2 న ప్రగతి సింగారం గ్రామంలో క్లస్టర్ గ్రామాలకు శాయంపేట మండల స్థాయి పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, పార్టీ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు అందరూ పాల్గొనాలని వారు కోరారు.

విద్యార్థులు క్రమశిక్షణను కలిగి ఉండాలి

నవతెలంగాణ-ఎల్కతుర్తి

తల్లిదండ్రులు, గురువులు, పెద్దలపట్ల, గౌరవభావం, దేశభక్తి కలిగి ఉండాలి. వ్యక్తిత్వ వికాస నిపుణుడు కణాంపురం దామోదర్ అన్నారు. విద్యార్థులు ఎంత పేదవర్గం నుండి వచ్చినా ఉన్నతమైన ఆలోచనలు చేస్తేనే ఉన్నతంగా, ఎదగగలుగుతారని తెలిపారు. ఎల్కతుర్తి అల్టిట్యూడ్ ఉన్నతపాఠశాలలో, విద్యార్థులకు ఏర్పాటుచేసిన 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమంలో వారు మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన మోటివేషన్ కార్యక్రమంలో, ఆయన ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరూ పాఠశాల స్థాయిలోనే చక్కటి భవిష్యత్తుకు లక్ష్యాన్ని ఏర్పరచుకుని అందుకనుగుణంగా, ప్రణాళికాబద్ధంగా చదవాలని అన్నారు. మనం ఎంత పేదరికం నుండి వచ్చినా, ఆర్థికంగా ఉన్నత వర్గంనుండి వచ్చినా.. మన ఆలోచనలు ఉన్నతంగా ఉన్నపుడే ఉన్నతంగా ఎదుగుతామని అన్నారు. పాఠశాలస్థాయిలోనే విద్యతోపాటు జనరల్ నాలెడ్జ్, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజికాంశాలు నేర్చుకుని, సంగ్రమైన పరిజ్ఞానంతో ఎదగాలని అన్నారు. మనం ఏపేద, వ్యవసాయ, కార్మిక కుటుంబాలనుండి వచ్చామో ఆ శ్రామిక వర్గాన్ని మరిచిపోకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటి తిరుపతి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో పాడిగేదె మృతి

నవతెలంగాణ-గీసుగొండ (ఆత్మకూర్)



గీసుగొండ మండలంలోని బొడ్డు చింతలపల్లి గ్రామపరిధిలో కొత్తగా నిర్మాణం జరుగుతున్న హైటెన్షన్ కరెంటు తీగలను నేలపై వదిలేయడంతో మేతకు వెళ్ళిన పాడిగేదె కరెంటు వైర్లు తాకి మృతిచెందిందని ఇది ముమ్మాటికి విద్యుత్ అధికారుల నిర్లక్ష్యమేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గ్రామంలోని ఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గేదె పాలతోనే కుటుంబ పోషణ జరిగేదని వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి కాపీ ఈశ్వరయ్య కుటుంబానికి రూ.50వేల నష్ట పరిహారం ఇచ్చి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకు లు కేదాసీ మోహన్, మండల యూత్ అధ్యక్షులు ఆకుల రుద్రప్రసాద్,నరేష్,రాజు తదితరులు ఉన్నారు.

భవననిర్మాణ కార్మికులకు నైపుణ్య శిక్షణ

నవతెలంగాణ-వేలేరు



తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్‌కన్‌స్ట్రక్షన్ వారి చే లేబర్ కార్డ్ కలిగిన 18 నుండి 45 సంవత్సరంల భవన నిర్మాణ కార్మికులకు ఎర్రబెల్లి గ్రామంలో15 రోజుల నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు ఎన్ఏసి ఇన్స్ట్రక్టర్ టి.వేణుగోపాల్ తెలిపారు. నైపుణ్య శిక్షణ ఈనెల 31 నుండి ప్రారంభం కానుందన్నారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు తెలుపుతూ శిక్షణా కాలంలో కార్మికులకు మధ్యాహ్న బోజనంతో పాటు రోజుకు రూ. 300 చొప్పున 15 రోజులకు రూ 4500 ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇట్టి అవకాశాన్ని చింతలతండ, మాటుబండతండా,ఎర్రబెల్లి గ్రామాలకార్మికులు వినియోగించుకోవాలని కోరారు. శిక్షణ పొందగోరు వారు 8106547340 సంప్రదించాలన్నారు. ఇట్టి వివరాలను ఎర్రబెల్లి సర్పంచ్ గూడ కవితరాజ్‌కుమార్, ఉపసర్పంచ్ అల్లం సతీష్, వార్డ్ సభ్యులు చిలుక భాస్కర్, పాలక వర్గ సభ్యులకు అందజేశారు.

పరీక్ష సామాగ్రి పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

సమైక్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కాశిబుగ్గలోని నరేంద్ర నగర్ ప్రభుత్వ పాఠశాల (గుడిబడి)లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈసందర్భంగా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వన్నాల వెంకటరమణ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈసారి వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 24 ప్రభుత్వ, ఏయిడెడ్ పాఠశాలలో విద్యనభ్యసించి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న పదవ తరగతి విద్యార్థులందరికీ పరీక్ష సామాగ్రి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సముద్రాల పరమేశ్వర్, సాయి కుమార్, కోట సతీష్, కోమాకుల నాగరాజు, కారంపూడి ఉమేష్, వన్నాల వెంకన్న, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుంట రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు మైలారంలో ఎస్సీ కార్పొరేషన్ పథకాలపై సదస్సు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామంలో ఎస్సీ కార్పొరేషన్ అమలు చేస్తున్న పథకాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు స్థానిక సర్పంచ్ అరికిళ్ళ ప్రసాద్ మంగళవారం తెలిపారు. ఈ సదస్సుకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, రాజ్యసభ సభ్యుడు బండప్రకాష్, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొంటారని తెలిపారు. మండల పరిధిలోని దళిత సోదరులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు, రైతులు పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని ప్రసాద్ కోరారు.

బోర్డ్ మెంబర్‌గా కమటం వేణుగోపాల్

నవతెలంగాణ-వరంగల్



శ్రీ మల్లికార్జున స్వామి మున్నూరుకాపు నిత్య అన్నదాన సత్ర భవనం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా కమటం వేణుగోపాల్‌ని నియమిస్తూ నియామకపత్రాన్ని అధ్యక్షులు ఆకులరాజయ్య, వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పు రవీందర్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా కమటం వేణుగోపాల్ సహకరించిన కమిటీ అధ్యక్షులు కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని పలు జిల్లాల నుండి మున్నూరు కాపులు ప్రముఖులు పుట్ట పురుషోత్తం, ఆకుల స్వామి వివేక్, బొల్లం లింగమూర్తి, నాసం రాజు, మున్నూరు కాపులు పాల్గొన్నారు.

చెత్త ట్రాక్టర్‌పై మహిళలను పంపవద్దు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



చెత్తతరలించే ట్రాక్టర్‌పై పనికి మహిళ పారిశుధ్య కార్మికులను పంపించవద్దని గ్రేటర్ వరంగల్ మున్సి పల్ కార్పొరేషన్ హనుమకొండ బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు నద్దురాజేష్ ఖన్నా ఆధ్వర్యంలో ముఖ్య ప్రజారోగ్య అధికారి డాక్టర్ రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు. మహిళా కార్మికులను ట్రాక్టర్ ఎక్కి దిగడానికి ఇబ్బంది పడుతున్నారని పలు సందర్భాల్లో మహిళలు గాయాల పాలైనా వారిని ఏ అధికారి పట్టించుకోలేదని కనీసం విశ్రాంతి సమయంలో చికిత్స నిమిత్తం మెడిసిన్స్ మరి వేతనాలు కూడా కలిపి ఇవ్వలేదని నాయకులు సీఎంహెచ్ఐకి తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ టి యు నాయకులు డ్రైవర్స్ అధ్యక్షుడు పడాల రామ్మూర్తి, మారడుకొండ రాజు, దడిగల రవి, అంబ సదానందం తదితరులు పాల్గొనడం జరిగింది.

సీఎం మోసాలను ప్రజలకు తెలియజేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ ప్రజలకు ఇచ్చినటువంటి హామీలలో దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి,రైతు రుణమాఫీ వంటి హామీలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిన విధానాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఉద్యమకారులు, బీజేపీ రాష్ట్ర నాయకులు కన్నెబోయిన రాజయ్య యాదవ్ బిజెపి నాయకులకు సూచించారు. మంగళవారం మండలంలోని గూడెప్పాడ్, కొత్తగట్టు గ్రామంలలో బూతు స్వశక్తికరన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వేల కోట్ల రూపాయలను దోచుకొని కాంగ్రెస్, టిడిపి ఎమ్మెల్యేలను కొన్నది కేసిఆర్ కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం,బీజేవైఎం మండల అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి,బూత్‌అధ్యక్షులు ప్రశాంత్,కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి కోరికొప్పుల రమేష్, బీజేవైఎం కార్యదర్శి రామకష్ణ, బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు సునీల్, బోళ్ల సురేష్ బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎట్టి పరిస్థితుల్లో భూమిని విడిచిపెట్టం : సీపీఐ



నవతెలంగాణ-చెన్నారావుపేట

ప్రభుత్వ స్థలాలలో ఇండ్లు వేసుకుని నివసిస్తున్న పేదలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014 చట్టం ప్రకారం పట్టాలు ఇవ్వాలని ఎట్టి పరిస్థితుల్లో భూమిని విడిచి పెట్టే ప్రసక్తే లేదని,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రజాపోరుయాత్ర కన్వీనర్ తక్కలపల్లి శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ ప్రజా పోరి యాత్రలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని పనికర గ్రామంలో సిపిఐ మండల కన్వీనర్ కందిక చెన్నకేశవులు ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకున్న దళితులను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఉద్యమాల ఖిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివద్ధి సాధనకై తెలంగాణ విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ హామీలు అమలుకై సిపిఐ ప్రజా పోరు యాత్ర బయ్యారంలో ఉక్కు పరిశ్రమలు స్థాపించాలని కాజీపేటలో రైల్వే పరిశ్రమను స్థాపించాలని ములుగులో గిరిజన విశ్వవిద్యాలయానికి తగిన నిధులు కేటాయించాలని పోడు రైతులుకు వెంటనే పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వ స్థలాలలో ఇండ్లు వేసుకొని నివసిస్తున్న పేదలకు పట్టాలి ఇవ్వాలని బొగ్గు గనులను ప్రైవేటు కరణ నిలిపివేయాలని, సింగరేణి ఆధ్వర్యంలో మైనింగ్ నిర్వహించాలని, హైదరాబాదు నుండి జనగామ వరకు ఇండస్ట్రియల్ కారిడారును ఏర్పాటు చేయాలని హనుమకొండలో ఏప్రిల్ 5న నిర్వహించే భారీ బహిరసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మహబూబాద్ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, మాజీ ఎమ్మెల్యే జనగామ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి, హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్ర బిక్షపతి, భూపాలపల్లి కార్యదర్శి కొరిమీ రాజకుమార్, ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జున్ రావు, తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ..

రాహుల్ గాంధీని అనర్హుడిగా ప్రకటించడంపై ఖండన

దీక్షలో ఏఐసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి

నవతెలంగాణ-నర్సంపేట

ప్రధాని మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని..రాహుల్ గాంధీ ఎంపీ పదవిని రద్దుపర్చి అనర్హుడిగా ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఏఐసీసీ సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం అంబేద్కర్ సెంటర్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య పరిరక్షణ దీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రజా వ్యతిరేక, అవినీతి పాలనపై రాహుల్ గాంధీ దక్షిణ భారత దేశం నుంచి ఉత్తర భారత దేశం వరకు 3, 600 కిలో మీటర్‌ల జోడోపాదయాత్ర చేపట్టారని తెలిపారు. బీజేపీ ప్రభుత్వ అవినీతిని ప్రజల్లో ఎండగట్టడంలో రాహుల్ సఫలీకృతుడైయ్యారన్నారు. ఈ యాత్రకు ప్రజల్లో నుంచి వచ్చిన ఆధరాభిమానులను చూసి తట్టుకోలేక మోడీ దొడ్డిదారిన కేసులు నమోదు చేయించి ఎంపీ సభ్యత్వం రద్దు చేశారన్నారు. ఇది ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధమని, ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాణ నిలిచి పోరాడాల్సిన బాధ్యత ప్రతిపక్షాలపై ఉందన్నారు. దీనిని జీర్ణుకోలేక ఈ అక్రమ పద్ధతిలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. అక్రమ కేసులను, ఎంపీ పదవీ రద్దుపై తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. మోడీ మరో శ్రీలంకను మరిపించేలా నియంతృత్వ పాలనను సాగిస్తున్నాడని దుయ్యపట్టారు.



వెంటనే ఈ చర్యలను ఉపసంహరించుకోకపోతే దేశ వ్యాప్తంగా ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పెండెం రామానంద్, సొంతిరెడ్డి రంజిత్ రెడ్డి, నాయకులు తక్కెళ్లపెల్లి రవీందర్ రావు, వేముల సాంబయ్య, ఒర్సు తిరుపతి, ఎర్రెల్లి బాబు, చిట్యాల తిరుపతి రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, ఆడెపు రామా తదితర మండలాల నాయకులు పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ ముందు చిరువ్యాపారాలు చేయవద్దు

పరకాల డిపో మేనేజర్ కృష్ణమూర్తి

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రయాణ ప్రాంగణం ముందు చేపల, మటన్ అమ్మకాలు చేపట్టవద్దని పరకాల డిపో మేనేజర్ కష్ణమూర్తి వ్యాపారస్తులను హెచ్చరించారు. మంగళవారం ట్రాఫిక్ సూపర్డెంట్ కష్ణకుమారి, ఎస్ డి ఐ మోహిజోద్దిన్ కలిసి డిపో మేనేజర్ కష్ణమూర్తి ఆకస్మికంగా ప్రయాణ ప్రాంగణాన్ని సందర్శించి పరిశీలించారు. బస్సు షెల్టర్ ముందు చేపల వ్యాపారస్తులు చేపలు అమ్ముతుండడంతో డి ఎం వారితో మాట్లాడారు. గతంలో కూడా పలుమార్లు హెచ్చరించినప్పటికీ యధావిధిగా విక్రయాలు కొనసాగిస్తుండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చేపలు విక్రయిస్తుండడంతో ఆ వాసనతో ప్రయాణికులు ఎవరు ఉండడం లేదని తెలిపారు. దీంతో అక్కడే ఉన్న గ్రామస్తులు కలగజేసుకొని బస్సు షెల్టర్ ముందు బస్సులు ఆగడం లేదని, బస్సు షెల్టర్ లో ఉన్న మూత్రశాలలు దుర్గంధం వెదజల్లుతుందని, వాటిని పట్టించుకోవడంలేదని, చేపలు అమ్ముకునే వారిపై చర్య తీసుకోవడం సరికాదని తెలిపారు. గ్రామపంచాయతీకి చేపల వర్తకం పన్నులు కడుతున్నారని అన్నారు. గతంలో మైలారం, పత్తిపాక గ్రామాలకు బస్సు సౌకర్యం ఉండేదని, హనుమకొండ నుండి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కూడా లేదని ఆర్టీసీ సిబ్బందితో వాగ్వివాదానికి దిగారు. చివరికి పోలీసులు రంగ ప్రవేశం చేసి చేపల వర్తకులను అక్కడి నుండి పంపించి వేశారు.

రామప్పను సందర్శించిన జీపీ పాలక వర్గం

నవతెలంగాణ-పర్వతగిరి



మండలం ఏనుగల్ గ్రామ పంచాయతీ పాలకవర్గం గ్రామ సర్పంచ్ దమ్మిశెట్టి సంధ్యారాణి నర్సింగం,ఎంపిటిసి కోల మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో విహారయాత్రలో బాగంగా మంగళవారం స్థానిక గ్రామపంచాయతీ పాలకవర్గం,సభ్యులు తదితరులు అత్యంతయాత్ర స్థలమైన రామప్ప దేవాలయాన్నివారు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రకతి అందాలను చూసి పరవశం పొందారు.అలాగే సరస్సులో బోటింగ్ చేశారు.విహార యాత్రలో భాగంగా తామకు ఎంతో ఆనందం కలిగించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏనుగల్ గ్రామ ఉపసర్పంచ్ పెండ్లి రమేష్, మాజీ ఉపసర్పంచ్ గుండారపు సతీష్‌రావు, వార్డు సభ్యులు రజనీ, కమలహాసన్, తమ్మిశెట్టి శ్రీనివాస్, చెట్టబోయిన మంజుల, వెంకన్న, ఎర్ర నాగుల మమత, రమేష్, కొత్తపెల్లి అనూష, దుడ్డు అనిత, మహేందర్, నాగరాజు, మాసాని వెంకట్, ధోని దేవేందర్, కానుగంటి కవిత, విజయ్ కుమార్, తొర్రి లక్ష్మణ్‌యాదవ్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంట అమ్మకానికి వెళ్తు...అనంత లోకాలకు

మృత్యువై కబళించిన ఆర్టీసీ బస్సు

నవతెలంగాణ-రాయపర్తి



కాయకష్టం చేసి పంటను పసుపాపలతో కపడుకున్ని లబ్ది కోసం మార్కెట్‌కు వెళ్తున్న రైతులను ఆర్టీసీ బస్సు యమా పాశమై కబళించిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తేస్థానికఎస్సై బండారి రాజు కథనం మేరకు సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం రోళ్లబండ తండాకు చెందిన ధరవత్ భీమా, బానోత్ వెంకన్న పండించిన మిర్చి పంటను టాటా ఏసీ వాహనంలో వంరగల్ వెనుమముల మరెక్టుకు తరలిస్తున్న క్రమంలో మంగళవారం తెల్లవారుజామున మండలంలోని మైలారం శివారులో వాహనం టైర్ పంచర్ కావడంతో రోడ్డుకు పక్కన నిలుపగ ఖమ్మం నుంచి వరంగల్ వైపు వస్తున్న ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు ఆగి ఉన్న టాటా ఏసీ వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టడంతో ధరవత్ శ్రీను అక్కడికక్కడే మతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. మృతునికి భార్య బుజ్జి, కుమారుడు, కూతురు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ఉపాధ్యాయుడు సమాజానికి మార్గదర్శకుడు



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఉపాధ్యాయుడు సమాజానికి మార్గదర్శకుడు అని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. మండలకేంద్రంలోని సుజాత వి ద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయంపరిపాలనా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠశాలను నిర్వహించారు. హెచ్ఎం ఆకుతోట శాంతారాంకర్ణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి స్థానిక కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ గూడూరులక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక. నాగరాజు, ఏ.వెంకట్, పి.వెంకటేశ్వర్లు, ఎస్.పూర్ణచందర్, ఈ.ప్రవీణ్, వై.అరుణ, కే.జోత్స్నసంధ్యసుచిత్ర, ఎస్.శృతి, జీ. సంధ్య,ఎల్. సరిత, దేవిక,మౌనిక, ప్రవళిక, సబిహా, ఎం.రాధాకుమారి మొదలగువారు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలి : ఏఐకేఎస్



నవతెలంగాణ-ధర్మసాగర్

కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని ఏఐకేఎస్ జిల్లా కోశాధికారి బొల్లం సాంబరాజు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ రైతు సంఘాలు, ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకురాలు ఆరూరి భాగ్య ఆధ్వర్యంలో ఛలో ఢిల్లి గోడపత్రికను ఆవిష్క రించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగా ణ రైతు సంఘం ఏఐకేఎస్ జిల్లా కోశాధికారి బొల్లం సాంబరాజు ముఖ్య అతి థిగా హాజరై గోడప త్రికను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం రైతులను, కార్మికులను దెబ్బతీసే విధానాలను అవలంబిస్తుందని వ్యవసాయ రంగాన్ని ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధమైందని అన్నారు, మూడు నల్లచట్టాలను తీసుకు వచ్చి వ్యవసాయ రంగాన్ని కుబేరుల చేతిలో పెట్టిందని విమర్శించారు.

ప్రభుత్వ సంస్థలైన సీసీఐ, కో-ఆపరేటివ్ వ్యవస్థలను వారికి కట్టబెట్టేందుకు ఎదురు చూస్తుం దని మండిపడ్డారు. రైతులు, కార్మికులు వారి హక్కు లను కాపాడుకోవడానికి చలో ఢిల్లీ కి పిలుపునిచ్చా యన్నారు. కేంద్రప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాలుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ విధానాన్ని ఆపాలన్నారు.ఇటీవల కురిసిన వడగళ్ల వర్షంతో పంట నష్టపోయిన ప్రతిరైతుకు, కౌలు రైతులను ఎటువంటి నిబంధనలు లేకుండా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు పండించిన పంటలకు పెట్టుబడి పెట్టిన దానికంటే అదనంగా 50 శాతం మద్దతు ధర ఇచ్చి ఆదుకోవాలని తెలిపారు. వీటికి చట్టభద్రత కల్పించి,పేద మధ్యతరగతి రైతులను ఆదుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఒకేసారి రుణమాఫీ చేయాలన్నారు.తెలంగాణలో రుణమాఫీ కాకపోవడంతో బ్యాంకులు రైతులను ఇబ్బంది పెడుతున్నాయని తెలిపారు. 57 ఏళ్ళ నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ చెల్లించి ఆదుకోవాలని కోరారు. రైతులు వ్యవసాయ కార్మికులు కూలీలు వారి సమస్యలపై గల్లీ నుండి ఢిల్లీదాకా పోరాడి హక్కులను సాధించుకుంటామన్నారు.ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమానికి రైతులు,కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరహరి,బిక్షపతి, అనిత, స్వరూప, కుమార్, గట్టయ్య, అరుణ, కోమల పాల్గొన్నారు.

మొక్కలు బ్రతికే విధంగా చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కమలాపూర్

ప్రతి గ్రామంలో 85 శాతం మొక్కలు బ్రతికే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో పల్లవి అన్నారు. మంగళవారం మండలంలోని భీంపెల్లి గ్రామపంచాయతీ నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 85శాతం మొక్కలు బ్రతికే విధంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి గ్రామములో తప్పనిసరిగా నర్సరీలో ఉన్న ప్రతి బ్యాగులో విత్తనాలు గానీ, నారు లేదా కటింగ్ పెట్టాలని, ప్రతి నర్సరీ యందు ఆ నర్సరీలో పెంచబడుతున్న మొక్కల వివరాలను ఒక ఫ్లెక్సీ రూపంలో గ్రామ ప్రజలకు అర్థమయ్యే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు.నర్సరీలో పెంచుతున్న మొక్కలకు తగినట్టుగా గ్రామములో మొక్కలు నాటుట కు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని, సూచించారు.

ప్రతి నర్సరీ యందు తప్పనిసరిగా మునగా, టేకుమా, పపాయ తో పాటు3 రకాల పండ్ల మొక్కలు, మూడు రకాల పూల మొక్కలు పెంచాలని, వేసవి దష్ట్యా ప్రతిరోజూ ఉదయం ఎనిమిది గంటల లోపు సాయంత్రం నాలుగు గంటల తర్వాత విధిగా నర్సరీ లోని ప్రతి మొక్కలకు నీరు అందించాలని, అనివార్య కారణాలవల్ల మొక్కలు చనిపోతే వెంటనే పెట్టడానికి ప్రైమరీ బెడ్స్ లలో విత్తనాలు వేసి నారు సిద్ధం చేసుకోవాలని, గ్రామంలో వివిధ ప్రాంతాలలో నాటిన మొక్కలకు వారానికి రెండుసార్లు నీరు పట్టించాలని, అన్నారు. ఆదేశాలు పాటించిన అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి జాన్సీ, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డుల్లో కరపత్రాల పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ



రైతులు తమ పంట సరుకులు మార్కెట్ కు అమ్మకానికి తీసుకువచ్చే క్రమంలో సరుకు బస్తాల బరువు 29 కిలోలకు తగ్గకుండా 49 కిలోలకు మించకుండాఉండాలని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ దిడ్డి భాగ్యలక్ష్మి అన్నారు. బస్తాలబరువు విషయంలో రైతులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన కరపత్రాలను మంగళవారం మార్కెట్ యార్డులలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్ రెడ్డి, ఉన్నత శ్రేణి కార్యదర్శి బి.వి రాహుల్ లతో కలిసి చైర్ పర్సన్ భాగ్యలక్ష్మి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్తాల బరువు విషయంలో రైతులకు తెలిసే విధంగా ఫ్లెక్సీల ఏర్పాటుతోపాటు టీవీ, కరపత్రాల ద్వారా రైతులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వ్యవసాయ అధికారులకు, మండల స్థాయి ఏఈఓ ల ద్వారా కరపత్రాలను గ్రామస్థాయిలో పంపిణీ చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో గ్రేడ్ 2 కార్యదర్శిలు తోటచందర్‌రావు, ఎండి బియబానిలు పాల్గొన్నారు.

జాటోతు శ్రీనివాస్ నాయక్‌కు మాతృ వియోగం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని దేవిలాల్ తండా కు చెందిన కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ తల్లి దానమ్మ మంగళవారం అనారోగ్యంతో మతి చెందగా ఎం ఎస్ పి వర్ధన్నపేట ఇన్చార్జ్ మాసాని గోపాల్, మండల ఇన్చార్జి జిల్లా ధర్మయ్య, సిపిఎం మండల కార్యదర్శి మాదాసి యాకూబ్ తదితరులు శ్రీనివాస్ నాయక్ ను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి వెంట ఆయా పార్టీల నాయకులు ఉన్నారు.

గీత కార్మికుడికి పరామర్శ

నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రానికి చెందిన గౌడిశాల కుమార్ గౌడ్ శుక్రవారం తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో కాలుజారి కిందపడి తీవ్ర గాయాలు పాలయ్యాడు. విషయం తెలుసుకున్న గౌపా హన్మకొండ జిల్లా అధ్యక్షుడు చిర్ర రాజు గౌడ్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గోపాజిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, గోపా జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీపతి గోపి, గోడిశాల వినయ్ కుమార్ గౌడ్, గోడిశాల నరేష్ గౌడ్, గౌడిశాల విక్రం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గోవిందపూర్ గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్‌పార్టీ నాయకుడు, వార్డు సభ్యుడు ఊధరి మహేష్ తల్లికళావతి అనారోగ్యంతో బాధపడుతూ మరణించింది. బాధిత కుటుంబాన్ని బుధవారం వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్రజ్యోతి సందర్శించి ఆమె భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమె వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, నాయకులు కిష్టయ్య శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ముందు : ఎమ్మెల్యే నరేందర్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు ను అభివద్ధి లో కనీవినీ ఎరుగని రీతిలో దూసుకుపోతున్నదని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు.సోమవారం బల్దియా పరిధి 13వ డివిజన్ లో రూ. 2.96 కోట్ల అభివద్ధి పనులకు తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకు స్థాపన చేసిన అంతరం ఆయన మాట్లాడారు. ఈ మాజీ జెడ్పీచైర్మన్ సమ్మారావు, కార్పొరేటర్ సురేష్ జోషిలు పాల్గొన్నారు.

ప్రజాస్వామిక పరిరక్షణ దీక్ష ఎంఎస్పీ మద్దతు

నవతెలంగాణ-నర్సంపేట

మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాస్వామిక పరిరక్షణ దీక్షకు మహాజన సోషలిస్ట్ పార్టీ సంఘీభావం ప్రకటించింది. దీక్షను ఉద్దేశించి మహాజన సోషలిస్టు పార్టీ నియోజకవర్గం ఇంచార్జి కళ్ళపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ రాహుల్ గాంధీపై పార్లమెంట్‌సభ్యుడిగా అనర్హత వేటు వేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ నేతత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాహుల్‌గాంధీపై వేటు వేయడం దేశంలోనే చీకటి రోజుగా పరిగణిస్తున్నామన్నారు. ఈ సంఘీభావం ప్రకటించిన ఉద్యమ ప్రతినిధులు తడుగుల విజయ్ మాదిగ మహాజన్ సోషలిస్ట్ పార్టీ కోకన్వీనర్ బాకీ సుధాకర్, డీబీఆర్పీఎస్ ఉమ్మడి జిల్లాల ఇన్చార్జి వరంగల్ జిల్లా కొండపల్లి లావణ్య, మహాజన మహిళా సమైక్య జిల్లా కన్వీనర్ దుద్దుల కవిత , డీబీఆర్పీఎస్ మహిళ అధ్యక్షురాలు వరంగల్ జిల్లా గుంపులమాల, నర్సంపేట పట్టణ అధ్యక్షురాలు వేల్పుగొండ రాజు, సుధాకర్ దామెర, కుమ్మరి కుంట్ల శ్రీకాంత్, మాతంగిబాబు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బీమా చెక్కు పంపిణీ

నవతెలంగాణ-కాజీపేట



పార్టీ కార్యకర్తల కుటుంబానికి బీఆర్‌ఎస్ పార్టీ అండగా ఉంటుందని వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు ఆరూరి రమేష్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 45వ డివిజన్ తరాలపల్లి గ్రామానికి చెందిన రాముల రవి ప్రమాదవశాత్తు ఇటీవల మరణించాగ బీఆర్ఎస్ పార్టీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైన రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును ఎమ్మెల్యే అరూరి రమేష్ బాధిత కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి పరామర్శించే కుటుంబ సభ్యులైన రాముల రేణుక కి చెక్కు అందజేశారు.అనంతరంఅదే గ్రామానికి చెందిన పేరాల విశ్వనాథ్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన రూ.20వేల చెక్కును ఎమ్మెల్యే లబ్ది దారునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వరరావు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

నవతెలంగాణ-నెక్కొండరూరల్



నెక్కొండ మండలం అప్పల్‌రావుపేట చెరువు కట్టపై మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మత్యువాత పడ్డాడు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం నెక్కొండకు చెందిన చొప్పరి అశోక్ (28) గత మూడు నెలల నుంచి అమ్మమ్మ ఊరైన అప్పల్‌రావుపేటలో తనతల్లితో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం పక్కింటి వ్యక్తి ద్విచక్ర వాహనాన్ని తీసుకొని చేపల కోసం అంటూ అప్పల్‌రావుపేట చెరువు కట్ట వెళ్తున్నాడు. గుర్తుతెలియని వాహనం అశోక్‌ని ఢీకొట్టడంతో బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అందరిలో సహాయ దక్పథం ఉండాలి



నవతెలంగాణ-చెన్నారావుపేట

సమాజంలో సాటి మనిషికి సహాయం చే యాలని దక్పథం ప్రతి ఒ క్కరిలో కలిగి ఉండాలని ఆదర్శ యూత్ సేవా సం ఘం సభ్యులు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తిమ్మ రాయని పహడ్ గ్రామంలో ఇటీవ ల అనారోగ్యంతో మర ణించిన దూసరి శౌరయ్య కుటుంబ సభ్యులకు రూ. 5వేలు ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదర్శ యూత్ సేవా సంఘమును నిరుపేదలకు సహాయం చేయాలని సంకల్పంతో ఏర్పాటు చేసుకున్నామన్నారు.





బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరికలు

నవతెలంగాణ-చిన్నగూడూరు

మండలంలోని తుమ్మల చెరువు తండా బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు మండల పార్టీ అధ్యక్షులు గూగులోత్ బిక్కు నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం డోర్నకల్ నియోజకవర్గ బాధ్యులు మాలోతు నెహ్రూ నాయక్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. బొడ శ్రీను, దేవేందర్, కిరణ్, భూక్యా వీరన్న, అజ్మీరా మోతిలాల్, గుగులోతూ గోపకు పార్టీ కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నెహ్రూ నాయక్ మాట్లాడుతు రానున్న ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ శ్రేణులు గెలుపు కోసం సైనికుల కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కృష్ణ, కోటి తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన పంటల పరిశీలన

నవ తెలంగాణ-బయ్యారం

మండలంలోని కాచనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గ్రామాలు కిష్టాపురం, మోట్లగూడెం, మూల పోసారం, రామన్నపేట గ్రామాలలో ఇటీవల కురిసిన అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు మంగళవారం సందర్శించి రైతులకు నష్టపరిహారం అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముడిగ వజ్రయ్య, ఉప సర్పంచ్ పాండురాజు, మండల బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి సోషల్ వారియర్స్ పర్శక రాజు, అధికారి ఏఈఓ అఖిల్, రైతులు ఇరుప శేఖర్, ఇరప పొట్టయ్య, భూక్య రమేష్, పంతులు, నాగరాజు, శీను, కొట్టం వెంకటయ్య, తాటి రాములు, తాటి బాలకృష్ణ, తాటి పాపారావు, బిముడు, వెప పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

అవినీతి ఆరోపణలతో స్కూల్ అసిస్టెంట్ సస్పెన్షన్

నవతెలంగాణ-సుబేదారి

మిడ్డే మీల్స్ అవినీతి ఆరోపణలతో స్కూల్ అసిస్టెంట్ ను సస్పెన్షన్ చేసినట్లు డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం హనుమకొండ జిల్లా హనుమకొండ మండలం జూలైవాడప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోషల్ సబ్జెక్టు స్కూల్ అసిస్టెంట్ టీచర్ ఇ.సువర్ణ రత్నస్కూల్ మిడ్‌డేమీల్స్ రికార్డులు తప్పుగా మెయింటైన్ చేయడం, రెండు వేర్వేరు స్థలాలలో మిడ్డే మీల్స్ బియ్యాన్ని ఉంచడంతో పాటు 10క్వింటాల 50కిలోల బియ్యం రికార్డులతో పోల్చితే ఎక్కువగా ఉండటంతో ప్రాథమిక విచారణ జరిపి ఆమెను హనుమకొండ డీఈవో అబ్దుల్ హై సస్పెన్షన్ చేశారు. డిసిప్లినరీ కమిటీ పూర్తిగా ఎన్క్వైరి చేసే వరకు డీఈవో పెర్మిషన్ లేకుండా జిల్లా హెడ్ క్వార్టర్స్ దాటి వెళ్లరాదని ఉత్తర్వులు జారీచేశారు.

సూర్యనాయక్ తండాలో కార్డెన్‌సెర్చ్

పది వాహనాలు స్వాధీనం, ముగ్గురిపై కేసు నమోదు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని సూర్యనాయక్‌తండా, గంగిరేణిగూడెం గ్రామాలలో మంగళవారం పరకాల రూరల్ సీఐ బి. శ్రీనివాసరావు, పరకాల ఎక్సైజ్ సీఐ కె. జగన్నాథరావు ఆధ్వర్యంలో రెండు గ్రామాల్లో కార్డెన్‌సెర్చ్ నిర్వహించారు. గుడుంబా సావరాలపై దాడులు చేయగా 30 లీటర్ల నాటు సారా లభ్యం కాగా స్వాధీనం చేసుకొని సీజ్ చేసి, అజ్మీరా రామ్ సింగ్, రాధ, భూక్య శంకర్ లపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ కే.జగన్నాథరావు తెలిపారు. దాడులలో 450 లీటర్ల బెల్లం పానకం లభ్యం కాగా అక్కడే ధ్వంసం చేశారు. వాహన పత్రాలు లేని పది ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. వాహన డాక్యుమెంట్స్ వెరిఫై చేసిన తర్వాత వాహన యజమానులపై తగిన చర్య తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రభుత్వ నిషేధిత నాటుసారా తయారు చేసిన, విక్రయించిన పీడీయాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ దా డులలో శాయంపేట, పరకాల,దామెర, ఆత్మకూరు ఎస్సైలు ఇమ్మడి వీరభద్ర రావు, ప్రశాంత్, రాజేందర్, ప్రసాద్, ఎక్సైజ్ ఎస్ ఐ ఎన్. పద్మ, పరకాల సబ్ డివిజన్ పోలీసులు పాల్గొన్నారు.

చేతి ఉంగరం పోయిందని డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్య

నవతెలంగాణ-దంతాలపల్లి

తన చేతి ఉంగరం పోయిందని భయపడి సూసైడ్ నోటు రాసి ఓ డిగ్రీ విద్యార్థి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. వివరాలు కెళ్తే దంతాలపల్లి మండలంలోని గున్నపల్లి గ్రామానికి చెందిన జానకి రాములు తన కూతురు హేమలత రెడ్డి 19 హనుమకొండ జిల్లాలోని సిటీ డిగ్రీ కాలేజీలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతుంది. ఉగాది పండగకు తన గ్రామానికి వచ్చింది ఇంటి వద్ద ఉంటూ తన చేతికి ఉన్న నాలుగు గ్రాముల బంగారు ఉంగరం పోయిందని భయపడి సూసైడ్ లెటర్ రాసి మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఫ్యాన్ కి ఉరి వేసుకొని చనిపోయింది. మతురాలి తండ్రి జానకి రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

చికిత్స పొందుతూ బాలికమృతి

నవతెలంగాణ-పెద్దవంగర

మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండలం పరిధిలోని రామచంద్రు తండాలో విషాదం చోటుచేసుకుంది. సీలింగ్ ఫ్యాన్ ఊడిపడి పదేళ్ల బాలిక మతి చెందింది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన జాటోత్ యాకులు- లలిత దంపతులకు కుమార్తె శ్రావణి (10), ఒక కుమారుడు ఉన్నారు. శ్రావణి తొర్రూర్ లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో 3వ తరగతి చదువుతుంది. రోజు మాదిరిగానే ఆదివారం రాత్రి నిద్రిస్తున్న సమయంలో ఒక్కసారిగా సీలింగ్ ఫ్యాన్ చిన్నారి తల మీద పడింది. దీంతో బాలిక తలకు బలమైన గాయం కావడంతో అపస్మారక స్థితికి వెళ్లింది. వెంటనే గమనించిన తల్లిదండ్రులు తొర్రూర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మంకు తరలించగా, చికిత్స పొందుతూ బాలిక మంగళవారం మతి చెందింది. దీంతో తండాలో విషాద ఛాయల అలుముకున్నాయి. సీలింగ్ ఫ్యాన్ పాప ప్రాణాలు తీయడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

ఇసుక తరలిస్తున్న లారీ స్వాధీనం

నవతెలంగాణ-పెద్దవంగర

అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. సోమవారం రాత్రి వడ్డెకొత్తపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా, యాదాద్రి భువనగిరి జిల్లా, అడ్డగూడూరు మండలం కేవుల తండాకు చెందిన భూక్య రాములు తిరుమలగిరి నుండి వడ్డెకొత్తపల్లికి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పోలీసులకు పట్టుబడ్డారు. కేసు నమోదు చేసుకుని, లారీని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

నల్లబెల్లం, నాటుసారా స్వాధీనం

నవతెలంగాణ-గూడూరు

1500 కిలోల నల్ల బెల్లం, 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని అశోక్ లేలాండ్ వాహనం చేసే ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు గూడూరు ఎక్సైజ్ సీఐ ఎస్ బిక్షపతి తెలిపారు మంగళవారం వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు ,మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ బి కిరణ్ ఆదేశాల మేరకు కేసముద్రం మండలం భవానిగడ్డ తండా లో నాటుసారాయి కేంద్రాలపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు ఈ దాడుల్లో ఒక అశోక్ లెలాండ్ గూడ్స్ వాహనం లో నల్లబెల్లము, నాటు సారాయి తరలిస్తుండగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు 30 బస్తాల నల్లబెల్లము మూడు బస్తాల పట్టిక సుమారు 30 లీటర్ల నాటు సారాయి స్వాధీనం చేసుకుని సుమారు 400 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు తెలిపారు ఈ దాడులలో అశోక్ లెలండ్ వాహనం ను స్వాధీనం చేసుకొని భవనిగడ్డ తండాకు చెందిన భూక్యా సురేష్, ఇంటికన్నే గ్రామానికి చెందిన కొర్ర భద్రమ్మ అశోక్ లెలండ్ డ్రైవర్ పీట్ల రాజు లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు . ఈ దాడులలో గూడూరు ఎక్సైజ్ ఎస్సై జయశ్రీ, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుళ్ల సుధాకర్, వెంకన్న, నరేష్ లు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక చొరవ చూపాలి

జిల్లా కలెక్టర్ కే శశాంక



నవతెలంగాణ-తొర్రూరు

ఆరోగ్య మహిళతో స్త్రీల అనారోగ్య సమస్యలు పరిష్కరించడంలో వైద్యాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, శాంపుల్స్, రిఫరెల్స్ పెంచాలని జిల్లా కలెక్టర్ కె శశాంక అన్నారు. మంగళవారం తొర్రూర్ పి.హెచ్.సి లో ఆరోగ్య మహిళ ప్రత్యేక శిబిరాన్ని అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి దర్శించారు. పిహెచ్‌సి ఆవరణలో ఏర్పాటు చేసిన, వివరాల నమోదు, ఆన్లైన్ నమోదు, ఆయుష్, స్త్రీ, పురుషుల ప్రత్యేక ఓపి గదులను పరిశీలించారు. అన్ని విధాలుగా పేషెంట్స్ కు ఆరోగ్య సమస్యలపై పరీక్షలు విధిగా నిర్వహించాలని, శాంపిల్స్ స్వేకరించి, రోగులను గుర్తించాలని తగ్గట్టుగా రిఫర్ చేయాలని, మెడికల్ ఆఫీసర్లు వారంలోగా సంబంధిత వైద్యాధికారులకు రిఫర్ చేయాలని, పేషంట్స్ వెళ్లేట్లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, పూర్తి డేటాను ప్రింటు విధంగా ఆన్లైన్ సైట్ లో నమోదు చేయాలని, రిఫరల్, శాంపుల్స్ చేయడం పెరిగేటట్లు చూడాలని పలు అంశాల పట్ల అవగాహన పెంచుకోవాలని సూచన, సలహాలు, ఆరోగ్య మహిళా రికార్డు పుస్తకాన్ని పరిశీలించారు.ప్రభుత్వ ధవాఖానలపై ప్రజలకు నమ్మకాన్ని కలిగించే విధంగా వైద్య సేవలు అందించాలని, ఉదయం9 గంటల నుండి1వరకు ఓపి చూడాలని, వైద్యాధికారులు అందుబాటులో ఉండాలని, ఆరోగ్య మహిళ కార్యక్రమం పై మరింత అవగాహన కల్పించాలని, తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం పై మహిళలకు అవగాహన కల్పిస్తూ, రాష్ట్రస్థాయిలోనే తొరూర్ పిహెచ్సి ఉండేట్లు వైద్యాధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కలెక్టర్ శశాంక తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ రమాదేవి, డిప్యూటీ డిఎం హెచ్ ఓ జి. మురళీధర్, ఆర్డిఓ ఎల్ రమేష్, మెడికల్ ఆఫీసర్ నీరజ్, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ నిరంజని, మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్, తహసిల్దార్ నాగేంద్ర ప్రసాద్, మెడికల్ ఆఫీసర్లు, నర్సులు ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికి మార్కులతోపాటు మార్పు అవసరం : ఎర్రబెల్లి



నవతెలంగాణ-తొర్రూరు

ప్రతి విద్యార్థికి మార్కులతో పాటు మార్పు కూడా అవసరమని, విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థుల పబ్లిక్ పరీక్షల ప్రత్యేక అధ్యయన శిబిరం ముగింపు, పాదపూజ కార్యక్రమానికి జిల్లా పాలన అధికారులతో కలిసి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎర్రబెల్లి మాట్లాడారు. చదువు జీవితాల్లో వెలుగులు నింపే జ్ఞాననేత్రమని, తల్లిదండ్రులు పిల్లల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని, లక్ష్యం పట్టుదల భావనతో ఎదుగుదలకు తగు ప్రోత్సాహం అందించాలని మంత్రి అన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అన్ని సకల సౌకర్యాలు, మౌలిక వసతులతో మనఊరు-మనబడి కార్యక్రమానికి 7 వేల కోట్లుతో దఫలవారీగా ప్రభుత్వ పాఠశాలలను అప్గ్రేడ్ చేస్తున్నామని, కమిటీలో నేను సభ్యుని గా ఉన్నందుకు గర్వపడుతున్నానని, పాఠశాలకు వెళ్లి వచ్చిన విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రేమ మమకారాలతో చెప్పిన పాఠ్యాంశాలను అడగాలని, నేడు చెప్పిన పాఠాలను తల్లిదండ్రులు అడుగుతారనే భావన, మా కోసమే మా తల్లిదండ్రులు ఎన్ని ఆశలతో ఉన్నారనేది పిల్లల్లో కల్పించాలని, సెల్ఫోన్, టీవీ మాధ్యమాలకు పిల్లలను దూరంగా ఉంచాలని, వ్యక్తిగత మేధస్సును పెంపొందించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని, ప్రైవేటుకు దీటుగా విద్యాభ్యాసం జరుగుతుందని 50 రోజులు నిర్వహించిన, వందేమాతరం ఫౌండేషన్ 18 సంవత్సరాల ఆకాంక్షను 10/10 మార్కులు సాధించి పేరుప్రతిష్టలను, తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి మీరు బహుమతిగా అందించాలని మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు ఆకాంక్షించారు.

రెండు తెలుగు రాష్ట్రాల్లో, దేశ విదేశాల్లో వందేమాతరం ఫౌండేషన్ సేవలు విద్యారంగంలో ఖ్యాతిని సంతరించుకున్నాయని, 18 సంవత్సరాలకు పైగా ఇలాంటి ప్రత్యేక శిక్షణ శిబిరాలతో ఎంతోమంది జీవితాల్లో రవీందర్ రావు వెలుగులు నింపిన వారని, జీవితంపిల్లలకు, విద్యార్థులకు అంకితమిచ్చిన వ్యక్తి అని, భాగస్వామిని అవుదామని వచ్చాడని మంత్రి వందేమాతరం విద్యారంగంలో అందించే సేవలను కొనియాడారు.ప్రతి విద్యార్థి జీవితంలో మార్కులు కొలమానం కాదని, మార్పు అవసరమని, పిల్లలు ఎప్పుడూ చెడ్డవాళ్ళు కారని పరిస్థితులు, వారిపై ప్రభావం చూపుతాయని 400మంది ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు 50 రోజులపాటు విలువలతో కలిగిన విద్యను అందించడంతో పాటు, కార్పోరేట్‌స్థాయి విద్యార్థులకు దీటుగా శిబిరం ద్వారా మేల్కువలు నేర్పించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఒక్క శిబిరానికి 25 నుండి 30 లక్షల ఖర్చు వస్తుందని తెలిపారు. అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, పిల్లలు బాగా చదువుకోవాలని, నితిన్ భవనంలో ప్రత్యేకంగా బాలికలకు 10 లక్షల రూపాయలతో డార్మెంటరీ ఏర్పాటు చేయనైనదని, పూర్తి నిర్మాణ పనులకు 20 లక్షలు కేటాయిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం

జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షల్లో 10/10 జిపి మార్కుల దిశగా, ప్రశాంతమైన మనసుతో పరీక్షలు రాయాలని, మానవ విలువలతో జీవితం కొనసాగించుటకు చదువు ఉపయోగపడాలని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు భవిష్యత్తులో మార్గదర్శనం చేసే స్థాయికి ఎదగాలని, వందేమాతరం ఫౌండేషన్ 18 సంవత్సరాల కృషిని మీ ఫలితాల్లో చూపించాలని, సుమారు 6500 జిల్లాల కు చెందిన 10వ తరగతి విద్యార్థులు చదువుతున్నట్లు, పేరెంట్స్ కు పిల్లలపై ప్రధాన నమ్మకం ఉండాలని కలెక్టర్ శశాంక అన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అభిలాష అభినవ్, ట్రైనీ కలెక్టర్ పింకేష్ కుమార్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రేవలేషన్ చైర్మన్ లక్ష్మారెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్, డి ఈ ఓ రామారావు, ఆర్డిఓ ఎల్ రమేష్, తహసిల్దార్ నాగేంద్ర ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెరుగుతున్న జనాభా కనుగుణంగా అభివృద్ధి చేపట్టాలి

2023- 24 వార్షిక బడ్జెట్ ఏకగ్రీవ ఆమోదం

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-తొర్రూరు

మున్సిపాలిటీలలో పెరుగుతున్న జనాభా కనుగుణంగా అభివృద్ధి చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళవారం తొర్రూరు మున్సిపాలిటీ 2023-24 వార్షిక బడ్జెట్ సమావేశం మున్సిపల్ చైర్మన్ మంగళ పెళ్లి రామచంద్రయ్య ఆధ్వర్యంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ అధ్యక్షతన కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. 11 కోట్ల 11 లక్షల నుండి మున్సిపల్ వార్షిక బడ్జెట్ 37 కోట్లకు చేరుకోవటం గర్వకారణంగా ఉందన్నారు. పెరుగుతున్న జనాభా కనుగుణంగా అభివద్ధి కూడా అదే రీతిలో చేపట్టాలన్నారు. వసతులు కల్పిస్తూ సేవలు మరింత పెంచుతూ పన్నుల వసూళ్లు చేపట్టాలన్నారు. తొర్రూరులో పట్టణం గుండా వెళ్లే జాతీయ రహదారి మాత్రమే విస్తరణకు నోచుకుందని మున్సిపల్ పరిధిలో ప్రత్యామ్నాయ రోడ్ల విస్తరణకు చర్యలు తీసుకోవాలన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ వరంగల్ కు సూర్యాపేటకు మధ్యలో ఉండటం త్వరితగతిన అభివద్ధి చెందే అవకాశం ఉందన్నారు. భవిష్యత్తు తరాలకు ఇబ్బందులు ఏర్పడకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి ప్రణాళికలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం ఏడు కోట్ల ఖర్చుతో ఉన్న మున్సిపాలిటీ 15 నుంచి 16 కోట్ల వరకు ఖర్చు చేయగలిగితేనే భవిష్యత్తులో మరిన్ని నిధులు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. త్రాగునీరు ప్రధాన సమస్యగా ఉంటుందని గతంలో వేసిన పైపులైను మార్చవలసి ఉంటుందని అమత టు లో నిధులు ఉన్నందున ట్యాంకు సామర్థ్యం పెంచుకుంటూ పైపులైన్లు నిర్మించుకోవాలన్నారు. పట్టణంలో వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ప్రారంభించడం జరిగిందని 50 షాపులకు పైగా ఉన్న మార్కెట్ కేవలం 10 షాపులకే పరిమితం కారాదని వీలైనంతవరకు మార్కెట్ను ఎక్కువగా వినియోగించుకుని అధిక ఆదాయంకు కృషి చేయాలన్నారు. వైకుంఠధామాలన్నీ పూర్తి చేయడం జరిగిందని, ధోబి ఘాటులు మంజూరు చేసుకున్నామని తెలియజేస్తూ మేకలు, గొర్రెలు వంటి మాంసం విక్రయాల కొరకు వధశాల ఏర్పాటుకు పట్టణానికి దూరంగా షెడ్స్ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. వెలికట్ట గ్రామం తొర్రూరు మున్సిపాలిటీలో ఒక భాగంగా ఉందని ఆదాయం పెంచుకునే మార్గాలు అన్వేషించాలన్నారు.

ఈ బడ్జెట్ సమావేశములో శిక్షణ కలెక్టర్ పింకేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారి రంజిత్ కుమార్, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కౌన్సిలర్లు భూసాని రాము, తూనం రోజా ప్రభుదాస్, తూర్పాటి సంగీత రవి, పేర్ల యమునా జంపా, ధరావత్ సునీత జై సింగ్, నరుకుటి గజానంద్, చాకిలేలా అలివేణి నాగరాజు, దొంగరి రేవతి శంకర్, కర్నే నాగజ్యోతి నాగరాజు, గుగులోతు శంకర్, కొలుపుల శంకర్, బిజ్జాల మాధవి అనిల్, కో ఆప్షన్ సభ్యులు గుండాల ఏకాంత నరసయ్య, మహమ్మద్ జలీల్, కుర్ర కవిత శ్రీనివాస్, జలకం శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ కిసాన్ సంఘర్షణ ర్యాలీని జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా కమిటీ నాయకులు సమ్మెట రాజమౌళి



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రంలో సిఐటియు రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం మండల సదస్సు రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా నాయ కులు సమ్మెట రాజమౌళి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు .కార్మిక హక్కులు కార్మిక చట్టాల రక్షణ. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు. విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసవరణ. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకానికి బడ్జెట్ కేటాయింపులు. పని దినాలు 200రోజులకు పెంచి. కనీస వేతనం 600 గా నిర్ణయించాలని పండించే అన్ని ఉత్పత్తులకు కనీస మద్దతు ధర నిర్ణయించి కొనుగోలు గ్యారెంటీ చేయాలని 60ఏళ్లకు పైబడిన వారందరికీ పెన్షన్ అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థలను కాపా డాలని ప్రజాపంపిణీ వ్యవస్థను విస్తరింప చేయాలనే డిమాండ్స్‌తో జరిగే మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గోడిషాలవెంకన్న. సిఐటియు నాయకులు ఆవుల వెంకన్న. రైతు సంఘం నాయకులు నీరుటి జలంధర్. సుంకరి వెంకన్న, మహమ్మద్‌పాషా, పూతర బోయిన ఉప్పలయ్య. పేశెట్టి ఉప్పలయ్య పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి

సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్

నవతెలంగాణ-తొర్రూరు



ఏప్రిల్ 5 చలో ఢిల్లీ కిసా న్ సంఘర్ష ర్యాలీని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. మంగళ వారం తొర్రూర్ కార్యాలయంలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం, మండల సదస్సు, రైతు సంఘం మండల అధ్యక్షులు సోమిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా నాయకులు బొల్లం అశోక్ పాల్గొని మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం గత తొమ్మిదేళ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను, రైతు కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక హక్కులు, కార్మిక చట్టాల రక్షణ, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు, విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసవరణ, కొనుగోలు గ్యారెంటీ చేయాలని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింప చేయాలనే డిమాండ్స్ తో జరిగే మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీని జయప్రదం చేయాలని అశోక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ జమ్మల శ్రీను,రైతు సంఘం మండల కార్యదర్శి కొత్త వెంకట్రెడ్డి, సాయి మల్లు, తాళ్ల వెంకటేశ్వర్లు, వీరబోయిన మల్లయ్య, సాంబయ్య, తిమ్మిడి రవి తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా లాలు

నవతెలంగాణ-తొర్రూరు

తొరూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు మంగళవారం స్థానికంగా జరిగాయి. అధ్యక్షులుగా బానోత్ లాలు, ప్రధాన కార్యదర్శిగా దరావత్ నగేష్, ట్రేసరర్‌గా రామకృష్ణ , ఉపాధ్యక్షునిగా అశోక్, జాయింట్ సెక్రటరీ గా బిక్షపతి స్పోర్ట్స్, కల్చరల్ సెక్రటరీ గా పల్లవి కార్యవర్గ సభ్యులు గా విజయ ఎన్నికైనట్లు ఎలక్షన్ అధికారి ప్రవీణ్ రాజు, ఎలక్షన్ సహాయ అధికారి రఘురాం రెడ్డి లు ప్రకటించారు. తమ ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపిన నూతన అధ్యక్షులు మరియు కార్యవర్గం, న్యాయవాదుల విలువలు కాపాడుతూ, తమ సంక్షేమం కొరకు ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తామని అధ్యక్షులు లాలు హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం కరోనా సమయంలో న్యాయవాదులను తెలంగాణ ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుందని, 100కోట్లు ఇచ్చి న్యాయవాదులపట్ల తనకు ఉన్న గౌరవాన్ని చాటుకుంది అన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

పాల్గొన్న జెడ్పీ చైర్మన్ బిందు నాయక్

నవతెలంగాణ-బయ్యారం

మండల అభివృద్ధి పనులలో భాగంగా పలు రోడ్లను మంజూరు చేసినందుకు సీఎం కేసీఆర్, మంత్రి సత్యవతి రాథోడ్ చిత్రపటాలకు మంగళ వారం బీఆర్ఎస్ మండల నాయకుల ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జడ్పీ చైర్మన్ బిందు నాయక్ మాట్లాడుతూ మండలంలో ఐటిడిఎ నిధులతో బాల్య తండా క్రాస్ రోడ్ నుండి బాలాజీపేట వరకు బిటీ రోడ్, బయ్యారం మండల పరిషత్ కార్యాలయం నుండి జగ్గుతండ వయ లింగమంతుల టెంపుల్ వరకు బిటీ రోడ్, లక్ష్మి నరసింహ పురం - అనంతారం మధ్య హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, గొల్లగూడెం నుండి అనంతారం వరకు బిటీ రోడ్, మొట్ల తిమ్మాపురం వట్టే వాగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, వెంకట్రాంపురం నుండి జగ్నా తండా వరకు బిటీ రోడ్ నిర్మాణాలకు మొత్తం 11.16 కిలో మీటర్లుకు రూ. 15.25 కోట్ల తో మంజూరు చేసినందుకు కతజ్ఞతలు తెలియజేస్తూ సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసిలు తిరుమల శైలజ, తమ్మిశెట్టి కుమారి, మొట్లతిమ్మాపురం సర్పంచ్ బిజ్జ స్వరూప, నర్సాతండ సర్పంచ్ గుగులోత్ రాజు, బయ్యారం ఉప సర్పంచ్ వీరబోయిన కవిత - సంపత్, వెంకట్రాంపురం ఉపసర్పంచ్ పెండ్యాల సుధాకర్, జగ్గుతండ ఉప సర్పంచ్ గుంజ వీరస్వామి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బత్తిని రాంమూర్తి గౌడ్, జరుపుల శ్రీనివాస్, తమ్మిశెట్టి వెంకటపతి, మిక్కా, రాకేష్, ధరావత్ నాగు, పాల్గొన్నారు.

బీజేపీని రాజకీయ సమాధి చేయక తప్పదు

ఎంఎస్‌పీ హనుమకొండ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్‌మాదిగ

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎస్సీల వర్గీకరణ చెయ్యకుండా మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ పార్టీని రాజకీయ సమాధి చేయక తప్పదని మహాజన సోషలిస్టు పార్టీ హనుమకొండ జిల్లా కన్వీనర్ గంగారపు శ్రీనివాస్ బీజేపీ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంఎస్‌పీ జిల్లా నాయకుడు రాజరపు భిక్షపతిమాదిగ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. మాటాడుతూ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో గత 28 ఏండ్లుగా జరుగుతున్న మాదిగల పోరాటాన్ని గుర్తించిన దేశంలోని అన్ని రాష్ట్రాలు న్యాయమైన వర్గీకరణ చెయ్యాలని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపినా కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వర్గీకరణ చెయ్యకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బొక్క సాంబరాజు, ఎంఎస్‌పీ మండల అధ్యక్షులు రేణుకుంట్ల దుర్గాప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు అంబల సమ్మయ్య, మండల అధికార ప్రతినిధి నగిల్లా భిక్షపతి, బోడ సాంబయ్య, చిలుక రాజు, టౌన్ అధ్యక్షులు, రామంచ ప్రభాకర్, కిషన్, గిన్నారపు వినయ్, సదానందం, కుమార్, శంకర్, రమేష్ పాల్గొన్నారు.

నా భూమి ఇప్పించి న్యాయం చేయాలి

నవతెలంగాణ-ధర్మసాగర్

నా భూమిని నాకు ఇప్పించి నాకు న్యాయం చేయండని కొట్టే విశ్వనాథం ప్రభుత్వాన్ని ప్రజాప్రతినిధులను అధికారులను కోరారు.మండల కేంద్రానికి చెందిన కొట్టె విశ్వనాథం ప్రింట్ మీడియా అసోసియేషన్ లో మంగళవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. మండల కేంద్రంలో నాకు ఉండబడిన వ్యవసాయభూమిని మా తండ్రి కొట్టే బెన్ని1959 సంవత్సరంలో కొనుగోలు చేశారని తెలిపారు. ధర్మసాగర్ గ్రామ శివారులో సర్వేనెం. 80/సీ/1 మరియు సర్వేనెం. 80/బి/2 మొత్తం ఎ.2.20 గుంటల భూమి 2018లో ప్రభుత్వ పట్టా పాస్ బుక్ ఇచ్చారని తెలిపారు. ఇట్టి భూమిని నాదంటూ ఎలాంటి ఆధారం లేకుండా గంగారపు పౌలు, గంగారపు అరుణ్, గంగారపు యోహాన్, గంగారపు అంతోని, కొట్టె రవిందర్ (జాషువ), కొట్టి గణేష్,ఇనంపెల్లి సంజీవయ్య,కొట్టి సురేష్,కొట్టె సుధాకర్, వీరందరు నాభూమిని ఆక్రమించుటకు ప్రయత్నిస్తూ, దౌర్జన్యాలకు పాల్పడుతూ హత్యాయత్నం చేయడానికి పూనుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పైవారి అందరితో నాకు నా కుటుంబానికి ప్రాణ భయం ఉందని వీరందరి నుంచి నాకు రక్షణ కల్పించాలని ప్రభుత్వానికి ఈ పత్రిక సమావేశం సాక్షిగా చెప్పారు. వీరందరి పై స్థానిక పోలీస్ స్టేషన్ లో వారిపై ఫిర్యాదు చేసిన నాకు ఎలాంటి న్యాయం జరుగలేదని ఆరోపించారు. కోర్టు నుండి నా భూమికి ఇంజక్షన్ ఆర్డర్, సంబంధిత పత్రాలను పోలీస్ స్టేషన్లో ఇచ్చినప్పటికీ ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో నా భూమిని సాగుచేస్తుంటే సదర్ వ్యక్తులు నన్ను అడ్డుకొని అత్యాయత్నానికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరిపై ప్రభుత్వ ఉన్నత అధికారులు చొరువతీసుకుని, చట్టరీత్యా చర్యలు తీసుకొని, నాకు న్యాయం చేయాలని పత్రిక ద్వారా తన గోడు వెల్లడించారు.

అన్న ఇంటికి కన్నం వేసిన తమ్ముడు

నవతెలంగాణ-చెన్నారావుపేట

స్వయాన అన్న ఇంటికి కన్న వేసినా తమ్ముడిని ఇరువై నాలుగు గంటల్లోపు చెన్నారావుపేట పోలీసులు అరెస్ట్ చేసి నిందితుడి నుండి 75 గ్రాముల బంగారు ఆభరణాలు ఒక్కక లక్ష 40 వేల రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు, ఈస్ట్ జోన్ డిసిపి పి కర్ణాకర్ మంగళవారం తెలిపారు. అనంతరం ఆయన వివరాలు వెల్లడించారు. మండల పరిధిలోని కోనాపురం గ్రామానికి చెందిన మండల రవి (45) తండ్రి లచ్చయ్య రోజువారి కూలిగా పని చేస్తూ వచ్చిన డబ్బులతో మద్యం సేవిస్తూ జల్సా లకు అలవాటు పడడంతో నిందితుడికి అప్పు లు అధికంగా కావడంతో ఇటీవల కొద్ది రోజుల క్రితం ఇదే గ్రామంలో నిందితుడి అన్నయ్య మండల సుధాకర్ కుమారుడి వివాహ వేడుకలు నిర్వహించబడ్డాయి. నిందితుడు గత కొద్ది రోజులుగా ఎలాంటి పనులు చేయకుండా కేవలం మద్యం సేవిస్తూ కాలం గడుపుతుండంతో పాటు నిందితుడికి అప్పుగా ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాల్సిందిగా ఒత్తిళ్ళు అధికం కావడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు నిందితుడు. ఇటీవల తన అన్న కుమారుడి వివాహం జరగడంతో తన ఇంటిలో ఎక్కువ డబ్బుతో పాటు, బంగారు ఆభరణాలు అధికంగా అనుకున్నాడు. తన అన్న ఇంటిలో నిందితుడు చోరీ చేసేందుకు సిద్ధపడ్డాడు. ఇందుకోసం అదును కోసం వేచియుండి, ఆదివారం రోజు మధ్యాహ్నం నిందితుడి అన్న కుటుంబ సభ్యులందరు దేవాలయానికి వెళ్ళడాన్ని నిందితుడి గమనించాడు. ఇదే అదునుగా భావించిన నిందితుడు అన్న ఇంటి ఎడమవైపు ద్వారం తలుపులు తోలిగించి ఇంటిలో బీరువా తాళాలు పగుల గొట్టి బీరువాలోని బంగారం, డబ్బును చోరీ చేసాడు.

నిన్న కుటుంబ సభ్యులు ,బంధువులు గమనించి తలుపులు తోలిగించి వుండడంతో పాటు బీరువా తెరిచి వుండటంతో ఇంటిలో దొంగలు పడ్డారని బాధితుడు సుధాకర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, నెక్కోండ ఇన్సెస్పెక్టర్ హతీరాం, చెన్నరవుపేట ఎస్సై తోట మహేందర్ విచారణ చేపట్టారు. విచారణ ఫిర్యాదు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఫిర్యాదుదారుని తమ్ముడిపై పోలీసులకు అనుమానం కలగడంతో పోలీసులకు అందుబాటులో వున్న టెక్నాలజీని వినియోగించుకోని అన్న ఇంటిలో తమ్ముడే చోరీకి పాల్పడినట్లుగా పోలీసులు నిర్ధారించుకోని, నిందితుడిపై నిఘా పెట్టిన పోలీసులు ఈ రోజు నిందితుడు చోరీ సొత్తు నుండి కొంత డబ్బు ను తీసుకోనేందుకు ఇంటికి వచ్చినట్లుగా పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు వెళ్ళి నిందితుడి అరెస్ట్ చేసిన చోరీ చేసిన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన నెక్కోండ సర్కిల్ ఇన్స్పెక్టర్ హతీరాం, చెన్నారావుపేట ఎస్.ఐ తోట మహేందర్, కానిస్టేబుల్ కత్తి సురేష్ తో పాటు ఇతర చెన్నారావుపేట్ పోలీస్ సిబ్బందిని ,ఈస్ట్ జోన్ డిసిపి ,నర్సంపేట ఏసిపి అభినందించారు.

డాక్టర్స్ కాలనీలో పిల్లల దొంగ కలకలం

కాగితాలు వేసుకొనే పిచ్చిదాని వేషంలో బాబును దొంగిలించే ప్రయత్నం

4 ఏళ్ల బాలుడి సంచిలో తీసుకు పోతుండగా పట్టుకున్న కాలనీవాసులు

నవతెలంగాణ-మట్టెవాడ





వరంగల్ నగరంలో పిల్లల దొంగ మంగళవారం రాత్రి కలకలం సష్టించింది. పిల్లలను తల్లిదండ్రులు ఒంటరిగా విడిచిపెట్టాలంటేనే భయపడే పరిస్థితి తయారయ్యింది. వరంగల్ జిల్లా డాక్టర్స్ కాలనీ టు లో నాలుగు సంవత్సరాల బిట్టు అనే బాబు వల్ల ఇంట్టి గేటు లో నుండి బయటికి రాగా చిత్తు కాగితాలు వేరుకునే వేషం లో చూడడానికి పిచ్చిదానిలా కనిపిస్తున్న 55 సంవత్సరాల మహిళ బాబును పట్టుకొని చీకట్లోకి తీసుకువెళ్లి కాళ్లు చేతులు కట్టి నోట్లో గుడ్డలు కుక్కి చిత్తు కాగితాలు వేరుకునే సంచిలో వేసుకొని పారిపోయే ప్రయత్నం చేసింది. సంచిలో బంధించబడి ఉన్న బాబు అటు ఇటు పెనుగులాడడంతో సంచి బయట కదలికలు కనిపించాయి. బయట నుండి కదలికలను గమనించిన అక్కడే ఉన్న స్థానిక కాలనీవాసులు ఆమెను పట్టుకొని గట్టిగా నిలదీసి చిత్తు కాగితాల సంచి విప్పి చూడగా బంధించబడి ఉన్న బాబు కనిపించాడు. దీంతో కాలినివాసులు ఆమెని అక్కడే బంధించి మట్టేవాడ పోలీసులకు సమాచారం అందించారు. ఈ సంఘటన నగరంలో కలకలం రేగింది. తల్లిదండ్రులు పిల్లల పట్ల ఎంతో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది.

అభివద్ధి సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ 9 సంవత్సరాల కాలంలో చేపట్టిన అభివద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే శంకర్ నాయక్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవా నిర్వహించిన మహబూబాబాద్ మండల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడార ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి అన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక బీఆర్ ఎస్ కార్యకర్త సైనికునిలా కృషి చేయాలి కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ నాయకత్వంలో 9 ఏండ్ల కాలంలో చేపట్టిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తద్వారా రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ప్రియాంక, మండల అధ్యక్షులు తెల్ల శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్, సర్పంచ్ లు, ఎంపిటిసిలు ఉన్నారు.

ఆడబిడ్డలకు అండగా కేసీఆర్


ఆర్థిక భారంతో కూడుకున్న ఆడబిడ్డల పెళ్లిలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకం అమలు చేస్తున్నాడని ఎమ్మెల్యే శంకర్ నాయక్ అన్నారు మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని 218 మంది లబ్దిదారులకు చెక్కులను ఎమ్మెల్యే శంకర్ నాయక్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.రామ్మోహన్ రెడ్డి , వైస్ చైర్మన్ ఎం.డి.ఫారీద్, జెడ్పిటిసి ప్రియాంక, భారాస నాయకులు ఉన్నారు.



సీతారాముల కాంస్య విగ్రహాల బహుకరణ

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధి అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన నాగబండి ఉమ నరసింహరాములు ఏటా నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహణ కోసం రూ.80వేల విలువ గల సీతరామలక్ష్మణ, ఆంజనేయస్వామి కాంస్య విగ్రహాలను గ్రామ హనుమన్ దేవాలయంలో మంగళవారం ప్రతిష్టించారు. సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విగ్రహ దాతలను అభినందించారు. అంజన్న, సుధాకర్,యాదగిరి,రమేష్, పంతులు రామయ్య అయ్యగారు పాల్గొన్నారు..



పాఠశాలకు ప్లేట్లు బహూకరణ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని విసునూరు గ్రామానికి చెందిన ఏనుగు యాదమ్మ జ్ఞాపకార్థం మంగళవారం ఏనుగు యాదగిరి ఆధ్వర్యంలో ఆమె కుమారులు ఏనుగు అశోక్, ఏనుగు సోమయ్య సుమారు రూ.4 వేలు విలువచేసే ప్లేట్లను విద్యార్థులకు బహుకరించారు. విద్యార్థులు దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని దాతలు ఆకాంక్షించారు. ప్రధానోపాధ్యాయులు పెనుగొండ సోమన్న, ఉపాధ్యాయులు కె. మాధురి ,డి. కవిత,టి. హేమలత యల్ రాజేంద్రప్రసాద్, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పొలాస సోమయ్య అశోక్, సోమయ్య లు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంపై అవగాహన

నవతెలంగాణ-తరిగొప్పుల

లోడి సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో మానోస్ యునిదాస్ సహకారంతో లోడి సంస్థ డైరెక్టర్ విజయపాల్ రెడ్డి ఆదేశాను సారం మండల కేంద్రంతో పాటు మన్సింగ్ తండా, పలు తండాల్లో సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం పై మంగళవారం రైతులకు అవగాహన కల్పించారు. బాల శౌరి పాలొని వారితో కలిసి మాట్లాడారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే సేంద్రియ పంటలు పండించాలన్నారు. రసానిక మందులు లేకుండా వర్మి కంపోస్ట్, గొర్రె, పశువులు, కోడి పెంటను వాడాలన్నారు. కొడం సత్య నారాయణ, కనుకం రవీందర్, బిచ్చు, తిరుమల,రమేష్ పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా, ప్రింటర్ బహూకరణ

నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని ముత్తారం ఉన్నత పాఠశాలకు మార్గం ప్రేమలత ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఫౌండేషన్ బాధ్యులు బీరువాతో పాటు ప్రింటర్ ను బహుకరించారు. మార్గం ప్రేమలత ఫౌండేషన్ బాధ్యులు మార్గం ప్రభాకర్ మాట్లాడుతూ ముత్తారం ఉన్నత పాఠశాలను దత్తత తీసుకున్నామని తెలిపారు.పాఠశాలకు 50,000 ఫిక్స్ డిపాజిట్ చేశామని 15 వేల విలువగల ప్రింటర్ తో పాటు రూ.30 వేల విలువచేసే బీరువా బహూకరించామని అన్నారు. సంజీవరెడ్డి, గజ్జి రాజు, పాఠశాల ప్రధానోపా ధ్యాయునితో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీ రామకష్ణ సేవా ట్రస్ట్ చేయూత

నవతెలంగాణ- ములుగు

ములుగు మండలంలోని రాయినిగూడెం గ్రామంలోని తవిటి సాంబయ్య (26), సర్వాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జగ్గన్నగూడెం గ్రామానికి చెందిన మెస్సి లక్ష్మయ్య(40) అనే నిరుపేద కుటుంబాలకు మంగళవారం స్థానిక సర్పంచులు పీడబోయిన స్వామి,దబ్బకట్ల జయమ్మ రవిల అధ్యక్షతన, కేజీకేఎస్ ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మంగపేట మండలంకు చెందిన శ్రీరామ కష్ణ సేవా ట్రస్ట్ వారు ఒక్క కుటుంబానికి 50 కేజీల బియ్యం, రూ.2వేలు, మరో కుటుంబానికి రూ.4000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీరామకష్ణ సేవ ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగ రమేష్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు తమ ట్రస్ట్ అండగా ఉంటుందన్నారు. కేజీబీఎస్ ములుగు జిల్లా కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్,రాయిని గూడెం సర్పంచ్ పిడబోయిన స్వామి,జగ్గన గూడెం సర్పంచ్ దబ్బకట్ల జయమ్మ రవి మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం ప్రశంసనీయమని అన్నారు. ట్రస్ట్ సభ్యులు,బాడిశ నవీన్, బాడిశ ఆదినారాయణ,ఇందారపు రమేష్,బోడ ప్రవీణ్,కర్రీ వెంకట్(డీజే), తుమ్మల సమ్మయ్య గౌడ్, గౌరబోయిన మోహన్ రావు,మునిగెల మహేష్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

లోక కళ్యాణార్థం హెూమం

నవతెలంగాణ-మంగపేట

లోక కళ్యాణార్థం రాష్ట్రంలోని వివిధ మండలాల్లో పాదయాత్రలు చేస్తూ శ్రీరామ హెూమాలు నిర్వహిస్తూ మంగళవారం మండలంలోని బెస్తగూడెం గ్రామంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయంలో గ్రామస్తులతో కలిసి 300వ హెూమం నిర్వహించినట్లు శ్రీరామాంజనేయ ఉపాసకుడు గాదెపాక రాములు తెలిపారు. 2021 ఆగష్టు 13 మొదటి హెూమాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా అజంనగర్ లో ప్రారంభించి నాటి నుండి వివిద మండలాలు గ్రామాలు తిరుగుతూ నేటికి 3 వందలవ హెూమాన్ని పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ నెల 30న భద్రాచలంలో జరిగే సీతారాముల కళ్యాణంలో పాల్గొని అనంతరం పాదయాత్ర నిర్వహిస్తామన్నారు.



విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ

నవతెలంగాణ - నర్మెట్ట

సేవాలాల్ సేన నాయకుల ఆధ్వర్యంలో మచ్చు పహాడ్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు ధరావత్ రమేష్ సహకారంతో పరీక్ష ప్యాడ్లు, ఇతర వస్తువులను మంగళవారం అందజేశారు. కష్టపడి చదివి మంచి మార్కులు సంపాదించాలని విద్యలో రాణించి ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. 10/10 జీపీఎ సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మండల కమిటీ సేవాలాల్ సేన ఆధ్వర్యంలో ప్రోత్సాహాలు అందిస్తామని తెలిపారు. మల్కపేట గ్రామ సేవాలాల్ సేన అధ్యక్షుడు భానోత్ సురేష్ నాయక్. నర్మెట్ట మండల కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు తేజావత్ మోహన్. మల్కపేట గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బానోత్ రమేష్ మల్కపేట గ్రామ యూత్ అధ్యక్షుడ సుమన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్కేశ్వరం సర్పంచ్‌కు అభినందనలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని ఎల్కేశ్వరం గ్రామపంచాయతీ సర్పంచ్ ఇమ్మడిశెట్టి మల్లక్క.. ఎంపీపీ రాణి బాయ్, ఎంపీడీవో రవీంద్రనాథ్ చేతుల మీదుగా దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారం అందుకున్నారు. మంగళవారం ఉపసర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు కలిసి సర్పంచ్‌ను అభినందించారు.

వేటగాళ్ల చేతిలో గాయపడిన జింక.. కాపాడిన అటవీశాఖ అధికారులు

- వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు
- వైల్డ్ లైఫ్ రేంజర్ చౌకత్ అలీ

నవతెలంగాణ -తాడ్వాయి

వేసవి కాలం కావడంతో దాహార్తి కోసం అటవులలోని గూడాల వైపుగా వస్తున్న వన్యప్రాణులను వేటగాళ్లు బాణాలతో వేటాడుతున్నారు. అలా ఓ జింక పిల్ల పై ఓ వేటగాడు వేసిన బాణం వేటుకు గాయపడింది. విధి నిర్వహణలో ఉన్న అటవీశాఖ అధికారుల కంటబడడంతో అటవీ శాఖ కార్యాలయంలో వైద్యం అందించి వరంగల్ జూ పార్కు తరలించారు. వివరాల్లోకి వెళితే, ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం అటవీ ప్రాంతంలో దాహార్తికి సంచరిస్తున్న జింకపై వేటగాడు వేసిన బాణంకు గాయపడిన జింకపిల్ల



ప్రాణాలు కాపాడుకోవడానికి పరిగెత్తి పడిపోయింది. విధి నిర్వహణలో ఉన్న తాడ్వాయి వన్యప్రాణి విభాగం అటవీశాఖ అధికారి చౌకత అలీ, సెక్షన్ అధికారులు లింగం, వాయి కుమార్, బీట్ అధికారులు రవి, సుభాష్, వాచర్లు మంగులాల్ లక్ష్మయ్య అనే అటవీశాఖ అధికారుల కంటపడడంతో గాయాలతో ఉన్న జింక పిల్లను కార్యాలయానికి తీసుకువచ్చి వైద్యం అందించి జూ పార్కు తరలించారు. వన్యప్రాణులను వేటాడితే కఠిన చర్యలు తప్పవని తాడ్వాయి వన్యప్రాణి విభాగం అటవీశాఖ అధికారి హెచ్చరించారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- వృకాస జిల్లా కార్యదర్శి వెంకట్రాజం

నవతెలంగాణ -జనగామ

కేంద్రబ బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రైతు కార్మిక సంఘాల జాతీయ కమిటీల పిలుపు నేపథ్యంలో ఏప్రిల్ 5వ తేదీన ఢిల్లీలోనీ రామ్ లీలా మైదానంలోజరిగే నిరసన కార్యక్రమంలో లక్షలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని వృకాస జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం పిలుపునిచ్చారు. మంగళవారం జనగామ జిల్లా కేంద్రంలో చలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించి వెంకట్రాజం మాట్లాడారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు తను చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా నిలబెట్టు కోలేకపోయిందని అన్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలని ప్రైవేటీకరణ పేరుతో లక్షలాది ఉద్యోగాలను ఊడగొట్టారని, నల్లధనం వెలికితీత పేరుతో నోట్లను రద్దు చేసిన బిజెపి ప్రభుత్వం అంతకంటే పెద్ద నోట్లను ముద్రించి అవినీతికి పెద్ద ఎత్తున తెర లేపిందన్నారు. అనేక దశాబ్దాల పాటు గ్రామీణ పేదలు పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చడంలో భాగంగా ఏటా బడ్జెట్లో నిధుల్ని తగ్గిస్తున్నదని



అన్నారు. పెట్రోలు, డీజిల్ ధరలను విపరీతంగా పెంచడంతో నిత్యావసర వస్తువుల ధరలు పెరగడానికి కారణమైందని అన్నారు. కార్మిక వర్గం సాధించుకున్న అనేక హక్కుల్ని కాలరాసే విధంగా పార్లమెంటులో చట్టాలు చేసిందని అన్నారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే విధంగా మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి అబాసు పాలయిందని విమర్శించారు. అన్ని రంగాల్లో విఫలమైన బీజేపీ ప్రభుత్వం వైఫల్యాలను తప్పిపుచ్చుకోవడానికి కులమత బేదాలు సృష్టిస్తోందన్నారు. ఈ ప్రభుత్వానికి నిలదీయడం కోసం ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమం జయప్రదం చేయాలన్నారు. సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్, చిరంజీవి, సురేష్ ,రవి, యాకయ్య, పుల్ల రాజేశ్వరి, మునికొండ రేణుక, పిడుగు సరిత, సుజాత, ఉప్పలయ్య, దయాకరు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సిరిధాన్యాలపై అవగాహన సదస్సు

నవతెలంగాణ-తరిగొప్పుల

మండల పరిధిలోని పోతరం, అక్కరాజుపల్లి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్షం సందర్భంగా సిరి ధాన్యాలపై బాలింతలకు, కిషోర బాలికలకు, గ్రామస్తులకు పౌష్టిక ఆహారంపై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. సర్పంచ్ అమీర్ శెట్టి వీరేందర్, ఏసిడిపిఓ విక్టోరియా పాల్గొని మాట్లారు. ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం, తీసుకోవాలని అన్నారు. అంగన్వాడీ వర్కర్స్ రమ, రజిత, అనిత, సుజాత, ఆయాలు రేణుక, రజిత పాల్గొన్నారు.

లింగాల గణపురం : చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ హంసమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాలలో పోషక్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అంగన్వాడి కేంద్రాలు అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియం చేసుకోవాలన్నారు. అంగన్వాడి టీచర్లు సావిత్రి ఇందిరా విజయలక్ష్మి రాణి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : చిరుధాన్యాలతోనే బీపీ షుగర్ లాంటి వ్యాధులు రావని సిడిపిఓ రమాదేవి అన్నారు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఆరోగ్యకరమైన పదార్థాలను ప్రతి ఒక్కరు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంగన్వాడీ టీచర్లు కవిత, జ్యోతి, వనజ, బాలమణి,రజని,విజయలక్ష్మి, కౌసల్య, లక్ష్మి ,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాజుపేటలో బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం

- ఆత్మీయ సమ్మేళనం విజయవంతంపై చర్చ

నవతెలంగాణ-మంగపేట

బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకుల సమావేశం మంగళవారం రాజుపేటలో పార్టీ సీనియర్ నాయకుడు యడ్లపెల్లి నర్సింహారావు రైస్ మిల్లులో జరిగింది. సమావేశానికి అధ్యక్షత వహించిన మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ మాట్లాడారు. ఏప్రిల్ 3న మండలంలోని రాజుపేటలో జరిగే పార్టీ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్సీ ఆత్మీయ సమ్మేళన జిల్లా ఇంచార్జి అరికెల నర్సిరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్, నియోజకవర్గం ఇంచార్జ్ కుసుమ జగదీష్ హాజరు కానున్నట్లు తెలిపారు. పార్టీ మండల ఇంచార్జ్ తుమ్మ మల్లారెడ్డి, జిల్లా రైతుబంధు



సభ్యులు పచ్చా శేషగిరిరావు, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం, నాయకులుయడ్లపల్లి నర్సింహారావు, పోలిన హరిబాబు, చిట్టీమల్ల సమ్మయ్య, కర్రీ శ్యాంబాబు, మలికంఠి శంకర్, లొడంగి లింగయ్య, చల్లగురుగుల తిరుపతి, అయూబ్, రాయసాహెబ్ , రాజమల్ల సుకుమార్, నర్సన్న, గుమ్మల వీరస్వామి, మైనార్టీ మండల అధ్యక్షులు అఫ్జల్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు తోలెం నర్సింహారావు, మండల సోషల్ మీడియా ఇంచార్జ గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం రద్దు కుట్ర పూరితమే

- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు, ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అంటేనే మోడీకి భయమని, కుట్రపూరితంగానే లోక్‌సభ సభ్యత్వం రద్దు చేశారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర ధ్వజమెత్తారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తున్నదనే భయంతో మోడీ వణికిపోతున్నారడని, కుట్రపూరితంగానే రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయించారని ఆరోపించారు. ఇటీవల రాహుల్ చేపట్టిన జోడో యాత్రతో బీజేపీ పునాదులు కదిలిపోతున్నాయని, దేశమంతా కాంగ్రెస్ వైపు చూస్తోందని అన్నారు. పార్లమెంట్‌లో రాహుల్‌గాంధీని నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక, అసమర్థ ప్రభుత్వ పాలనపై, వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక మోడీ అడ్డదారులు తొక్కుతున్నారని అన్నారు. ఇష్టా రాజ్యంగా నిత్యావసర వస్తువుల ధరలు పెంచి, ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాజీ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిలీప్ రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు అధ్యక్షురాలు విజయ మేరీ, రఘునాథపల్లి ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, స నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, మండల అధ్యక్షులు శిరీష్ రెడ్డి, మండల నాయకులు మార్క శ్రీనివాస్, మండలం మహిళా అధ్యక్షురాలు చింత జ్యోత్స్న , కిసాన్ సెల్ అధ్యక్షులు సింగపురం వెంకన్న, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక



వసంత్, మండల ప్రధాన కార్యదర్శి సింగపురం నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి : కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, దేశ మనుగడను అపహాస్యం చేస్తుం దని టిపిసిసి సభ్యులు డాక్టర్ లాకావత్ లక్ష్మీనారా యణనాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పార్లమెంటులో ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ అధ్యక్షతన నల్ల బ్యాడ్జీలు ధరించి నియోజకవర్గస్థాయిలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడారు. బిజెపి ప్రభుత్వాన్ని దేశం నుండి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. రాహుల్ గాంధీకి మద్దతుగా బీఆర్ఎస్ ఎంపీలు ఎందుకు రాజీనామా చేయడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సంస్కృతి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చక్రాల రఘు, పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, రాయపర్తి, పెద్దవంగర, తొర్రూరు మండలాల అధ్యక్షులు గిరాగాని కుమారస్వామి, పెద్ది కష్ణమూర్తి, ధరావత్ సురేష్ నాయక్, మాచర్ల ప్రభాకర్, జక్కుల రామిరెడ్డి, ముద్దసాని సురేష్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత ఒకరిపై కేసు

నవతెలంగాణ-చిట్యాల

అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని ఒకరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కృష్ణప్రసాద్ తెలిపారు. మంగళవారం మండలంలోని దూత్‌పల్లి గ్రామంలో పోలీస్ సిబ్బందితో వాహన తనిఖీ చేపట్టారు. ఓడితల నుంచి ఇసుకలోడు ట్రాక్టరు వెళుతున్న క్రమంలో ట్రాక్టర్‌ను ఆపి తనిఖీ చేశారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని తెలియడంతో ట్రాక్టర్లు స్వాధీన పరుచుకున్నారు. అందుకు తండాకు చెందిన ఓనరు కం డ్రైవర్ హట్కారు రాజేష్‌గా గుర్తించి అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. వాహన తనిఖీలో ఏఎస్సై ఈశ్వరయ్య, కానిస్టేబుల్ సిద్ధార్థ, లాల్ సింగ్ పాల్గొన్నారు

సత్యమేవ జయతే సంకల్ప సత్యాగ్రహ దీక్ష

నవతెలంగాణ-బచ్చన్నపేట

రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసినందుకు నిరసనగా మాజీ టిపిసిసి అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు బచ్చన్నపేట టౌన్ ప్రెసిడెంట్ కోడూరి మహాత్మా చారి జనగామ జిల్లా కేంద్రంలో సత్యమేవ జయతే సంకల్ప సత్యాగ్రహ దీక్షలో పాల్గొన్నారు. జనగామ చౌరస్తాలో రాహుల్ గాంధీని ఎంపీ పదవి నుంచి రద్దు చేయడాన్ని నిరసిస్తూ సత్యాగ్రహ దీక్ష కార్యక్రమం చేపట్టారు. స్టేట్ కిసాన్ కో ఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్ బిసి సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి శ్రీనివాస్, నియోజక వర్గ కిసాన్ కో ఆర్డినేటర్ శ్రీ జంగిటి నరేష్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేణు వందన, మహిళ పట్టణ అధ్యక్షురాలు మండల సెక్రెటరీ బందారం రాజు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విరాళం అందజేత

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని లింగంపల్లి గ్రామంలో 30న జరగబోతున్న శ్రీరామనవమి ఉత్సవాలను పురస్కరించుకొని నూతనంగా కొనుగోలు చేసిన సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాల కోసం రూ.11,111 బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బీరప్ప అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానిగా నరేంద్రుడి పాలనలో దేవాలయాలకు నూతన వైభవం సంతరించుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సోమిరెడ్డి, కందెన భిక్షపతి, అధ్యక్షులు మహేశ్ లక్ష్మీనర్సయ్య, కనకయ్య బాలకిషన్ ఉమేష్, మధు, గణేష్ ఆలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వహించొద్దు : సర్పంచ్ దివ్య

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించద్దని సర్పంచ్ దివ్య అరవింద్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కేసి రెడ్డి పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించి ఆమె మాట్లాడారు. గ్రామ ప్రజలతో పాటు సమీప గ్రామాల ప్రజలు ఈ వైద్య శిబిరానికి వచ్చి పరీక్షలు నిర్వహించుకున్నారన్నారు. అవసరం ఉన్నవారికి మందులను ఉచితంగా పంపిణీ చేశారని తెలిపారు. 356 మంది అవుట్ పేషెంట్లుగాను,64 మంది ఇన్ పేషెంట్లుగాను నమోదయ్యారని తెలిపారు. వారందరికీ ఉచిత పరీక్షలు చేశారన్నారు. వైద్యులు ప్రేమ్ రాజ్,సంయుక్త, భావన,మార్కెటింగ్ మేనేజర్ మంచినీళ్ల లక్ష్మణ్, ప్రకాష్, కనకయ్య,ఉప సర్పంచ్ నీల మధు, పంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కాపర్తి హరిప్రసాద్, కారోబార్ శ్రీనివాస్, నాయకులు గాలి తిరుపతి, కష్ణ తదితరులు పాల్గొన్నారు.

సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా పరామర్శ

నవతెలంగాణ - ములుగు

మతురాలి కుటుంబాన్ని ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ మంగళవారం పరామర్శించారు. వెంకటాపూర్ మాజీ ఉపసర్పంచ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు భాషబోయిన పోశాలు(నిరంజన్) తల్లి లక్ష్మి ఇటీవలే వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా మంగళవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వంటగది నిర్మాణానికి విరాళాలు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్రస్వామి దేవాలయంలోని వంటగది నిర్మాణానికి మంగళవారం విరాళాలు అందించారు. మండల కేంద్రానికి చెందిన పింగిలి సూరమ్మ రమేష్ చందర్ రెడ్డి. పదివేల 16 రూపాయలు, బొద్దుల వెంకట్ రాజం దంపతులు పదివేల 16 రూపాయలు, గోరంట్ల లక్ష్మీకాంతమ్మ జ్ఞాపకార్థం ఆమె భర్త రాజయ్య రూ.5016 ఆలయ కమిటీకి చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్‌కు అందజేశారు

రోడ్డుపై గోతులు పూడ్చిన సర్పంచ్

నవతెలంగాణ -మహాముత్తారం

రోడ్డుపై గుంతలతో ప్రయాణికులకు ప్రమాదాలు జరగకుండా మొరం పోయించి సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ ఔదార్యం చాటుకున్నారు. నిత్యం ములుగు పల్లి నుండి అంకుషాపూర్ , కాటారం వెళ్లడానికి ఆర్ అండ్ బి రోడ్డు భారీ వర్షాలతో గుంత లు పడి వాహనాల రాకపోకలకు ప్రమాద కరంగా మారింది. మంగళవారం ములుగుపల్లి గ్రామ అభివృద్ధి ప్రధాత సర్పంచ్ దూలం మల్లయ్యగౌడ్ జేసిబీతో మొరం పోయించి గుంతలు పూడ్చివేయించారు. వెంగల్‌రావు పాల్గొన్నారు.

ఈనెల 31న 'జిల్లాస్థాయి సమావేశం'

నవతెలంగాణ- ములుగు

జాతీయ మానవ హక్కుల కమిటీ ఎన్హెచ్ఆర్సి ములుగు జిల్లా స్థాయి సమావేశం, పూర్తి స్థాయిలో జిల్లా కమిటీతో పాటు అన్ని మండల కమిటీల నియామకాలను ఈనెల 31న జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో నిర్వహిస్తున్నామని ఎన్హెచ్ఆర్సి జిల్లా అధ్యక్షులు పాల్తియా రాజశేఖర్ నాయక్ తెలిపారు. ములుగు జిల్లా ఎన్నికల ఇంచార్జిలు రాష్ట్ర నాయకులు రాజు, పోలోజు రామ్మూర్తి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా కన్వీనర్ లక్కాకుల రమేష్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి రాష్ట్ర, ఉమ్మడి జిల్లా నాయకులు హాజరు అవుతున్నారని తెలిపారు. జిల్లాలోని ఎన్హెచ్ఆర్సి ప్రతినిధులు,సామాజిక కార్యకర్తలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని రాజశేఖర్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్యాల మనోహర్, శనిగరపు ప్రవీణ్, హాట్యనాయక్, రోహిత్, శివ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ప్రకటనలు మానుకోవాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-దేవరుప్పుల



సీపీఐ(ఎం) నుంచి బీఆర్ఎస్‌లో మండలం నుంచి చేరినట్లు తప్పుడు ప్రకటనలు మానుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సింగారపు రమేష్ అన్నారు. మంగళవారం మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం పయ్యావుల బిక్షపతి అధ్యక్షతని నిర్వహించారు. రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మండలంలోని నిర్మాల గ్రామంలో సిపిఐ(ఎం) పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారని ప్రకటించడం సిగ్గుచేటని అన్నారు మీరు పెట్టే ప్రలోభాలకు ఎవరు ఆశపడరని, దేశంలో మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న పార్టీ సిపిఐ(ఎం) అన్నారు. పోరాటాలకు పుర్టిగడ్డైన ఈ ప్రాంతంలో నమ్మిన ఆశయం కోసం అమరుల వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లేది సిపిఐ(ఎం) అన్నారు. దేశంలో మతోన్మాద బిజెపి ఆర్ఎస్ఎస్ శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్న సిపిఐ(ఎం) నాయకులు బిఆర్ఎస్ లో చేరారని చెప్పడం వారి చేతగాని తనానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా ఇలాంటి ప్రకటనలు మానుకోకుంటే భవిష్యత్తులో తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదిరెడ్డి, మాధవరెడ్డి,అయోధ్య, ఇంటి వెంకట్ రెడ్డి,గడ్డం యాదగిరి, గొడిశాల రాములు,ఉప్పలయ్య, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

నీతిమాలిన రాజకీయాలు చేస్తున్న మంత్రి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గం లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేస్తున్న నీతిమాలిన రాజకీయాలు మానుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో గల రైతంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి (చిట్యాల) ఐలమ్మ స్మారక భవనంలో మండల స్థాయి పార్టీ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం లోని దేవరుప్పల మండలం నిర్మాల గ్రామంలో పార్టీ కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరినారని వార్తలు ప్రకటించడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ లో చేరిన వారిలో సిపిఎం కార్యకర్తలు ఎవరూ లేరని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రకటనలు మానుకోకుంటే తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల నాయకులు సోమ సత్యం, నాయకులు మాసంపల్లి నాగయ్య, సోమ అశోక్ బాబు, ముస్కు ఇంద్రారెడ్డి, సంపత్, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరు యాత్ర విజయవంతం చేయాలి : సీపీఐ

నవతెలంగాణ-భూపాలపల్లి

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విభజన హామీల అమలుకై, వరంగల్ ఉమ్మడి జిల్లా సమగ్ర అభివద్ధి ధ్యేయంగా నేడు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగే ప్రజా పోరు యాత్రను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ పిలుపునిచ్చారు. మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని రావి నారాయణరెడ్డి భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివృద్ధి సాధనకై తెలంగాణ విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ హామీల అమలుకై ప్రజా పోరు యాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, ప్రజాపోరు యాత్ర కన్వీనర్ తక్కలపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 200 మంది పాదయాత్ర బృందంతో నేడు 29న భూపాలపల్లి జిల్లా కేంద్రంకు చేరుకుంటుందని తెలిపారు. రాష్ట్ర విభజన హామీలు బయ్యారంలో ఉక్కు పరిశ్రమను, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయం, సింగరేణి ని ప్రవేటీకరణ, ప్రభుత్వ భూముల్లో పేదలు వేసుకున్న ఇండ్ల స్థలాలకు,పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అనేక అంశాలు, ఉమ్మడి జిల్లా సమస్యలపై ఈనెల 25వ తేదీన ప్రజా పోరుయాత్ర బయ్యారం లో ప్రారంభమైందని, నేడు భూపాలపల్లి జిల్లాలో పాదయాత్ర ఉంటుందని తెలిపారు. భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్లో ప్రజా పోరు యాత్ర బహిరంగ సభ ఉంటుందన్నారు. యాత్రకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని.సాంబశివరావు, ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శులు, 200 మంది పోరుయాత్ర బృందం పాల్గొంటున్నారని తెలిపారు. ఈ యాత్రను సింగరేణి కార్మికులు, నిరుద్యోగులు, రైతులు, విద్యార్థులు, పార్టీ నాయకులు, ప్రజా సంఘాల, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్ , సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు కొరిమి సుగుణ, క్యాతారాజ్ సతీష్, కుడుదుల వెంకటేష్, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నేరెళ్ల జోసెఫ్, వేముల శ్రీకాంత్ పాల్గొన్నారు.

నిరుపేద ప్రజలకు వరం 'కంటివెలుగు'

నవతెలంగాణ-మహాదేవపూర్

నిరుపేద ప్రజలకు వరం కంటివెలుగు కార్యక్రమం అని బీఆర్ఎస్ పలిమెల మండల అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి అన్నారు. మంగళవారం పలిమెల మండలంలో కంటివెలుగు కార్యక్రమంలో ఆయన పాల్గొని పరీక్షలు చేయించుకున్న అనంతరం మీడియాతో మాట్లాడారు. సుదూర ప్రాంతాలకు వెళ్లి వేలకు వేలు ఖర్చు చేసుకుని అప్పుల పాలవ్వకుండా మండలంలో నిర్వహించే ఉచిత కంటివెలుగు కేంద్రాలలో కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు.

ఈనెల 31న కలెక్టరేటర్ ముట్టడి : ఎంఎస్పి

నవతెలంగాణ- ములుగు

ఎంఎస్పి ఆధ్వర్యంలో ఈ నెల 31న చేపట్టే చలో కలెక్టరేట్ ముట్టడి విజయవంతం చేయాలని ఎంఎస్పి జిల్లా ఇన్చార్జ్ ఇరుగు పైడి మాదిగ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో ఎస్సీ కాంప్లెక్స్ ఆవరణంలో మహాజన సోషలిస్టు పార్టీ అత్యవసర సమావేశం ఎంఎస్పి పార్టీ ములుగు టౌన్ అధ్యక్షుడు మరాటీ రవీందర్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఇరుగు పైడి మాదిగ హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. 31న కలెక్టరేట్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చినారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి ములుగు నియోజకవర్గ కోఆర్డినేటర్ జన్ను రవి మాదిగ, మహాజన సోషలిస్టార్టీ సీనియర్ నేత మడిపల్లి శ్యాంబాబు మాదిగ, ఎంఎస్సీ పార్టీ ములుగు జిల్లా నాయకులు అలవల రాజు,కడారి సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్ట : ఎస్సీ వర్గీకరణ కై మార్చి 31 న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఎం ఎస్ పి జనగామ నియోజకవర్గ ఇన్చార్జి చుంచు రాజు మాదిగ అన్నారు. మంగళ వారం నర్మెట్ట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వీహెచ్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం కొంపల్లి అంబేద్కర్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. చుంచు రాజు హాజరై మాట్లాడుతూ ప్రస్తుత బీజేపీ అధికారంలోకి రాగానే వందరోజుల్లోనే ఏబిసిడి వర్గీకరణ చేస్తామని చెప్పి మోసగించిందన్నారు. అందరూ ఏకమై ఏబిసిడి వర్గీకరణ జరిగేంతవరకు పోరాడాలన్నారు. విహెచ్పిఎస్ సీనియర్ నాయకులు వంశీ మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు గూడూరు రమేష్ పాల్గొన్నారు.

ఆయుస్మాన్ భారత్ పథకం గడువు పెంచాలి : ఏవైఎస్

నవతెలంగాణ-చిట్యాల

దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకం లాగా ఆయుస్మాన్ భారత్ పథకం ప్రవేశపెట్టిన గడువును పెంచాలని ఏ వై ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్ల మల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఆయుష్మాన్ భారత్ పథకం ప్రవేశ గడువు ఈనెల 31 తో ముగుస్తుందందున చాలా మంది ఇన్సూరెన్స్ చేసుకోలేదని దీని గడువు పొడిగించాలని కోరారు. రేషన్ కార్డు లేని వారికి కూడా ప్రభుత్వం ఆధార్ కార్డుతో ఈ పథకాన్ని వర్తింపజేయాలని అన్నారు. ఆరోగ్య శ్రీ పథకం రేషన్ కార్డులు ఉన్న వారికి మాత్రమే చికిత్స అందిస్తున్నారని, ఆయుస్మాన్ భారత్ రేషన్ కార్డు అవసరం లేకుండా ఆధార్ కార్డుతో ప్రతి ఒక్కరికీ అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కనకం రాములు, గిన్నారపు ఓదేలు, తదితరులు పాల్గొన్నారు.

త్యాగాల కుటుంబం గాంధీ కుటుంబం.

నవతెలంగాణ-మల్హర్‌రావు

త్యాగాల కుటుంబం గాంధీ కుటుంబమని ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ పై అనర్హత వేటుకు నిరసనగా మండల కేంద్రంలో ఆందోళన చేపట్టి మాట్లాడారు. మోడీ ప్రభుత్వం దేశాన్ని అప్పుల కుప్పగా మార్చి ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో పెట్టిందన్నారు. ఆదానీ ముసుగులో బీజేపీ దేశాన్ని ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తుందని రాహుల్ అప్పుడే చెప్పారన్నారు. హిండెన్ బర్గ్ నివేదికతో మోదీ, ఆదానీ బండారం బయటపడిందని భయం పట్టుకుందన్నారు. అందుకే రాహుల్‌గాంధీపై కుట్ర పన్నారని అన్నారు. కాంగ్రెస్ పునాదులతోనే దేశానికి ప్రపంచంలో గుర్తింపు వచ్చిందన్నారు. జెడ్పిటిసి కోమల రాజిరెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు నాగరాని లక్ష్మీ నారాయణ,సింగిల్ విండో డైరెక్టర్లు ఇప్ప మొండయ్య, తిరుపతి రావు,సర్పంచ్ లు రమేష్,చెంద్రయ్య, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

ఆపదలో నిరుపేద.. ఆదుకోవాలని వేడుకోలు

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం కొర్లకుంట గ్రామానికి చెందిన సత్యనారాయణచారికి నలుగురు కూతుళ్ల ఉన్నారు. మార్చి 27న కాటారం పోతులువాయి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సత్యనారాయణ తీవ్రంగా గాయపడ్డాడు. హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నాడు. ప్రతి రోజు మెడిసిన్, బెడ్ చార్జీ రూ.20 వేలు ఖర్చు అవుతున్నదని, తమకు అంత ఖర్చు పెట్టే స్తోమత లేదని కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతం అవుతున్నారు. ఆర్థిక సహాయం కోసం దాతలు 8978294738లో సంప్రదించాలని బాధితులు కోరుతున్నారు.



గతంలో అక్కడ..నేడు ఇక్కడ

రోడ్డు వెంట ఏర్పాటు చేసిన వైన్ షాపుతో ఇబ్బందులు

గతంలో ఉన్న చోటుకు మార్చాలి : స్థానికులు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని సాయి తిరుమల వైన్‌షాపుతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని దుంపెల్లిగూడెం, రామ్‌నగర్, బాలాజీ నగర్, పాపయ్యపల్లి గ్రామ ప్రజలు పేర్కొంటున్నారు. మండల కేంద్రంలో గతంలో రంగాపూర్ ప్రాంతంలో ఈ వైన్ షాపు ఉండేదని, ప్రస్తుతం దుంపలగూడెం రోడ్డు వెంట ఏర్పాటు చేశారని, దీంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానిక మహిళలు తెలుపుతున్నారు. రాత్రి 8 గంటల నుండి రహదారి వెంట అడ్డుగా ఉంచుతున్నారని, మద్యం సేవించి మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతం నుండి బొల్లెపల్లి, తాతయ్య పల్లి, దుంపెల్లి గూడెం రాంనగర్ మాన్య తండా ఎల్బీనగం, పాపయ్యపల్లి సంద్రగూడెం, బాలాజీ నగర్, గాంధీనగర్ ముద్దులగూడెం, లక్ష్మీపూర్, కర్లపల్లి గ్రామాలకు నిత్యం వాహనాల రాకపోకలు ఈ ప్రాంతం గుండానే సాగుతాయి. రాత్రి 7గంటల నుండి 10గంటల వరకు రహదారికి అడ్డంగా బైకులు, ఆటోలను నిలుపడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి. సమస్య తలెత్తకుండా చూడాలని వైన్‌షాపు నిర్వాహకులకు విన్నవిస్తే తామేమి చేయలేమని చెప్పడం గమనార్హం. సంబంధిత అధికారులకు గతంలో ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని స్థానికులు పేర్కొంటున్నారు. గతంలో రంగాపూర్ ప్రాంతంలో స్మశాన వాటిక ఏరియాలో ఉండటం వల్ల ఎవరికి ఇబ్బంది ఉండేది కాదని అటుగా ఎలాంటి గ్రామాలు లేకపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తేవి కావనీ వైన్ షాపును గతంలో నిర్వహించిన ప్రాంతంలో ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతునాట్నరు. ఇప్పుడున్న ప్రాంతం సుమారు 15 గ్రామాలకు ప్రజలు వెళ్లే రహదారి కావడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలుపుతున్నారు.

అధికారులు చర్యలు తీసుకోవాలి



మద్యం షాపు విషయంలో కళ్ళుండి గుడ్డివాళ్ల లాగా బతుకుతున్నామని ప్రభుత్వంలో ఉండి అధికార పార్టీ సర్పంచ్ లుగా ఉండి కూడా ఏమి చెయ్యలేని నిస్సహాయ స్థితిలో ఉన్నామన్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు జోక్యం చేసుకొని ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని ఈ వైన్ షాపును పాత ప్రాంతంలోకి తరలించే విధంగా చర్యలు చేపట్టాలి. మహిళల పరిస్థితి అవస్థ చెప్పుకునే స్థితిలో ఉందని అన్నారు.

- భూక్య మోహన్‌రాథోడ్, రాంనగర్ సర్పంచ్



గండ్ర సత్యనారాయణరావు పరామర్శ

నవతెలంగాణ-చిట్యాల

విద్యార్థులు ఈతకు వెళ్లి మృతిచెందడం దిగ్భ్రాంతికి గురి చేసిందని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మొగుళ్ళపల్లి మండలం కొర్కిశాల వాగులో గల్లంతై మృతిచెందిన విద్యార్థుల మృతదేహాలు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయి. విషయం తెలుసుకుని ఆయన అక్కడికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులను పరా మర్శించారు. మొగుళ్ళపల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన కుడుసుల హర్షవర్ధన్, మొగుళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన బండారి అఖిల్ మృతి వారి కుటుంబాలకు తీరని లోటు అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తలు తదితరు పాల్గొన్నారు.

గండ్ర జ్యోతి పరామర్శ

మొగుళ్ళపల్లి మండలంలోని విద్యార్థులు ఈతకు వెళ్లి మృతి చెందగా వారి మృతదేహాలు చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయి. విషయం తెలుసుకున్న వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్, బీఆర్ఎస్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి మంగళవారం బాధిత కటుంబాలను పరామర్శించారు. విద్యార్థుల మృతి బాధాకరమని విచారణ వ్యక్తం చేశారు.

ఉపాధి హామీ'లో అక్రమాలు ?

ఇందుకు గుంటూరు పల్లె గ్రామం నిదర్శనం..

విచారణ చేపట్టని అధికారులు

నవతెలంగాణ-చిట్యాల

మహాత్మగాంధీ జాతీయ ఉపాధీ హామీ చట్టం కింద పనిచేసిన కూలీల కడుపు కొట్టి అక్రమార్కులు డబ్బులు దండుకుంటూ అక్రమాలకు పాల్పడుతున్న పరిస్థితి నెలకొంది. ఇవే విషయమై ప్రజలు, కూలీలు ప్రశ్నిస్తే అభివృద్ధి పనుల్లో గ్రామానికి పెట్టిన డబ్బులు ఇలా చేస్తేనే తిరిగి వస్తాయని దబాయిస్తున్నారనే ఆరోపణలొస్తున్నాయి. ఇందుకు చిట్యాల మండలంలోని గుంటూరుపల్లె గ్రామమే నిదర్శనం. 250 జాబ్ కార్డ్స్ ఉండగా ఇందులో స్థానికంగా లేనివారు సుమారు వందమంది ఉంటారు. సంబంధిత జిల్లా అధికారులు, డీఆర్‌డీఏ పీడీకి ఉపాధి హామీ పనుల్లో జరుగుతున్న అవకతవకలపై రాతపూర్వక నివేదిక ఇచ్చినా పట్టించుకోకవడంపై అనుమానాలకు



తావిస్తోంది. గ్రామంలో తమ పేర కూలి డబ్బులు కాజేస్తున్నారని తాము పని చేయకుండా జాబ్ కార్డులు ఉన్న వారి అకౌంట్‌లో డబ్బులు వేసి డ్రా చేసుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. గ్రామంలో ఉపాధి హామీ ద్వారా వ్యవసాయ బావుల పూడికతీత పనుల్లో పలు అక్రమాలు జరిగాయని పేర్కొంటున్నారు. రైతులకు సంబంధించిన కల్లాల ఏర్పాటులోనూ అక్రమాలు జరిగాయని వాపోతున్నారు. సంబంధిత అధికారులు విచారణ చేపట్టకుండా నిర్లక్ష్యం చేయడం గమనార్హం. పది రోజుల క్రితం గ్రామం నుండి ఉపసర్పంచ్ తో పాటు కొంతమంది నిరసన చేపట్టినప్పటికీ అధికారుల్లో చలనం లేదని పలువురు విమర్శిస్తున్నారు.

చర్యలు తీసుకోవాలి



ఉపాధి హామీ చట్టంలో గ్రామంలో జరిగిన అవినీతిపై జిల్లా అధికారులు పారదర్శకంగా విచారణ చేపట్టాలి. ఈ విషయమై సంబంధిత జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయాలి. డీఆర్‌డీఏ పీడీని, సంబంధిత జిల్లా అధికారులను వివరణ కోసం ప్రయత్నించగా ఫోన్‌లో అందుబాటులోకి రాలేదు. గుంటూరుపల్లి గ్రామంలో ఉపాధి పనుల్లో జరిగిన అక్రమాలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని డీఆర్‌డీఎ పీడీపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం. విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలి.

-పాలెపు రాంబాబు, ఉపసర్పంచ్

ప్రమాదాలు జరుగుతున్నా.. పట్టించుకోరా ?





నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని గోవిందరావుపేట-పస్రా గ్రామాల మధ్య రాఘవపట్నం ప్రాంతంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ యాజమాన్యం ఇష్టారాజ్యంగా హైవేపై నిర్మాణాలు చేపట్టింది. జాతీయ రహదారిని ఆనుకొని బంకు యాజమాన్యం వేసిన ఫుట్ పాత్ నిర్మాణాలు ఎత్తువంపులుగా మారి నీరు నిలువ ఉండి పలు వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. రాత్రి వేళల్లో ఇవి స్పష్టంగా కనపడకపోవడం అక్కడ వాహనాలు నిలిపి ఉంచడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆర్అండ్‌బి రహదారిని దాటి నేషనల్ హైవే వెంట ఫుట్‌పాత్ నిర్మాణాలు చేపట్టినా ఇప్పటివరకు జాతీయ రహదారి అధికారులు స్పందించిన దాఖలాలు లేవు. ఇప్పటికైనా 163వ జాతీయ రహదారి అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజలు ప్రాణాలు పోకముందే ప్రమాదాలను నివారించాలని పేర్కొంటున్నారు.

చర్యలు తీసుకుంటాం

పెట్రోల్ బంకు ప్రాంతంలో జాతీయ రహదారిని ఆనుకొని నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన టైల్స్‌ను తీసివేయమని బంకు యాజమాన్యానికి సూచించాం. వాళ్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చట్టరీత్యా చర్యలు చేపడతాం. వెంటనే టైల్స్ తీసివేసి ఆ ప్రాంతాన్ని సమతలంగా చేసి ప్రయాణికులకు అందుబాటులో ఉంచుతాం.

-ఎన్‌హెచ్-163 ఈఈ విద్యాసాగర్

ఎస్సీ కాలనీలో పారిశుధ్య పనులు

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు బొమ్మపూర్ ఎస్సీ కాలనీలో మంగళవారం పారిశుద్య పనులు చేపట్టారు. సర్పంచ్ ఓడేటి పద్మ రవీందర్ రెడ్డి, వార్డ్ మెంబర్ తగరం దేవేందర్ , బొమ్మపూర్ సెక్రెటరీ రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వంగపల్లి పరశురాములు, డాక్టర్ శ్రీనివాస్, విజయకుమార్ పాల్గొన్నారు. ఎన్ఎస్ ఎస్ విద్యార్థులకు సహకార బ్యాంకు చైర్మన్ సల్ల తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ బండం పుష్పలత లక్ష్మారెడ్డి, మండల రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి డ్రెస్సులు పంపిణీ చేశారు.

సీతారామ కళ్యాణానికి ముస్తాబైన ఆలయం

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి రామస్వామి దేవాలయం లో ఈనెల 30న సీతారాముల కల్యాణ మహెూత్సవం ఉన్నందున ఆలయ చైర్మన్ తాళ్ల పెల్లి గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో ముస్తాబు చేశారు. ఆలయం నుండి ప్రధాన రోడ్ల వరకు కరెంటు స్తంభాలకు మైకులు ఏర్పాటు చేశారు. కళ్యాణ మహెూత్సవం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు



అనాథ పిల్లలకు అండగా చల్ల నారాయణరెడ్డి

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలంలోని మద్దులపల్లి గ్రామానికి చెందిన పిట్టల బాపు అనంత దంపతులు అనారోగ్యంతో మరణించడంతో వారి ముగ్గురు పిల్లలు అనాథలయ్యారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటారం పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. ముగ్గురు పిల్లలకు ఆర్థికంగా, విద్య పరంగా ఎప్పుడు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు డోలి ఆర్జయ్యా, పిట్టల లక్ష్మయ్య, రాజయ్య,, లక్ష్మయ్య, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు



గౌడ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఓడ రాజు గౌడ్

నవతెలంగాణ- ములుగు

గౌడ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు గ ఓడ రాజు గౌడ్‌ను నియమిస్తు ములుగు జిల్లా గౌడ జేఏసీ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ మంగళవారం ప్రకటించారు. ఓడ రాజు గౌడ్ రాజకీయాలకతీతంగా సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని ఒప్పుకున్నందుకు జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు ముంజలు బిక్షపతి గౌడ్ ప్రకటించారు.

ఏప్రిల్ 5 నుంచి చిట్యాలలో క్రికెట్ టోర్నమెంట్స్

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండల కేంద్రంలో ఏప్రిల్ 5 నుండి చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు కమిటీ నిర్వహణ అధ్యక్షుడు చింతల మహేందర్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి జిల్లాలోని క్రికెట్ క్రీడాకారులు అభిమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ టోర్నమెంట్లో ప్రథమ బహుమతి 30 వేల రూపాయలు ద్వితీయ బహుమతి 20వేలు రూపాయలు తతీయ బహుమతి 10వేల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు జిల్లా పరిధిలోని టీం క్రీడాకారులతో టీం కెప్టెన్ ఏప్రిల్ 5 లోపు తమ టీములను పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ రుసుము 1000 రూపాయలు చెల్లించాలని తెలిపారు. క్రికెట్ టీం ఆర్గనైజర్ సిహెచ్ మహేందర్ 9000886300, రాజేందర్ 8886824179, గుండా వెంకటేష్ 8688762023లో సంప్రదించి క్రికెట్ టీం నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



టీఎన్జిఓ నుంచి బీఆర్టియూలో చేరిక

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

మండలంలోని పలు గ్రామాల్లో టీఎన్జిఓ నుంచి బీఆర్టియూ లో చేరికలు జరిగాయి. ఈ మేరకు 50మంది అంగన్వాడీ లు తమ సంఘంలో చేరారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోమళ్ల ఎల్లమ్మ, ముస్కు అరుణ ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్వాడీల గౌరవాన్ని నిలబెట్టిన కేసీఆర్ ప్రభుత్వానికి అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. అంగన్వాడీ హక్కుల కోసం, ఐక్యత, సాధన నినాదమే లక్ష్యంగా పనిచేస్తూ, ముందుకు సాగుతూ అంగన్వాడి ల సమస్యలు పరిష్కరిస్తున్నందున, భారత రాష్ట ట్రేడ్ యూనియన్ విధానాలకు ఆకర్షితులై యాభై మంది అంగన్వాడీ టీచర్స్ అండ్ హేల్పర్స్ బి ఆర్ టి యూ అనుబంధ అంగన్వాడీ యూనియన్ చేరాన్నారు. భారత దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ కార్యకర్త పేరు తొలిగించి టీచర్ గా పిలుస్తూ సమాజంలో సముచిత స్థానం కల్పించిమాకు అరుదైన గౌరవాన్ని నిలబెట్టిన ఘనత , దేశంలో ఒక్క కేసీఆర్ కే దక్కిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ స్కీం వర్కర్లు గా పనిచేస్తున్న ఇప్పటివరకు బీజెపి కేంద్ర ప్రభుత్వం వేతనాలు పెంచకుండా వెట్టి చాకిరి చేస్తూ, దోపిడికి గురిచేస్తుందని, శిశు సంక్షేమ శాఖ కు బడ్జెట్లో కోత విధించి వేతనాలు పెరగకుండా అన్యాయం, దగా చేస్తోందని విమర్శించారు. కేసీఆర్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ స్కీం లో గౌరవ వేతనంతో పనిచేస్తున్న మాకు మూడు సార్లు వేతనాలు పెంచి పర్మినెంట్ ఉద్యోగుల తో సమానంగా ముప్పై శాతం పీ ఆర్ సీ ఇచ్చి మా కుటుంబాల్లో వెలుగులు నింపి కన్న తండ్రిలా ఆదుకున్న వ్యక్తి సీఎం కేసీఆర్ అని కొనియాడారు. అందుకు కేసీఆర్ కు ఎల్లప్పుడూ అంగన్వాడీ లు అండగా ఉంటామని అన్నారు. 60శాతం కేంద్ర ప్రభుత్వం పనులు చేస్తున్నా అంగవాడిలకు రాష్ట్ర ప్రభుత్వం తో సమానంగా వేతనాలు పెంచాలని, లేని పక్షంలో రానున్న రోజుల్లో కేంద్ర బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల రేణుక, జిల్లా ఉపాధ్యక్షురాలు సుంకోజు రజిత, జిల్లా నాయకులు నారెల్లి సరస్వతి, మందపురి రాణి, కే. ధనలక్ష్మి, సువర్ణ, రాణి (పెద్ద), గౌసియ, అంజూమ్,ప్రభ, సి హెచ్ స్వరూప, మాదవి, రాణి, సరోజ, సునీత, మంగ, రమ, రజిత, అరుణ, అన సూర్య, సుకన్య తదితరులు పాల్గొన్నారు.



ప్రధాని మోడీ, సీఎం కేసీఆర్‌కు విద్యార్థుల పోస్ట్ కార్డులు

నవతెలంగాణ -ములుగు

మండలంలోని బరిగలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్త పల్లి పోషన్న, సహచర ఉపాధ్యాయులు పోరిక రతన్ సింగ్ ల ఆధ్వర్యంలో మంగళవారం భారత ప్రధాన మంత్రి, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కి 3,4,5వ తరగతి కి చెందిన 20 మంది విద్యార్థులతో పోస్ట్ కార్డ్ రాసే కార్యక్రమం నిర్వహించారు. 4వ తరగతి తెలుగులో ఉన్న మాటల ప్రయాణం పాఠం ద్వారా పోస్ట్ ఆఫీస్ గురించి, పోస్ట్ కార్డ్, ఉత్తరాలు ఎవరు ఎవరికి ఎలా రాయాలి విద్యార్థులు అని తెలియజేయడం గూర్చి అవగాహన కల్పిస్తూ రాయించారు.ఇందులో గ్రామం లో విచ్చలవిడిగా వాడే ప్లాస్టిక్,పంటల దిగుబడికి వాడే రసాయనాలు, పాఠశాల కు సంబంధించిన విద్యార్థుల కోరికలకు సంబంధించిన విషయాలు తల్లిదండ్రుల సలహా సూచనల మేరకు ఉత్తరాలు రాసే కార్యక్రమం నిర్వహించారు.

ఆరోగ్య మహిళా, కంటి వెలుగు శిబిరాల నిర్వహణ పకడ్బందీగా ఉండాలి

జాతీయ వైద్య కమిషన్ ప్రమాణాలకు అనుగణంగా పనులు చేయాలి

నూతన వైద్య కళాశాల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన హరీశ్ రావు

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



ప్రతి జిల్లాలో వైద్య కళాశాలను ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, జాతీయ వైద్య కమీషన్ ప్రమాణాలకు అనుగుణంగా పనులు పూర్తి చేయాలని, ప్రస్తుత సంవత్సరంలో చేపట్టిన 9 వైద్య కళాశాలల పనులపై జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధు ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాష్ట్ర ఆర్థిక, వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు తెలిపారు. నూతనంగా నిర్మిస్తున్న కళాశాలల పనుల పురోగతిపై ఆయా జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సంబంధిత ఇంజనీరింగ్ ఎజెన్సీలతో, ప్రజా ప్రతినిధులతో టిఎస్ఎంఐడిసి డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి మంత్రి మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రజలందరికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రి జిల్లాలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేసే దిశగా లక్ష్యం నిర్ణయించారని, దాని సాధనలో భాగంగా గత సంవత్సరం ఒకే సమయంలో 8 కళాశాలలను రాష్ట్రంలో ప్రారంభించుకున్నామని, ఈ సంవత్సరంలో 9 వైద్య కళాశాలలను ప్రారంభించేందుకు పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పరిధిలో 5 వైద్య కళాశాలలు, 1180 ఎంబిబిఎస్ సీట్లు ఉన్నాయని, 2014 తరువాత సిఎం కేసిఆర్ మార్గదర్శకంలో 12 నూతన వైద్య కళాశాలలను ప్రారంభించి అదనంగా 1365 సీట్లను ఏర్పాటు చేసుకున్నామని, ప్రస్తుత కళాశాలల ప్రారంభంతో రాష్ట్రంలో 3600 ఎంబిబిఎస్ సీట్లు ఉంటాయని మంత్రి వివరించారు. ఎంబిబిఎస్ సీట్ల వృద్ధిలో జాతీయ సగటు 71 శాతం ఉంటే తెలంగాణలో ఆ వృద్ధి రేటు 240 శాతంగా ఉందన్నారు. ప్రస్తుత సంవత్సరం చేపడుతున్న కళాశాలల పనులపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. మహిళల కోసం ప్రారంభించిన ఆరోగ్య మహిళ, కంటి వెలుగు శిబిరాలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. దేశంలో అవయవ దానంలో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.

అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం :

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసే మెడికల్ కళాశాల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, తరగతుల నిర్వహణ కోసం ఎబివి డిగ్రీ కళాశాల పి.జి. బ్లాక్‌లో ఏర్పాట్లు చేస్తున్నామని, ఎంసిహెచ్‌లో నిర్మాణంలో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసేందుకు నిరంతరంగా కృషి జరుగుతోందన్నారు. 40 మంది పురుష, 60 మంది స్త్రీ వైద్య విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వేరు వేరుగా వసతి గృహాలను పరిశీలించామని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ రావు, టిఎస్ఎంఐసిడి ఇంజనీర్ దేవేందర్, డాక్టర్ సుగుణాకర్ రాజు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ సుధీర్, డాక్టర్ అశోక్ కుమార్, డాక్టర్ కరుణాకర్‌రాజు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయితీ కార్యదర్శులపై చిన్న చూపేందుకు..?

సన్మాలేనా..

సాలరీ ఇచ్చేది ఉందా...?

జీఓ 26ను వర్తింపజేయాలి

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్



కేవలం ప్రభుత్వ పరమైన పనులకు ఉపయోగించుకోవడమో, ప్రభుత్వ పథకాలు ప్రచారం చేయడానికో తప్పా, తమ సంక్షేమాన్ని మరవడంతో అనేక మంది పంచాయితీ కార్యదర్శులు తీవ్ర నైరాశ్యంలో ఉన్నారు. పంచాయితీ కార్యదర్శులుగా 2014లో గుర్తింపు పొంది, జూనియర్ పంచాయితీ కార్యద ర్శిలుగా, ఆ పిమ్మట పని ఒత్తిడికి గురై, ఉన్నత చదువులు అవకాశంతో వెళ్లిన స్థానంలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో జాయిన్ అయ్యి, కేవలం రూ. 15వేల వేతనంతో బతు కీడుస్తున్న కార్యదర్శుల జీవనం దయనీయం. తెల్లారింది మొదలు గ్రామంలో ఏ పని, జరగాలన్నా పం చాయితీ కార్యదర్శి అవసరం, అయినప్పయికీ వారు లేరంటే అపని ఆగాల్సిందే. ఊర్లోకి ఏ అధికారి వచ్చినా ముందుగా ప్రాతినిధ్యం వహిస్తున్న అధికారి పంచాయితీ కార్యదర్శి. కానీ నిత్యం పనుల వేటలో వారి జీవన గమ్య స్థానం అధోగతిపాలు అవుతున్నది. 4 ఏండ్ల లోపు క్రమబద్ధీకరణ చేస్తామని హామీ అలాగే ఉందని, తద్వారా తమకు ఉద్యోగ భద్రత కరువై, మానసిక క్షోభకు గురవుతున్నారని వాపోతున్నారు. అదీగాక ఇప్పటి వరకూ జీఓ 26 వర్తిపంక జేయకపోవడం మోసమేనన్నా వార్తలు గుప్పుమంటున్నాయి.

సమస్యల్ని పరిష్కరించాలి

పంచాయితీ కారదర్శల సమస్యల్ని విస్మరించిన ప్రభుత్వ పాలకులు, తెల్లారితే గ్రామ పంచాయితీ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్న వారి పట్ల, స్పందించి సమస్యను పరిష్కరించాలని, జీవో 27ను త్వరితగతిన అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

-కుందూరి శ్రీ రంగారెడ్డి, కార్యదర్శుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు





కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన దీక్ష

నవ తెలంగాణ - జనగామ కలెక్టరేట్

రాహూల్ గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేసినందుకు నిరసనగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఆర్టీసి చౌరస్తాలో ఒక రోజు దీక్ష చేపట్టారు. పార్టీ పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వ ర్యంలో చేపట్టిన దీక్షను నియోజకవర్గ ఇంచార్జి చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి పూల మాలలు వేసి ప్రారంభించారు. మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్‌రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్‌పల్లి లింగాజీ, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, చేర్యాల కౌన్సిలర్ ముత్యాల తార యాదగిరి, నాయకులు ఉడుత రవి తదితరులు మాట్లాడారు. ఆదాని కంపనీ వ్యవహారాలపై జెపిసి వేయాలని పార్లమెంట్ వేదికగా పోరాటం చేయడం మోడీకి కంటి మీద కునుకు లేకుండా చేస్తుందని ఆరోపించారు. చేర్యాల మండల అధ్యక్షులు ఆది శ్రీనివాస్, కొమువెల్లి మండల అధ్యక్షులు గురువయ్య గౌడ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా రాష్ట్ర కోఆర్డినేటర్ రాజశేఖర్, లోక్కుంట్ల ప్రవీన్, పిట్టల సతీస్, నాయకులు చందనారెడ్డి, చిరంజీవులు, కృష్ణవేణి, బండారు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.